: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
విజయవాడ
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

16-8-2026
ఆదివారం
సంపుటి: 32
సంచిక: 197
పేజీలు: 12
వెల: 8.00



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం అమరావతిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సిఎం చంద్రబాబు, సిఎస్ సాయి ప్రసాద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా



శనివారం ఎర్రకోట నుండి జాతినుద్దేశించి స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగం చేస్తున్న ప్రధాని మోడీ

### ఏడు రంగాల వృద్ధితో దేశం సుసంపన్నం
### మావోయిజాన్ని అంతం చేయగలిగాం
### డిజిటల్ యుగంలో చిప్‌లకు పెరిగిన ప్రాధాన్యం
### కరోనా, యుద్ధాలను దాటి ముందుకు వచ్చాం
### దేశంలోని 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్
### గత పన్నెండేళ్లలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి
### ఎర్రకోట స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోడీ

# వికసిత్ భారత్‌కు 'సప్తధార'

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** సప్తధార శక్తి సామర్థ్యాలతో దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తామని భారతావనికి నూతన వేగం అందిస్తామని, సరికొత్త లక్ష్యాలను సాధించి, వాటిని అధిగమించేలా శక్తి వంతం చేస్తామని ప్రధానిమోడీ అన్నారు. తయారీ రంగం, రైతాంగం, సాంకేతికత, గతి శక్తి, రక్ష శక్తి, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్ పవర్‌అనే ఏడుధారల సాయంతో దేశాన్ని స్వయం సమృద్ధం చేస్తామన్నారు. నేడు ప్రతి హృదయం వందేమాతరం నినాదంతో మార్మోగుతోందని ప్రధాని పేర్కొన్నారు. 80వ భారత స్వాతంత్ర్య వేడుకల నేపథ్యంలో శనివారం ఉదయం ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు.
ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురుతోందన్నారు. ఎందరో వీరుల బలిదానాల ఫలితమే స్వాతంత్రం అని వివరించారు. తొలిసారిగా ఎర్రకోట వద్ద వందే మాతరం గీతాన్ని ఆలపించామని అన్నారు. దేశం కొత్త ఉత్సాహంతో ముందుకెళ్తోందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా ఎదుగుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. సంకల్పం దృఢంగా ఉంటే కఠిన సవాళ్లను సునాయాసంగా ఎదుర్కోవచ్చు >>2

# చేతిలో జాతీయ జెండా.. గుండెలో బలమైన అజెండా

### విధ్వంసం నుండి వికాసం వైపు అడుగులు, ఇక వైభవం వైపు ప్రయాణం
### శాంతియుత వాతావరణం, పెట్టుబడులకు భద్రత అవసరం
### 80వ స్వాతంత్ర్య వేడుకల్లో సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:**మన చేతిలో జాతీయ జెండా ఉండాలి, గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలుగెత్తి చాటారు. 2047 నాటికి వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాకారందేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం తీసుకొచ్చిందన్నారు. నా దేశం, నా బాధ్యత అని ముందుకుసాగాలని సూచించారు. దేశం నాకు ఏం చేసిందని కాదు, దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలని కోరారు. 2047 నాటికి వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 100 యేళ్ల స్వాతంత్ర్య వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్ర్యం నుంచి సమృద్ధి వైపు వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలన్నారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై జాతీయజెండాను ఎగురవేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్ర్య వేడుక జరిగే వేదిక వద్దకు సిఎం కాన్వాయ్‌తో పాటు బుల్లెట్ ఎస్కార్టు వచ్చింది. డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సిఎంకు స్వాగతంపలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీసు దళాలు ముఖ్యమంత్రికి గౌరవవందనం సమర్పించారు. ఎపిఎస్పీ సహా >>2

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని..

### అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం: మంత్రి లోకేష్

**విజయవాడ, ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరం కలిసి స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిన బూనుదామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ రోజు దేశం అంతా ఒక్కటే పండుగ. కులం లేదు, మతం లేదు, ప్రాంతం లేదు. అందరూ కలిసి జరుపుకునే ఒకే ఒక్క పండుగ జెండా పండుగ. ఈ రోజు దేశం మొత్తం జాతీయ జెండా గర్వంగా ఎగురుతుంది. ఆ జెండా మనందరి గుండె చప్పుడు. జెండా పండుగ నాకు ఒక పర్సనల్ ఎమోషన్. ఇక్కడ విద్యార్థులను చూసిన తర్వాత నా స్కూల్ డేస్ >>2



మహిళలతో బస్సులో ప్రయాణిస్తున్న సిఎం చంద్రబాబు

# 'స్త్రీ శక్తి'కి నీరాజనం

### మహిళలు వివిధ రంగాల్లో అభివృద్ధికి ప్రభుత్వం అండ
### మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన సిఎం చంద్రబాబు
### వారి కుటుంబ పరిస్థితులపై ఆరా

**విజయవాడ.ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీలు స్వయం శక్తి రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. మహిళల సామాజిక, ఆర్థిక పురోభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా 'స్త్రీ శక్తి'కి యేడాది రెట్టింపైన ఆత్మగౌరవం పేరిట వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రాజధానిలోని పరేడ్ గ్రౌండ్స్ నుంచి సీడ్ యాక్సిస్ రోడ్ మీదుగా సిఎం క్యాంప్ కార్యాలయం వరకు మహిళలతోకలిసి సిఎం బస్సులో ప్రయాణించారు. ప్రయాణంలో >>2



16-8pg2exHMNWJQE_16-8pg2exHMNWJQE.qxd 16/Aug/26 12:21 AM Page 1






శనివారం అమరావతిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పోలీసు అధికారులకు, మహిళా అధికారులకు అవార్డులు అందజేస్తున్న సిఎం చంద్రబాబు






శనివారం అమరావతిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో అవార్డులు పొందిన శకటాలు

# గుండెలో బలమైన అజెండా

>> వివిధ పోలీసు దళాల సన్నద్ధతను సిఎం సమీక్షించారు. పోలీసు బలగాలు, ఎన్సీసీ క్యాడెట్లు, సిఆర్‌పిఎఫ్, కర్నాటక పోలీసు దళం మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తెలుగునేల కూడా స్వాతంత్ర్య సమరంలో కీలకమైన ముద్ర వేసిందన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఏపీ ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్ర్యమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమేనన్నారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడు అమరావతి నా రాజధాని అని గర్వంగా చెప్పుకునేలా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉంటామని హెచ్చరించారు. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు అవుతుందని సిఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు రూ. 25 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు.వచ్చే మార్చిలోగా రూ. 35 వేల కోట్లతో 36 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా, బ్లూ సిటీ, గ్రీన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ కార్బన్ న్యూట్రల్, నో పోల్ సిటీ, డీప్ టెక్ క్యాపిటల్‌గా అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా నిర్మాణమవుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతియుత వాతావరణం, పెట్టుబడులకు భద్రత కావాలని అన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే చట్టం తన పని తాను చేయాలని అన్నారు. స్వాతంత్ర్యం మనల్ని ఐక్యం చేసిందని, స్వర్ణాంధ్ర మనల్ని దేశంలో నెంబర్ వన్ శక్తిగా నిలబెడుతుందని చంద్రబాబు ఆకాంక్షించారు.

**10 సూత్రాలతో విజన్ సాకారం**

రాష్ట్రంలో 3 ప్రాంతాలను ఎదిగి, ప్రతీ జిల్లా ప్రగతి సాధించటమే నిజమైన అభివృద్ధి అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సామాజిక న్యాయం జరిగినప్పుడే ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమతుకంగా ముందుకెళ్తున్నామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం కోసం 10 సూత్రాలు రూపొందించుకున్నామని సిఎం అన్నారు. పేదరికం లేని సమాజం, ఉద్యోగ ఉపాధి కల్పన, నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత ఫార్మర్ అగ్రిటెక్, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్ అనే ఈ 10 సూత్రాలతో విజన్ సాకారం చేద్దామని చంద్రబాబు ఆకాంక్షించారు. లక్ష్యాలకు తగ్గ కార్యాచరణలో భాగంగా ప్రతి నియోజకవర్గాన్ని ఒక అభివృద్ధి యూనిట్‌గా తీసుకుని విజన్ యాక్షన్ ప్లాన్‌లు రూపొందించామన్నారు. 201419 మధ్య 13.5 శాతంగా ఉన్న రాష్ట్ర వృద్ధి రేటు, 201924 మధ్య 10.3 శాతానికి పడిపోయిందని విమర్శించారు. అన్ని వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడంతో వృద్ధి రేటు 11.3 శాతానికి పెరిగిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రాష్ట్రంలో అర్హులందరికి 2029 నాటికి అందరికీ ఇళ్లు**

నవ్యాంధ్ర యువ ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. యువత కలలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టంచేశారు. ప్రభుత్వం సృష్టించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని అద్భుతాలు సృష్టించాలని సూచించారు. సమాజంలోని చివరి వ్యక్తికి కూడా సాయం అందేలా ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా పనిచేస్తున్నామన్నారు. ఎన్నికల హామీలో చెప్పని వాటిని కూడా అమలు చేస్తున్నామని సిఎం వెల్లడించారు. తల్లికివందనం సాయాన్ని ఖర్చులా చూడకుండా పిల్లల భవిష్యత్‌పై పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. బిసిలకు తమ ప్రభుత్వం ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని తెలిపారు. దశాబ్దాలుగా ఎస్సీలు కోరుకున్న వర్గీకరణను అమలు చేశామన్నారు. 2029 నాటికి అందరికీ ఇళ్లు నిర్మించాలనేది తమ లక్ష్యమని స్పష్టంచేశారు. ప్రభుత్వ భూముల్లో ఎన్నో యేళ్లుగా నివసిస్తున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

**శాంతిభద్రతలతోనే అభివృద్ధి:**

అభివృద్ధి కావాలంటే శాంతియుత వాతావరణం ఉండాలి అన్నారు. పెట్టుబడులు రావాలంటే భద్రత కావాలి.ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే చట్టం తన పని తాను చేయాలి. అందుకే పోలీసులకు ప్రజా భద్రతలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం అన్నారు.విజిబుల్ పోలీసింగ్....ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానం అనుసరిస్తున్నాంపోలీసు శాఖలో టెక్నాలజీ... డ్రోన్లు.. విస్తృతంగా వినియోగిస్తున్నాం. వీటి ఫలితాలు కనిపిస్తున్నాయి అన్నారు.నేరస్తులను వేగంగా గుర్తించడంతో పాటు, అంతే వేగంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నాం.రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడేవారిపై కఠినంగా ఉంటాం. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే.అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాం.ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాం. పోలీసుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యం ఇచ్చాం. వారికి రూ.427 కోట్ల బకాయిలు చెల్లించాం అన్నారు.

**స్వాతంత్రం నుంచి స్వర్ణాంధ్ర వరకు**

స్వాతంత్రం మనకు హక్కులు ఇచ్చిందని సిఎం అన్నారు.స్వర్ణాంధ్ర మనకు, మన పిల్లలకు బంగారు భవిష్యత్ ఇస్తుంది. స్వాతంత్రం మనకు అవకాశాలు ఇచ్చింది. స్వర్ణాంధ్ర ఆ అవకాశాలను ఆర్థిక శక్తిగా మారుస్తుంది.స్వాతంత్రం మనల్ని ఐక్యం చేసింది...స్వర్ణాంధ్ర మనల్ని దేశంలో నెంబర్ వన్ శక్తిగా నిలబెడుతుంది. 2024లో రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించాం. 2047 నాటికి అంతా గర్వించే స్వర్ణాంధ్రను నిర్మిద్దాం.ఇది కేవలం ప్రభుత్వ లక్ష్యం కాదు. ఇది ఐదున్నర కోట్ల ఆంధ్రుల సంకల్పం కావాలని పిలుపునిస్తున్నాను.ఇది మన పిల్లల భవిష్యత్ కోసం మన బాధ్యత. ఇది మన తరానికి వచ్చిన చారిత్రక అవకాశం. విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు వేశాం. ఇక వికాసం నుంచి వైభవం వైపు ప్రయాణిద్దాం.సంక్షోభం నుంచి స్థిరత్వానికి వచ్చాం స్థిరత్వం నుంచి స్వర్ణాంధ్ర వైపు సాగుదాం..ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఆత్మవిశ్వాసంతో... అంకితభావంతో ప్రతి రోజూ పనిచేద్దాం అన్నారు.. మన సంకల్పం ఒక్కటే...భారత్ ప్రపంచంలో నంబర్‌వన్ కావాలి. ప్రపంచంలో తెలుగుజాతి నెంబర్ వన్‌గా నిలవాలి వికసిత్ భారత్‌ను నిర్మిద్దాం! స్వర్ణాంధ్రను సాధిద్దాం అంటూ ప్రసంగం ముగించారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న శకటాల ప్రదర్శనలో అవార్డులు

**విజయవాడ.ఆగస్టు 15.ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి,. సంక్షేమ రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న అడుగులను వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన నిర్వహించారు. భాషా, సాంస్కృతిక శాఖ, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ, రెవెన్యూ శాఖ, అటవీ శాఖ, పర్యాటక శాఖ, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఇంధన శాఖ, రవాణా శాఖ, ఎపిఎస్‌ఆర్టీసీ, మహిళలు, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, జల వనరుల శాఖ, పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్ష, ఉన్నత విద్యా శాఖ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, చేనేత, జౌళి శాఖ, ఎపిసిఆర్‌డిఎ, అమరావతి, గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలు, పరిశ్రమల శాఖ, ప్రణాళిక శాఖ, దేవాదాయ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, గనులు, భూగర్భ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ వంటి దాదాపు 25 శాఖల నుండి వచ్చిన శకటాల ప్రదర్శనలో వికసిత భారత్ నిర్మాణంలో విద్యా విప్లవం అంటూ సాగిన విద్యా సమగ్ర శిక్ష శకటానికి, ఉద్యానవన శాఖల శకటానికి సంయుక్తంగా ప్రథమ బహుమతి లభించింది. ద్వితీయ బహుమతిగా నేతన్నల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్న చేనేత, జౌళి శాఖకు లభించింది. అడవులను రక్షించండి, వన్య ప్రాణులను కాపాడండి అంటూ హరితాంధ్ర లక్ష్యంగా చేసుకుని సాగిన అటవీ శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖలు, పోలీసు, భద్రతా బలగాలు ప్రదర్శించిన క్రమశిక్షణ, ప్రతిభ, రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించే శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. విజేతలుగా నిలిచిన బృందాలను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. అయితే, ఈ కార్యక్రమం అనంతరం శకటాలను రాజధాని ప్రాంత గ్రామాల్లో ప్రదర్శించారు. శనివారం మధ్యాహ్నం నుంచి మల్కాపురం, వెలగపూడి, మందడం, వెంకటపాలెం, ఉండవల్లి, పెనుమాక, కృష్ణాయ పాలెం గ్రామాల్లోని ప్రధాన రహదారుల మీదుగా శకటాల ప్రదర్శన కొనసాగింది. రంగురంగుల అలంకరణలతో రూపొందించిన శకటాలు గ్రామాల మీదుగా సాగడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. వీటి ద్వారా ఆయా ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను శకటాలపై ప్రదర్శించిన తీరు పలు గ్రామస్థులను ఆకట్టుకుంది. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేలా శకటాల ప్రదర్శన సాగడంతో ప్రజలకు సమాచారం చేరువైనట్లయింది. వీటిని తిలకించేందుకు రాజధాని గ్రామాల ప్రధాన రహదారులపైకి పెద్ద సంఖ్యలో ప్రజలు పోటెత్తారు. కాగా, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం నిర్వహించిన ఈ శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# 'స్త్రీశక్తి'కి నీరాజనం

>> మహిళల యోగక్షేమాలు, కుటుంబ స్థితిగతులను ఆయన ఆరా తీశారు. అనంతరం వారితో కలిసి హైటీ (తేనేటి విందు) కార్యక్రమంలో పాల్గొని, వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో సిఎం ముఖాముఖి మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభించి నేటితో యేడాది అయింది... ఇప్పటి వరకు 87 కోట్ల ప్రయాణాలు జరిగాయని సిఎం అన్నారు. వివిధ ప్రాంతాలకు ఉచితంగా మహిళలు వెళ్లే వెసులుబాటు కల్పించాం అన్నారు. ఈ పథకం ద్వారా మహిళల డబ్బులను ఆదా చేసుకోగలుగుతున్నారు అన్నారు. రాబోయే రోజుల్లో అందరి ఆదాయం పెరగాలి.. అందరి ఆరోగ్యం బాగుండాలి. అప్పుడే అందరూ సంతోషంగా ఉంటారుఅన్నారు. దీన్ని నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. బాగా వెనుకబడిన కుటుంబాలను ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం అన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజారోగ్యం బాగుండేందుకు తీసుకో వాల్సిన ఆహారాన్ని కూడా ప్రచారం చేస్తున్నాం. మహిళలు అంటే ఒకప్పుడు చిన్నచూపు ఉండేది.. కానీ ఇప్పుడు ఇది రివర్స్అయింది అన్నారు. మహిళలే ఎక్కువగా సంపాదించే పరిస్థితివచ్చింది అన్నారు. సంజీవని వంటి పథకాలతో ప్రజారోగ్యం కోసం పని చేస్తున్నాంఅన్నారు. వీటితో పాటు.. ఆర్థిక పరిస్థితులు మెరుగపడేలా వివిధ రకాల పథకాలను అందిస్తున్నాం అన్నారు.

**ఆర్థికంగా ప్రగతి సాధించాలి.**

పి4 పథకం ద్వారా కూడా పేద కుటుంబాలకు చేయూతనిచ్చేలా మార్గదర్శులను ముందుకు తెస్తున్నాం అన్నారు. నేనుఅనే సంకల్పం తీసుకుని ప్రతి ఒక్కరూ పని చేయాలి అన్నారు. డ్వాక్రాసంఘాలను తెచ్చాను.. ప్రోత్సహించాను. అన్నారు. రూ.25వేలకోట్లు డ్వాక్రా సంఘాలద్వారా పొదుపు సొమ్ము బ్యాంకుల్లో ఉంది.అన్నారు. తీసుకున్న బ్యాంక్ రుణాలను తిరిగి చెల్లింపులు జరుపుతారు అన్నారు. కొన్ని పెద్ద కంపెనీలు కూడా రుణాలను ఎగవేస్తున్నాయి.. డ్వాక్రా మహిళలు మాత్రం తీసుకున్న రుణాలను ఠంచనుగా చెల్లింపులు జరిపారు అన్నారు. గంజాయి నిర్మూలనకు, అవగాహన పెంచేందుకు మహిళలు చొరవ తీసుకోవాలి. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని మహిళలు ఓ కంట కనిపెడుతూ ఉండాలి అన్నారు.

**రూ.3,095 కోట్ల సబ్సిడీ 87 కోట్ల ప్రయాణాలు**

ఈ పథకం ద్వారా గడిచిన యేడాది కాలంలో మహిళలు రికార్డు స్థాయిలో 87 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని సిఎం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సగటున 24లక్షలమంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రోజుకు రూ.8.53 కోట్ల సబ్సిడీ భరిస్తోందని తెలిపారు. యేడాదికాలంలో మొత్తం రూ.3,095కోట్లు ప్రభుత్వం వెచ్చించిందని వివరించారు. ఆర్టీసీలోని మొత్తం 9,978 బస్సులకు గాను, 7,631 బస్సుల్లో ఈ పథకం విజయవంతంగా అమలవుతోందని పేర్కొన్నారు. మొత్తం ఆర్టీసీలోని 76 శాతం బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలు అవుతోందని సిఎం తెలిపారు.

**హర్షం వ్యక్తం చేసిన మహిళలు**

మహిళలతో మాట్లాడుతూ.. వారి కుటుంబ వివరాలు.. ఆర్థిక స్థితిగతులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురిచేసి ఓట్లేయించుకునే వారిని నమ్మొద్దన్న సిఎం చంద్రబాబు హితవు చెప్పారు..ఎన్నికల్లో ప్రలోభాలకు గురి కాకూడదని మహిళలు ప్రచారం చేయాలన్నారు..రాబోయే 10 యేళ్లలో ఏయే లక్ష్యాలను నిర్దేశించుకున్నారంటూ సిఎం ప్రశ్నలు....కోటి రూపాయల పెట్టుబడితో తన డ్వాక్రా సంఘం నుంచి వ్యాపారం చేయాలని లక్ష ్యంగా పెట్టుకున్నట్టు తెలిపిన కడప జిల్లా ముస్లిం మహిళ. .ఏఐ రంగంలో నైపుణ్యం సాధించడం ద్వారా తాను ఎంచుకున్న సాఫ్ట్ వేర్ రంగంలో టాప్ పొజిషనులోకి వెళ్లాలని వివరించిన విశాఖకు చెందిన ఓ ఉద్యోగిని...స్త్రీ శక్తి ద్వారా సుమారు రూ. 3 వేలు ఆదా చేసుకోగలుగుతున్నా మని తెలిపిన యువతి.. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో మహిళలే ఎక్కువగా సంపాదిస్తున్నారని... తాము కూడా మరికొందరికి ఉపాధి చూపగలుగుతున్నా మన్న పలువురు మహిళలు.. అమరావతి నిర్మాణాలను చూడాలని ఉందని కోరిన మహిళలు.. రాజధానిలో మహిళల పర్యటనకు ఏర్పాటు చేయాలని అధికారులకు సిఎం ఆదేశించారు.

## బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఎపి పర్యటన ఖరారు

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపిప జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఎపి పర్యటన ఖరారు. ఆగస్టు 17 నుంచి 21 వరకు 5 రోజుల పాటు ఎపిలో పర్యటించనున్న నితిన్ నబీన్ ఆగస్టు 17 సాయంత్రం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. విశాఖలో నితిన్ నబీన్‌కు బిజెపి నేతలు, కార్యకర్తల ఘన స్వాగతంపలుకుతారు. ఆగస్టు 18 ఉదయం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకుంటారు. అనంతరం విశాఖలో జిల్లా అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర పదాధికారులతో సమావేశం అవుతారు.

# వికసిత్ భారత్‌కు 'సప్తధార'

>> నని ప్రధాని మోడీ తెలిపారు. సంకల్పం, కలలు ఉన్నతంగా ఉంటే సామర్థం పెరుగుతుందని చెప్పారు. ఇవాళ ప్రపంచమంతా భారత్‌వైపు చూస్తోందన్నారు. శౌచాలయాలు 4 రెట్ల వేగంతో నిర్మించామని, పేదలకు ఇళ్లు 3 రెట్ల వేగంతో నిర్మించామని తెలిపారు. దేశవ్యాప్తంగా మెట్రోరైళ్ల సదుపాయాలు పెరిగాయని, ఆత్మనిర్భర భారత్ సాధనే మన లక్ష్యమని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఆత్మ విశ్వాసం పెంచుకోవడంతోపాటు స్వయం సమృద్ధి సాధించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. వోకల్ ఫర్ లోకల్ నినాదంతో ముందుకెళ్తున్నామని అన్నారు. పలు ప్రాంతాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి విపత్తుల వల్ల ప్రభావితమైన కుటుంబాలకు యావత్ దేశం అండగా నిలుస్తుందని అన్నారు.

**డిజిటల్ యుగంలో పెరిగిన చిప్ ప్రాముఖ్యం....**

డిజిటల్ ప్రపంచంలో ఎలక్ట్రానిక్ వస్తువుల్లో చిప్ ప్రాముఖ్యత పెరిగిందని వివరించారు. సెమీకండక్టర్ల రంగంలో స్వావలంబన దిశగా కీలక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మూడు ప్రధాన సెమీకండక్టర్ ప్లాంట్లు కార్యకలాపాలు చేపట్టాయని గుర్తు చేశారు. ఏడెనిమిదేళ్లలో దాదాపు 8 సెమీకండక్టర్ ప్లాంట్లు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రధాని మోడీ తెలిపారు. 200 గిగావాట్ల అణు ఇంధనం ఉత్పత్తి మన లక్ష్యమన్నారు. ఐదు అణు రియాక్టర్ల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోని 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్తుమ్నని చెప్పారు. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ లైన్ ద్వారా వంట గ్యాస్ అందిస్తున్నామని వివరించారు. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం అని నొక్కి చెప్పారు. దేశాభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరంకాదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. 12 యేళ్లలో అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు. రైల్వే కోచ్, మొబైల్ ఫోన్ల తయారీ పెరిగిందని వివరించారు. డిజిటల్ లావాదేవీలు 100 రెట్లు పెరిగాయని గుర్తు చేశారు. రైల్వే విద్యుదీకరణను 30 నుంచి వందశాతానికి పెంచామన్నారు. తొలి హైడ్రోజన్ రైలును కూడా ప్రారంభించామని వివరించారు. అనేక చట్టాలను మార్చామన్నారు.

**కరోనాతర్వాత యుద్ధాలు ముంచేసాయి..**

కరోనా మహమ్మారి ప్రపంచాన్నే ముంచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా నుంచి బయటపడగానే యుద్ధాలు ముంచేశాయని పేర్కొన్నారు. ముందు ఉక్రెయిన్ యుద్ధం ఇప్పుడు ఇరాన్ యుద్ధం అని వివరించారు. యుద్ధాలు వస్తే ఇంధనం, ఎరువులు దొరకవని కొందరు భయపెట్టారని ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు లోటు రానివ్వలేదని చెప్పారు. సంక్షోభం వస్తుందని ముందే ఊహించి ముందస్తు ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. యూరియా, డిఎపి ధరలు పెరిగినా ఇక్కడ సబ్సిడీకి ఇస్తున్నామని పేర్కొన్నారు. భారత్‌లో స్థిరమైన ప్రభుత్వం ఉందని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. 2014 తర్వాత 40 దేశాలతో ట్రేడ్ అగ్రిమెంట్‌లు చేశామని గుర్తు చేశారు. మన టెక్స్‌టైల్, ఫార్మా, మత్స్య సంపద మనల్ని రక్షిస్తోందని చెప్పారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నారు. భారత్ నుంచి రక్షణ రంగ ఎగుమతులు పెరగాలని ఆకాంక్షించారు. గత 12 యేళ్లలో రక్షణ రంగ ఉత్పత్తి 4 రెట్లు పెరిగిందన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తి 5 రెట్లు పెరిగిందని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ తయారీ 7 రెట్లు, మొబైల్ ఫోన్ల ఉత్పత్తి 33 రెట్లు పెరిగిందని వివరించారు. భారత్ 6జీ టెక్నాలజీని ప్రపంచమంతా తీసుకెళ్లాలని తెలిపారు. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో భారత్ నుంచి 50 సంస్థలు ఉండాలని ప్రధాని మోడీ ఆకాంక్షించారు.

**నక్సలిజాన్ని అంతంచేసాం...**

దేశంలో నక్సలిజాన్ని అంతమొందించామన్నారు. నక్సలిజం, మావోయిజం ఎంతోమంది యువకులను బలి తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో ఎంతమంది సైనికులు చనిపోయారో నక్సలిజంతో అంతమంది పోలీసులు చనిపోయారని పేర్కొన్నారు. నక్సలిజం భావజాలం ఉన్నవారిని కట్టడి చేయాల్సి ఉందన్నారు. కానీ దేశంలో చాలామంది మావోవాదులు ఉన్నారని చెప్పారు. వారి మనసుల్లో మావోయిజం, నక్సలిజం ఇంకా ఉందని తెలిపారు. అలాంటి వారిని కనిపెట్టి నిర్మూలించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

మహిళా రిజర్వేషన్ల అమలుకు అన్ని పార్టీలు కలిసి రావాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ల కోటా అందాల్సి ఉందన్నారు. మహిళా బిల్లుకు సహకరించి ఆ ఘనత మీరే తీసుకోవాలని ప్రతిపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. దేశాభివృద్ధిలో జనగణన ఎంతో కీలకమని పేర్కొన్నారు. పథకాల రూపకల్పనకు జనగణన సమాచారం కీలకమని అభివర్ణించారు. జనగణనకు యువత సహకరించాల్సి ఉందన్నారు. జనగణన నమోదులో తప్పులు లేకుండా చూడాలని అందుకోసం యువతకు ఉచిత ఆన్‌లైన్ శిక్షణ అందిస్తామని ప్రధాని మోడీ వివరించారు.

# ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని..

>> గుర్తొచ్చాయి. ఇండిపెండెన్స్ డే వస్తుంది అనగానే స్కూల్‌లో హడావుడి ఉండేది. ఫ్రెండ్స్ అంతా కలిసి క్లాస్ రూమ్స్, స్కూల్‌ని డెకరేట్ చేసేవాళ్లం. స్కూల్‌లో పెట్టే కాంపిటీషన్స్ కోసం స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర గురించి స్టడీ చేసేవాళ్లం. ఫైనల్‌గా ఎవరైనా గెస్ట్ వచ్చి జెండా ఎగరేసినప్పుడు గూస్ బంప్స్ వచ్చేవి. జనగణమనఅంటూ జాతీయగీతం పాడుతూ.. జాతీయజెండా ఎగరడంచూసినప్పుడు చాలా గర్వంగా ఉంటుంది. మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపైనే కాదు.. ఈ రోజు ప్రతి భారతీయుడి గుండెల్లో జాతీయ జెండా ఎగురుతుంది అన్నారు.

**యువతలో నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం..**

ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత నాకు ఇస్తే.. దేశ తలరాతను మారుస్తానని స్వామి వివేకానంద అన్నారు. ఇప్పుడు నేను అదే ఫాలో అవుతున్నా. నాలుగేళ్లు ఇంజనీరింగ్ చేస్తే ఉద్యోగం రాదు. నాలుగు నెలలు అమీర్ పేటలో కోచింగ్ తీసుకుంటే ఉద్యోగం వస్తుంది. అదే స్కిల్ గ్యాప్. అందుకే నేను పరిశ్రమలు కాలేజీలను అనుసంధానిస్తున్నాం. పరిశ్రమలు మన ఐటిఐలను అడాప్ట్ చేసుకుని వాళ్లకు కావాల్సిన నైపుణ్యాలను నేర్పిస్తారు. ఉద్యోగాలు వెంటనే వస్తాయి. అలానే ఉన్నత విద్యను కూడా ప్రక్షాళన చేస్తున్నాం. కరిక్యులమ్ మార్చాం. ఇన్నేళ్లుగా లేని ప్రొఫెసర్ రిక్రూట్ మెంట్ చేస్తున్నామని తెలిపారు.



శనివారం విజయవాడలో స్వాతంత్ర్య ఏడుకల్లో భాగంగా జెండా ఎగురవేస్తున్న మంత్రి లోకేష్

**అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం..**

ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం. పెన్షన్, తల్లికి వందనం, దీపం పథకం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, చేనేతలకు ఉచిత విద్యుత్, మత్స్యకార భరోసా అందిస్తున్నాం. అన్నా క్యాంటీన్లు ఏర్పాటుచేశాం. మెగా డీఎస్సీ ద్వారా 16వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం. 6వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశాం. పదివేల పోస్టులతో జాబ్ కేలండర్ విడుదల చేశాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ప్రతి వంద రూపాయల పెట్టుబడుల్లో ఎపికి రూ.25 వస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనేది నా ఆశయం అన్నారు.

## వారం - వర్జ్యం

16-08-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, శుక్లపక్షం, ఆశ్లేషకార్తె
చవితి సా.4.58 న.హస్త రా.3.52
వ.మ.12.00-మ.1.37
దు.సా.4.46-సా.5.37
రాహు సా.4.30-సా.6.00
శుభ లేదు.

## వార్తాఫలం

- **మేషం :** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.
- **వృషభం :** ఇంటిలో తల్లి ఆరోగ్యం కొంత కలవర పెడుతుంది. గృహనిర్మాణ యత్నాలు ఫలించవు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.
- **మిథునం :** శాస్త్ర, సాంకేతిక విషయాల యందు ఆసక్తి చూపుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.
- **కర్కాటకం :** పట్టుదలతో ముందుకు సాగి పనులు పూర్తి చేస్తారు. చర్చాగోష్టులలో చురుకుగా పాల్గొంటారు. విందు వినోదాలు.
- **సింహం :** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారు అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. మిత్రుల కలయిక.
- **కన్య :** ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది.
- **తుల :** దూర ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఇంటా బయటా అనుకూలం.
- **వృశ్చికం :** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకుంటారు. వస్తు కొనుగోలు. స్వల్ప ధనలాభం పొందుతారు.
- **ధనుస్సు :** సన్నిహితుల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. వస్త్ర లాభం.
- **మకరం :** భూ సంబంధిత వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.
- **కుంభం :** సోదరుల నుండి స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు. మిత్రుల కలయిక.
- **మీనం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల మెలకువ అవసరం.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# డి.సిఎం పవన్‌కు అస్వస్థత

## ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన వైనం

### ఫిజియో థెరపీ కోసం కేరళకు వెళ్లే అవకాశం

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర జ్వరం కారణంగా ఈ సాయంత్రం లోక్ భవన్‌లో నిర్వహించే ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నట్లు ఆయన కార్యాలయం వెల్లడించింది. ఈ విషయాన్ని లోక్ భవన్ అధికారులకుకూడా సమాచారం అందించారు. కాకినాడలో 80వ స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న అనంతరం పవన్ రాజమహేంద్రవరంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంక్‌ను ప్రారంభించారు. ఆ సమయంలో జ్వరం తీవ్రం కావడంతో కార్యక్రమాన్ని మధ్యలోనే త్వరగా ముగించారు. అక్కడ వైద్యులు ఉపముఖ్యమంత్రిని పరీక్షించారు. కొంత ఉపశమనం కలిగిన అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. ఇటీవల పవన్ కుడి భుజానికి శస్త్ర చికిత్స జరిగిన సంగతి విదితమే. శస్త్ర చికిత్స అనంతరం ఫిజియో థెరపీ గురించీ వైద్యులను కలవనున్నారు. కాకినాడలో జరిగిన కార్యక్రమాల్లో పవన్ పాల్గొన్నప్పుడు కొంత అసౌకర్యంగా కనిపించారు. జాతీయ పతాకానికి సెల్యూట్ చేసిన తర్వాత అలాగే వాహనంలో అభివాదం చేసిన తర్వాత కూడా భుజాన్ని చేతితో నొక్కుకున్నారు. ఆయనకు జ్వరంకూడా ఉన్నట్లు కార్యాలయవర్గాలు వెల్లడించాయి. పవన్ ఫిజిథేరపిలో భాగంగా వచ్చేవారంలో కేరళవెళ్లే అవకాశాలున్నాయి.ఇటీవలే ఆయన భుజానికి శస్త్రచికిత్స అనంతరం వేసిన కట్టుతీసారు.ఆ తరువాత కొన్ని ఇబ్బందులు పడుతున్నారు.దాంతో ఆయన కేరళకు వెళ్లే అవకాశం ఉంది.

# అత్యంత ఎత్తయిన ఇయు పర్వతం అధిరోహించిన ఏలూరు ఎస్ఐ



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎపికి చెందిన ఓ పోలీస్ అధికారి వినూత్న రీతిలో జరుపుకున్నారు. రాష్ట్రంలోని ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు యూరప్‌లోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎల్బ్రస్ పర్వతాన్ని అధిరోహించి, అక్కడ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రష్యాలో ఉన్న 5,642 మీటర్ల ఎత్తైన ఈ శిఖరంపైకి ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో (భారత కాలమానం ప్రకారం) ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సుమారు 100 మీటర్ల పొడవైన భారీ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించి తన దేశభక్తిని చాటుకున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన తోటి పోలీసు సిబ్బందికి తన ఈ ఘనతను అంకితం ఇస్తున్నట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. పర్వతారోహణపై ఆసక్తి ఉన్న ఆయన, ఈ యాత్ర కోసం కఠినమైన శారీరక, మానసిక శిక్షణ పొందారు. గతంలో కూడా ఆయనకు పలు శిఖరాలను అధిరోహించిన అనుభవం ఉంది. మౌంట్ ఎల్బ్రస్‌ను విజయవంతంగా అధిరోహించిన ఆయన, తన తదుపరి లక్ష్యం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడమేనని ప్రకటించారు.



శనివారం జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు

# దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే

## శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శాసనమండలి చైర్మన్ క్రొయ్యే మోషేన్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఎస్పీఎఫ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. భారతదేశ భవిష్యత్తు యువత శక్తి, ప్రతిభ, నైపుణ్యాలపై ఆధారపడి ఉందని చైర్మన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల కార్యాలయంలో పతాకాన్ని ఆవిష్కరించిన పద్మలత

**విజయవాడ.ఆగస్టు 15.ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎస్సీ పీసీఆర్ సభ్యురాలు కేజీ పద్మలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ వేడుకలలో ఏపీఎస్సీ పీసీఆర్ సభ్యులు చల్లా మధుసూదన రావు, కమిషన్ సిబ్బంది మల్లీశ్వరి, పెద్దిరెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణకు మరిన్ని విద్యుత్ బస్సులు

### దాతల భాగస్వామ్యంతో పలు ప్రాజెక్టులు

### విజయవంతం: టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలక్షేత్రంలో పెరుగుతున్న వాహన కాలుష్యాన్ని నియంత్రించేందుకు విద్యుత్ బస్సులను పెద్దఎత్తున ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. దేశవిదేశాల నుండి ఇష్టదైవమ్ శ్రీవారి దర్శనార్థం ప్రస్తుతం తిరుమలకు 10 వేల నుండి 14 వేల వరకు వాహనాలు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య నియంత్రణ అత్యంత అవసరమన్నారు. దాతల సహకారంతో మరో 37 విద్యుత్ బస్సులను భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. రానున్న బ్రహ్మోత్సవాలకు సుమారు 25 విద్యుత్ బస్సులు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. గత ఐదు నెలల్లో లగేజ్ కౌంటర్ల ద్వారా సుమారు 2.6 కోట్ల బ్యాగులను సమర్థవంతంగా డిపాజిట్ డెలివరీ చేసినట్లు అదనపు



ఇఒ తెలిపారు. టిటిడి సాధిస్తున్న విజయాలు ఏ ఒక్క వ్యక్తివి కాదని, ప్రతి విభాగం, ప్రతి ఉద్యోగి, ప్రతి భాగస్వామి సమష్టి కృషి ఫలితమని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్పష్టం చేశారు. వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం నాటికి మరిన్ని వినూత్న సంస్కరణలు, అద్భుతమైన ఫలితాలతో టిటిడిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో టిటిడిఅధికారులు, ఉద్యోగులు, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అభివాదం చేస్తున్న
రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకరు రఘురామ

## ప్రజాస్వామ్య విలువల పరిరక్షణే లక్ష్యం

### రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**విజయవాడ, ఆగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అంత కుముందు ఎస్పీఎఫ్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన స్పీకర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు వందేమాతరం గీతాలాపనతో కార్యక్ర మాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని స్పీకర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు విశిష్ట సేవలందించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, తొలి స్వాతంత్ర్య సమరయోధుల్లో ప్రముఖుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు, గన్నవరం శాసన సభ్యులు.ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు, శాసన సభ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 'స్వర్ణ శ్రీకాకుళం' అందరి ధ్యేయం కావాలి

### సంక్షేమానికి స్వర్ణయుగం.. శ్రీకాకుళం అభివృద్ధికి మహా ప్రణాళిక

### రైతు సంక్షేమం.. సాగునీటికి పెద్దపీట..

### మౌలిక వసతులకు భారీగా నిధులు: మంత్రి అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** సుపరిపాలనతో రాష్ట్రంలో సంక్షేమానికి స్వర్ణయుగాన్ని తీసుకురావడంతో పాటు శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతు సంక్షేమం, సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, రహదారులు, పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 2047 నాటికి స్వర్ణ ఆంధ్ర-స్వర్ణ శ్రీకాకుళం లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి



శనివారం స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు

అచ్చెన్నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజల నుద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధులు కన్న కలల భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.1.49 లక్షల కోట్లను సంక్షేమ కార్యక్రమాలకు వెచ్చించామని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛను మొత్తాన్ని రూ.4 వేలకు పెంచి జిల్లాలో 3,04,352 మంది పింఛనుదారులకు ప్రతి నెలా రూ.129.99 కోట్లు అందిస్తున్నామని మంత్రి వివరించారు. తల్లికి వందనం పథకం ద్వారా జిల్లాలో 2,54,456 మంది పిల్లలకు రూ.15 వేల చొప్పున రూ.381.684 కోట్లు వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. బడిబయట ఉన్న 8,654 మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించామని వివరించారు. ఖరీఫ్ 2026లో ఇప్పటివరకు 1,35,059 హెక్టార్లలో పంటలు సాగయ్యాయని వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద 2026లో తొలి విడతగా 2,79,100 మంది రైతులకు రూ.183.61 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని మంత్రి తెలిపారు. నారాయణపురం, మడ్డువలస జలాశయాల ద్వారా 44,160 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని చెప్పారు. వంశధార ఎడమ ప్రధాన కాలువ ద్వారా 1,48,230 ఎకరాలకు, కుడి ప్రధాన కాలువ ద్వారా 63,134 ఎకరాలకు సాగునీరు అందు తోందన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నేరడి బ్యారేజీ నిర్మాణానికి రూ.641.10 కోట్లతో పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేశామని చెప్పారు.పంచాయతీరాజ్ శాఖ ద్వారా రెండు సంవత్సరాల్లో రూ.240 కోట్లతో 551 కిలోమీటర్ల పొడవున 3,300 సీసీ రహదారులు పూర్తి చేశామని మంత్రి తెలిపారు. మరో రూ.107 కోట్లతో 104 కిలోమీటర్ల మేర 39 బీటీ రహదారులు పూర్తయ్యాయని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చే మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

మత్స్యకార సేవలో పథకం కింద 2026-27లో వేట నిషేధ భృతిగా 16,738 మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున రూ.32.38 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని వివరించారు. 2047 నాటికి శ్రీకాకుళం జిల్లాను పేదరిక రహితంగా, స్వయం సమృద్ధిగా, సాంకేతికత ఆధారితంగా, పెట్టుబడులకు అనుకూలంగా, ఉపాధి అవకాశాలతో కళకళలాడే జిల్లాగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ హరి ఓం పాండియా, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణే మా సంకల్పం

### శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తాం: టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ నలుమూలల నుండి తిరుమలకు విచ్చేసే శ్రీవారి భక్తుల సేవే టిటిడి ప్రధాన ధ్యేయమని, సనాతన ధర్మ పరిరక్షణే తమ సంకల్పమని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు ఉద్ఘాటించారు. శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తూ, విద్య, వైద్యం, ధార్మిక సేవలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఉదయం టిటిడి పరిపాలనా భవనంలోని పరేడ్ మైదానంలో టిటిడి చైర్మన్ బిఆర్నాయుడు, ఇఒ ముద్దాడ రవిచంద్ర,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు డాక్టర్ ఎ.శరత్, ప్రభల గోపీనాథ్‌తో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు చైర్మన్ ఉద్యోగులనుద్దేశించి వేంకటేశ్వరస్వామి దివ్య కైంకర్యాల్లో సేవలందిస్తున్న అర్చక స్వాములు, భక్తుల సేవలో తరిస్తున్న ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, భద్రతా సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, శ్రీవారి సేవకులు, మీడియా , దేశ విదేశాల నుండితిరుమలకు విచ్చేస్తున్న భక్తకోటికి భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ప్రతి భక్తుడు శ్రీవారి దివ్యదర్శనానంతరం దివ్యానుభూతితో తిరిగి వెళ్లేలా సేవలను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా టిటిడి బోర్డు, యంత్రాంగం పనిచేస్తోం దన్నారు. ఈ ఏడాది అధికమాసం కారణంగా సెప్టెంబరు 15 నుండి 23వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అదేవిధంగా అక్టోబరు 12 నుండి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే ప్రతి భక్తుడు శ్రీవారి దివ్యదర్శనం, వాహనసేవలను భక్తిశ్రద్ధలతో వీక్షించేలా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. లక్షలాది మంది భక్తులకు పరిశుభ్రమైన, నాణ్యమైన అన్నప్రసాదం అందించేందుకు దాతల సహకారంతో 120 కోట్లతో మరొక వంటశాలను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దాతల సహకారంతో 145 కోట్లతో అభివృద్ధి చేసిన తిరుమల ఎస్వీ మ్యూజియంలో శ్రీవారి సేవలు, ఉత్సవాలు, అరుదైన ఆభరణాల వైభవాన్ని 3డీ, 7డీ రూపంలో భక్తులకు త్వరలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు నాయుడు తెలిపారు. కోదండరామస్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక వైభవానికి తగినట్లుగా తీర్చిదిద్దేందుకు కడపజిల్లా



తిరుమలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో నప్రసంగిస్తున్న చైర్మన్ బి.ఆర్.నాయుడు

ఒంటిమిట్టలో విశ్రాంతి గృహాలు, యాత్రికుల సౌకర్యాలు, విద్యుత్ అలంకరణలు, భూసేకరణ తదితర అభివృద్ధి పనులను వేగంగా చేపట్టి, ఒంటిమిట్టను మరింత ప్రముఖ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తమిళనాడులోని కోయంబత్తూరులో 19.62 ఎకరాలు, అస్సాంలోని గౌహతిలో 10.32 ఎకరాలు, తెలంగాణలోని ఖమ్మంలో 20 ఎకరాలు, కర్ణాటకలోని బెల్గాంలో 6.43 ఎకరాలు, ముంబైలోని బాంద్రా ప్రాంతంలో అదనంగా మరో 10 సెంట్లు, అదేవిధంగా బీహార్ రాష్ట్రంలో కూడా భూమిని సేకరించి శ్రీవారి ఆలయాల నిర్మాణ పనులను ముందుకు తీసుకెళుతున్నామన్నారు. గత రెండేళ్లుగా టిటిడిలోని వివిధ ట్రస్టులకు సుమారు 1,500 కోట్లకు పైగా విరాళాలు అందించిన ప్రతి దాతకు టిటిడి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. 161.40 కోట్లతో టిటిడి విద్యాసంస్థలను ప్రపంచస్థాయి విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మీ శ్రీ, సదాశివరావు, నరేష్‌కుమార్, అదనపు ఇఒవెంకయ్య చౌదరి, జెఇఒలు డాక్టర్ ఎ.శరత్, పి. గోపినాథ్, సివిఎస్ఒ మురళీకృష్ణ, అదనపు సివిఎస్ఒ శివకుమార్ రెడ్డి, , సిఇ మనోహరం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిఎఫ్ఒ డి.

## గుంతకల్ రైల్వేడివిజన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవం

### పాల్గొన్న డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, ఎడిఆర్ఎం శివ ప్రసాద్

**గుంతకల్ రైల్వే, ఆగస్టు 15 ప్రభాత వార్త:** దక్షిణ కోస్తా రైల్వే జోన్ గుంతకల్ డివిజన్ 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రైల్వే గ్రౌండ్ నందు నిర్వహించిన వేడుకలలో గుంతకల్ డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా మరియు ఎడిఆర్ఎం శివప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మన దేశభక్తులు, అమరవీరులు మరియు స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించే పవిత్రమైన సందర్భమిది. అదే సమయంలో, ప్రస్తుత సంవత్సరంలో మనకు కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో మన వంతు కృషిని సమీక్షించుకుని, మరింత మెరుగైన పనితీరుకు కట్టుబడి ఉండాల్సిన సందర్భం కూడా ఇదే. దేశభక్తుల పోరాటాన్ని గుర్తుచేసే ఈ జాతీయ పండుగ, మన దేశం పట్ల గర్వంగా మరియు విధేయతతో ఉండేందుకు మనలో స్ఫూర్తిని నింపుతుందన్నారు. గత ఆర్థిక సంవత్సరం 2025-26లో డివిజన్ 15.73 మిలియన్ టన్నుల ఒరిజినేటింగ్ సరుకు లోడింగ్ సాధించింది. ఇది గుంతకల్ డివిజన్ చరిత్రలోనే అత్యధిక సరుకు లోడింగ్ నిర్వహించింది.





డివిజన్ ..2,426 కోట్ల అత్యధిక ఆదాయాన్ని సాధించిందన్నారు. జూలై 2026లో గుంతకల్ డివిజన్ 97.57 పంక్చువాలిటీతో దక్షిణ కోస్తా రైల్వేలో మొదటి స్థానాన్ని సాధించింది.

జూలై 2026లో 3 సందర్భాల్లోఆగస్టు 2026లో 4 సందర్భాల్లో కోచింగ్ రైళ్లకు 100 పంక్చువాలిటీ సాధించి, భారతీయ రైల్వేల్లో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. బెస్ట్ ఎలక్ట్రిక్ షెడ్ మైంటైనడ్ బై డీజిల్ షెడ్ స్టాఫ్ " విభాగంలో 2వ అత్యుత్తమ పనితీరు కనబరిచిన షెడ్‌గా అవార్డు సాధించిందన్నారు. బెస్ట్ డీజిల్ షెడ్ హోమింగ్ ఎలక్ట్రికల్ లోకస్ "గా రైల్వే బోర్డు షీల్డ్‌ను అందుకుందన్నారు. గుంతకల్ డివిజన్ మీదుగా మొత్తం 15 జతల కొత్త రైళ్లు ప్రవేశపెట్టబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం /రామకృష్ణ, సౌత్ కోస్ట్ రైల్వే ఉమేన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు మమతా గుప్తా, బ్రాంచ్ అధికారులు, సహోద్యోగి అధికారులు, ట్రేడ్





# రెపరెప లాడిన 'తిరంగా జెండా'

### సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం శనివారం ఆలయాలు, మసీదుల వద్ద మువ్వన్నెల జెండా రెప రెప లాడింది. అలాగే పుణ్యక్షేత్రంలో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌సారధ్యంలో సారధ్యంలో మోటార్‌సైకిల్ ర్యాలి కార్యకర్తలతో కలసి నిర్వహించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మసీదుల వద్ద జమియతుల్ ఉలమ నాయకుడు ముఫ్తీనయిం సాహెబ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ మేరకు పట్టణంలోని 15 మసీదుల వద్ద జాతీయ జెండా రెప రెప లాడింది.వాయులింగేశ్వరుని పరిపాలనా భవనాల వద్ద ఇఒ బికె వెంకటేశులు ముఖ్యఅతిధిగా పాల్గొనగా జాతీయ జెండాను ఎగురవేసి వందన స్వీకారం చేసారు.ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పూజలతో కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. కాగా శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి సారధ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజరై పలు శాఖల్లో సేవలందించిన వారికి ప్రసంసా పత్రాలను అందించారు. అలాగే రెండేళ్ళలో శ్రీకాళహస్తి నియోజకవర్గం సాధించిన ప్రగతిని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడుకోలా ఆనంద్ కుమార్,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్,మార్కెటింగ్ కమిటి చచైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ కెవి కృష్ణారెడ్డి సారధ్యంలో స్వాతంత్రదినోత్సవ వేడుకలను నిర్వహించారు.

## కృష్ణానదిలో మునిగి ముగ్గురు యువకుల మృతి

**విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త:** కృష్ణానదిలో తాడేపల్లి పరిధిలో ముగ్గురు కృష్ణలంకకు చెందిన యువకులు స్నానానికని వెళ్ళి మృతి చెందిన వైనంపై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణలంక,ద్వారకానగర్,మొదటి లైనుకు చెందిన వీసం గౌతం ఇంటర్ పూర్తై సిఎ చదువుతున్నాడు. అక్కడే నివసిస్తున్న గెద్దం జాషువా ఇంటర్ పూర్తి చేసి స్క్రాప్ కొట్లోకి పనిలోకి వెళ్తున్నాడు. వీరిద్దరూ బావా బామ్మర్దులు.ఒకే ఇంటిలో నివసిస్తుంటారు. పీగుళ్ళ తేజేష్ కూడ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఇతని తండ్రి ప్రైవేటు డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. వీరందరూ ద్వారకానగర్ లోనే నివసిస్తున్నారు. వీరు ముగ్గురుతో పాటు మరో ముగ్గురు శనివారం సాయంత్రం సుమారు 4 గంటలకు పార్కుకు వెళ్తున్నామని ఇంటిలో చెప్పి కృష్ణానదికి వెళ్ళారు.కృష్ణలంక మార్వాడీ గుడి వద్ద నుండి నడుచుకుంటూ వెళ్ళి విజయవాడ వైపు నీళ్ళు లేకపోవడంతో తాడేపల్లి పాయవైపుకు వెళ్ళినట్లు సమాచారం. గౌతం,తేజేష్, కృష్ణ,ప్రేమ్, జాషువా, తేజలు కలిసి వెళ్ళారు. కృష్ణానది పాయ లోకి నలుగురు దిగారు. మరో ఇద్దరు మాత్రం బయటే వేచి ఉన్నారు. వీరిలో తేజ నదిలో నుండి బయటకు వచ్చేశాడు. ముగ్గురు మాత్రం నదిలో మునిగిపోయారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు విజయవాడలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

### రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న 117వ జయంతిని ఆదివారం కూటమి ప్రభుత్వం ఘనంగా, రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలి పారు. రాష్ట్ర స్థాయి జయంతిని విజయవాడలో నిర్వహించనున్నట్లు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ గౌతు లచ్చన్న విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించారన్నారు.

# రూ.1,226కోట్లతో తిరుపతి వన్ ప్రాజెక్టు

### స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మంత్రి ఆనం

**తిరుపతి,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతిజిల్లాను ఆలయాలు బీచ్, రిసార్ట్ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.తిరుపతికి సమీపంలోని దామినేడు వద్ద 1,226 కోట్ల రూపాయలతో "తిరుపతి వన్ "ప్రాజెక్టుకు 21 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. అలిపిరి, వడమాలపేట మండలం ఎస్వీపురం ప్రాంతాల్లో 440 కోట్లతో ఫైవ్‌స్టార్ లగ్జరీ రిసార్ట్ ఏర్పాటుకు 33 ఎకరాల భూమిని కేటాయించామని చెప్పారు. ఏఐ ఆధారిత సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తిరుపతిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లాలో చంద్రగిరి నియోజకవర్గం రాయలచెరువు వద్ద వాటర్ ఏరోడ్రోమ్, సీప్లేన్ సేవలకు చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. 80వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం తిరుపతి జిల్లా కేంద్రంలోని ఎంఆర్‌పల్లి ఏఆర్ పోలీస్‌మైదానంలో జరిగిన జాతీయజెండా వేడుకల్లో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొని ఆవిష్కరించారు. తిరుపతి జిల్లాలోని 36 మండలాల్లో 1,023 ఆలయాలు ఉండగా, క్యూ లైన్ నిర్వహణ, ఆర్‌టిజిఎస్, వాట్సాప్, "మనమిత్ర యాప్ ద్వారా పారదర్శక సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడి ఆలయాల విషయంలో రాష్ట్రంలోని 111 ఆలయాల్లో అన్నప్రసాదం, 65 ఆలయాల్లో నిత్యాన్నదానం నిర్వహిస్తూ ప్రతిరోజూ సుమారు 50 వేల మంది భక్తులకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఏడాదికి సుమారు 158 కోట్లను ఖర్చు చేస్తున్నామన్నారు. 5 వేల భజన మందిరాల నిర్మాణానికి 750 కోట్లు, 1,670 మందిరాలకు 570 కోట్లు రూపాయలు మంజూరు చేశామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు శాఖలో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ఉత్కృష్ట, అతి ఉత్కృష్ట సేవా పతకాలను, జిల్లా అధికారులకు అవార్డులను మంత్రి రామనారాయణరెడ్డి అందజేశారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన 165 మంది సిబ్బందికి అవార్డులు ప్రదానం చేశారు. శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల్లో




ప్రతిభ కనబరిచిన విజేతలకు, డాగ్ షో బృందానికి కూడా అవార్డులను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అందజేశారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్,జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సంయుక్త కలెక్టర్ ఆర్. గోవిందరావు, చంద్రగిరి ఎం ఎల్ ఏ పులివర్తి నాని, తుడా చైర్మన్ సి. దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ మంత్రి పరసా రత్నం, డిఆర్ఒ నరసింహులు,తిరుపతి కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ శారదాదేవి, తిరుపతి ఆర్డిఒ రామ్మోహన్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి ఆనంకి అస్వస్థత

### వైద్యచికిత్సతో కోలుకున్న మంత్రి

**తిరుపతి,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం జరిగిన 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నరాష్ట్రమంత్రి ఆనంరామనారాయణరెడ్డి ఉన్నఫళంగా అస్వస్థతకు గురయ్యారు. ఆయన ప్రసంగిస్తూ క్రిందకు తుళ్ళి పడబోయాడు. వెనుకనే ఉన్న భద్రతసిబ్బంది, జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఆయన్ను పట్టుకుని కూర్చోబెట్టారు. వెంటనే అత్యవసరంగా ఉన్న వైద్యసిబ్బంది మంత్రికి వైద్యపరీక్షలు నిర్వహించి వైద్యం చేయడంతో కోలుకున్నారు. వెంటనే ప్రాథమిక చికిత్స అందించిన వైద్య బృందం బిపి లెవెల్స్ పడిపోయాయని వెల్లడించారు. కాసేపట్లో కోలుకున్న మంత్రి తిరిగి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన మిగిలిన ప్రసం గాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్లు చదివి వినిపించారు.

16-8pg4_16-8pg4.qxd 15/Aug/26 11:11 PM Page 1



పశ్చిమాసియాలో అశాంతి దేశంలోని మధ్య, దారిద్ర్యరేఖ దిగువన ఉన్న అందిరిపై ప్రభావం చూపుతోంది. గ్యాస్, పెట్రోల్ ధరలు పెరగడంతో ఉప్పుతోపాటు అన్నినిత్యవసరాల ధరలు పెరిగాయి. ఇరాన్‌పైఅమెరికా దాడి చేయడంతోనే ధరలు పెరుగుతూ ఉన్నాయి. గత సంవత్సరంకంటే 113శాతం అన్నింటి ధరలు పెరిగాయి. ఏం కొనేట్టులేని పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితిలో నిత్యవసరాలు కూడా పంపిణీ చేయాలని డిమాండ్ ప్రజల నుంచి వస్తోంది. తెలంగాణ ప్రభుత్వం నిత్యావసరాలు పంపిణీ చేయాల్సిన ఆవశ్యకత గుర్తించాలి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల15నుండి రాష్ట్రంలోని కోటి 5 లక్షల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తామని ప్రకటించిన నేపథ్యంలోస్మార్ట్ రేషన్ కార్డులతోపాటు 14 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రికి లేఖరాసి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రజల తరుపున డిమాండ్ చేశారు. ప్రస్తుతం కార్డుపై ఒక వ్యక్తికి 6కిలోల బియ్యం మాత్రమే అందుతున్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా పేదకుటుంబాల ఆదాయాలు పెరగకపోవడంతో, వారు పౌష్టికాహారానికి దూరమవుతున్నారు. తద్వారా రక్తహీనత, పిల్లల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. పేదలకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైఉన్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డుదారులకు న్యూట్రీషియన్లతో సంప్రదించి, బియ్యంతోపాటు కందిపప్పు, శనగపప్పు, పెసరపప్పు, మంచినూనె, గోధుమలు/గోధుమ పిండి, కోడిగుడ్లు, మిల్లెట్స్, చక్కెర, చింతపండు, పసుపు, కారం పొడి, ఉప్పు, కొబ్బరినూనె వంటి నిత్యావసర సరుకులైన 14రకాల వస్తువులను రేషన్‌కార్డు ద్వారా పంపిణీ చేయాలి. దారిద్ర్యరేఖకు దిగువనఉన్నవారికికే కాకుండా దిగువ, ఎగువమధ్య తరగతి ప్రజలకు కూడా ఉప్పు, చింతపండు, జీలకర్ర, మెంతులు, కందిపప్పు, తదితర పల్లిలు వంటివి సరఫరా చేయాల్సిన అవసరంఉంది.

# స్మార్ట్‌గా సివిల్ సప్లయ్ ఆధునీకరణ

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

'అదిరిందయ్యా ఉత్తమ్! స్మార్ట్ రేషన్ కార్డులు, స్మార్ట్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్లు, మిషన్ కె 100 ధాన్యం సేకరణ కార్యాచరణ. సిలోస్‌లు, సిఎంఆర్ ధాన్యం అక్రమార్కులపై మెరుపు దాడలు' అన్నట్లు పౌరసరఫరాలశాఖ ఆధునీకరణలతో ఓవైపు ఆహారభద్రతకు పెద్దపీట వేస్తూ మరోవైపు కస్టమ్ మిల్లింగ్ ధాన్యం పక్కదారి పట్టించే రైసుమిల్లర్లపై మెరుపుదాడులు చేస్తూ తెలంగాణ ప్రజల ఆదరాభిమానం చూరగొంటున్నది. తెలంగాణలో ఆహార భద్రతకు శనివారం సంగారెడ్డిలో లాంఛనంగా స్మార్ట్ రూపం ఇచ్చింది. స్వాతంత్ర్యదినోత్సవ కానుకగా రాష్ట్రవ్యాప్తంగా 3.43కోట్ల మంది లబ్ధిదారులకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. స్మార్ట్‌కార్డులపై బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. రేషన్ బియ్యం పంపిణీలో కేంద్రం నిధులు సింహభాగంలో ఉంటాయనీ ఎవని అయ్య జాగీరు రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫోటోలు మాత్రమే వేసుకొన్నారని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ప్రశ్నించారు. మెదక్ ఎంపి రఘునందన్‌రావు తక్షణమే కార్డుల పంపిణీ నిలిపేయాలని అసంతృప్తిని వ్యక్తం చేశారు. స్మార్ట్ కార్డుపై కేవలం ఇద్దరిఫోటోలు మాత్రమే ముద్రించడం ఇంటా బయట విమర్శలు వస్తున్నా రాష్ట్రంలోని 33జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం చేపట్టాలని పౌర సరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనలమేరకు అన్ని జిల్లాలో మొదలైంది. రాష్ట్రంలో ప్రస్తుతం1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43కోట్ల మంది లబ్ధిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారు. వీరిందరికి రానున్న పది రోజుల్లో స్మార్ట్ రేషన్‌కార్డులు అందిస్తారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డులకు నకిలీలను రూపొందించకుండా నివారించేలాతొమ్మిది రకాల ఆధునిక భద్రతా ఫీచర్లతో తయారు చేశారు. బ్యాంకు నోట్లు, పాస్పోర్టులు వంటి అత్యంత భద్రత కలిగిన పత్రాల్లో ఉపయోగించే టెక్నాలజీని వినియోగించారు. పైన ఎడమవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కుడివైపు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రాలను ముద్రించారు. రేషన్ కార్డు నంబరు, కుటుంబ యజమాని పేరు, చౌకధరల దుకాణం సంఖ్యతో పాటు గ్రామం, మండలం, జిల్లా లబ్ధిదారుని ఇంటి చిరునామా వివరాలున్నాయి. కుటుంబ యజమానిగా మహిళల పేర్లనే ముద్రించారు. సాంకేతికమైన పలు భద్రతా ఫీచర్లు జోడించడంతో ఈ కార్డును స్కాన్ చేయగానే లబ్ధిదారుల వివరాలు నిర్ధారణ అవుతాయి. ఈకార్డు ఉన్న ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి నెలకు ఆరుకిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల




ప్రవేశంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్ధిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత రేషన్ కార్డుల జారీ చేసే విషయంలో ఆనాటి బిఆర్ఎస్ పాలకులు ఉదాసీనంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు అందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకొంది. దీనితో గత ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ పాలకులు పాతవాటికి తోడు 16,32,810 కొత్త ఆహార భద్రత కార్డులను జారీ చేసి ఆ కుటుంబాలకు చెందిన 61,08,544 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కల్పించారు. ప్రస్తుతంరాష్ట్రంలో మొత్తం ఆహార భద్రత కార్డుల సంఖ్య 1,06,28,092 కోట్లకు చేరడమే కాకుండా కాంగ్రెస్ పాలకులు చేసిన కృషి కారణంగా 3.43కోట్ల మందికి కడుపునిండా ఎన్నడులేని తిండితినే అవకాశం కల్పించారు. తెలంగాణలో ఆహార భద్రత కార్యక్రమం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఇందుకు ప్రభుత్వం చేస్తున్న వ్యయమే ప్రబలనిదర్శనం. రేషన్ బియ్యం కోసం ఏటా సుమారు రూ.14 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు మరో రూ.20 వేలకోట్ల వరకు ప్రభుత్వం వెచ్చిస్తోంది. ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. ఇంత భారీ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా లబ్ధిదారుడి చెంతకు తీసుకెళ్లడానికి బియ్యం రవాణాలో పారదర్శకతకు స్మార్ట్ సప్లయ్‌చైన్ మేనేజ్‌మెంట్ అనే పద్ధతిని తీసుకొచ్చారు. మండల్ లెవల్ స్టాక్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం రవాణాలో పూర్తి పారదర్శకత పాటించేందుకు పౌరసరఫరాల సంస్థలో స్మార్ట్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ అనే నూతన విధానం ప్రవేశపెట్టారు. స్మార్ట్ ఎస్‌సిఎం విధానం అమలు చేయడానికి యాప్ ప్రత్యేకంగా రూపొందించారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు స్టేజ్2 కాంట్రాక్టర్ లారీల ద్వారా బియ్యం రవాణా చేసేవారు. ఆ లారీలకు గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం అమర్చారు. ఆ లారీ ఎటువెళుతుంది, ఎక్కడ ఆగింది? ఈ విధానంలో తెలుస్తుంది. కానీ బియ్యం ఎక్కడ, ఎంత దిగుమతి అయ్యిందో తెలియదు. ఎఫ్‌సిఐ, ఎసిడబ్ల్యూసి గోదాముల నుంచి ఎంఎల్ఎస్ పాయింట్లకు బియ్యం రవాణా చేసే స్టేజ్1 విధానంలోనూ అమలు చేస్తే పారదర్శకత పెరుగుతుందని అధికారులు, డీలర్లు భావిస్తున్నారు. నూతన స్మార్ట్ ఎస్‌సి ఎం విధానంలో టెండర్ల సమయంలో అనుమతించిన నంబర్లతో ఉన్న లారీల వివరాలను కాంట్రాక్టర్ ఆన్లైన్లోనమోదు చేస్తారు. ప్రస్తుతం ల్యాప్టాప్, డెస్క్టాప్లో నూతన యాప్ అందుబాటులోకి వచ్చింది. త్వరలో మొబైల్స్ యాప్ అందుబాటులోకి తేనున్నారు. డీలర్, కాంట్రాక్టర్, ఎంఎల్ఎస్ పాయింట్, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారుల మొబైల్స్‌లో ఈ యాప్ అందుబాటులోకి రానుంది. మరోవైపు రైస్‌మిల్లు అక్రమార్కులపై పకడ్బందిగా దాడులు చేస్తూ ధాన్యం స్టాక్ చూపని వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. సివిల్ సప్లయ్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఒక వైపు విజిలెన్స్ డిజిపి డిఎస్‌చౌహాన్ రైసుమిల్లర్లను ఏ మాత్రం ఊపిరి తీసుకోకుండా ధాన్యం అప్పగించాలని ఒత్తిడి పెంచుతున్నారు. సివిల్‌సప్లయ్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర జిల్లాలో డిఎస్‌వో, డిఎం సివిల్ సప్లయ్‌కార్పొరేషన్‌లు పోలీసు స్టేషన్‌హౌజ్ ఆఫీసర్లకు కేసులు వీగిపోకుండా ఎఫ్ఐఆర్ కేస్ షీట్ రాసేందుకు తర్ఫీదు ఇచ్చారు. గతంలో కోర్టు తీర్పుల అనుభవాలను తీసుకొని ప్రత్యేకంగా ఒక పుస్తకాన్ని తీసుకొచ్చి ఇక ముందు రైస్‌మిల్లు ఓనర్లకు ఏ తప్పించుకోని అవకాశం ఇవ్వకుండా చర్యలు చేపట్టారు. దీనితో కోర్టుల్లో ముందస్తు బెయిల్ రాకుండా పోయింది. మరోవైపు కొంతమంది మిల్లర్లు ఇతర దేశాలకు పారిపోయే అవకాశం ఉందని తెలిసి వారిపై లుకౌట్ నోటిసులు కూడా జారి చేయడానికి ఉపేక్షించకూడదని కింది స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు పరిస్థితికనుగుణంగా చర్యలు తీసుకొనే స్వేచ్ఛను ఇచ్చారు. దీనితో ప్రతి రోజు సిఎంఆర్ ధాన్యం అక్రమార్గం పట్టించిన మిల్లర్లు బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు తాము ఊచలు లెక్కించాల్సి వస్తుందో అనే భయంతో నెట్టుకొస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కస్టమ్ మిల్లింగ్ ధాన్యంపక్కదారి పట్టించిన రైసు మిల్లులపై మిల్లుల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మెరుపుదాడి చేసి తనిఖీలు చేయడం జులై 20నుంచి నిరంతరంగా కొనసాగిస్తూనే ఉంది. విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన తనిఖీల్లో 89రైస్‌మిల్లుల్లోనే3,72,693.23 టన్నుల ధాన్యం మాయం అయినట్లు అధికారులు గుర్తించారని తెలిసింది. ఈ వడ్ల విలువ రూ.927.16 కోట్లు అయితే ఇందులో పదిరోజులుగా రూ. 715 ప్రభుత్వం రాబట్టింది మొత్తానికి ఈ సారి భారీగా రికవరీ చేయగలిగారు. బ్యాంకుల నుంచి వడ్డీకి రుణాలు తీసుకుని రైతులకు డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన వడ్లను మిల్లర్లకు ఇస్తే..మరాడించి బియ్యం ఇవ్వకుండా అమ్మేసుకుంటున్నారు. పక్కదారి పట్టించిన వడ్లలో 2022-23 రబీ, 2025-26 ఖరీఫ్ సీజన్లకు సంబంధించినవే అత్యధికంగా ఉన్నాయి. మరోవైపు అజ్ఞాతంలోకి వెళ్ళిన కొంతమంది రైసుమిల్లర్లపై లుకౌట్ నోటిసులకు సన్నాహాలు చేస్తున్నారు. ఒకే ఒక్కరోజు జులై మూడోవారం భారీ స్థాయిలో రైసుమిల్లులు ధాన్యం పక్కదారి పట్టించిన వరగంల్, మహబూబ్‌నగర్, జగిత్యాల, నల్లగొండ, సూర్యపేట మెదక్ రైసుమిల్లుపై దాడి చేసి రూ.154 కోట్ల ధాన్యం రైసు మిల్లులు పక్కదారిపట్టించినట్లు గుర్తించి కేసులుపెట్టారు. జులై చివరివారం రెండవ అతి పెద్ద ధాన్యం వ్యత్యాసం ఐదు రైస్ మిల్లుల్లో ఏకంగా రూ.106 కోట్ల అక్రమాల్నిగుర్తించారు. •

# 'పరీక్షా' కాలం!

**ఎ.వి.వి ప్రసాద్**

జార్ఖండ్

పరీక్షలే ఇప్పుడు ప్రభుత్వాలకు పరీక్షగా మారుతున్నాయి. ఢిల్లీ జంతర్ మంతర్‌వద్ద రగిలినఆందోళనల జ్వాలలు ఇప్పుడు రాంచీ మీదుగా వివిధ రాష్ట్రాలకువిస్తరిస్తూ అందరిలో ఆందోళన పెంచుతున్నాయి. విద్యార్థులు, ఉద్యోగార్థులు చేయిచేయి కలిపి తమకు న్యాయం కలిగించని ప్రభుత్వాలపై తిరగబడడం రాజకీయ నాయకులలో దడపుట్టిస్తోంది. జంతర్ మంతర్ ఆందోళనల ఫలితంగా కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఒక కీలక పరిణామమైతే, జార్ఖండ్‌లో సోరెన్ నాయకత్వంలోని జెఎంఎం ప్రభుత్వం ప్రస్తుతం గడ్డుపరిస్థితిని ఎదుర్కోవడం మరో కీలక పరిణామం. మూడు వారాలుగా విద్యార్థులు, ఉద్యోగార్థులు రాంచిలో సాగిస్తున్న ఆందోళనల జ్వాలలు ఉవ్వెత్తున ఎగసిపడుతూ నేతలకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జెపిఎస్సీ)జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జెపిఎస్‌సి) నిర్వహించిన నియామక పరీక్షల్లోని అవకతవకల ఆరోపణలకు వ్యతిరేకంగా ఆందోళనలు ఉద్రిక్తతలను పెంచుతున్నాయి. జెఎస్ఎస్‌సి కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ (సిజిఎల్) పరీక్షను రద్దు చేయాలని, నియామకాల్లోని అవకతవకలపై సిబిఐదర్యాప్తు జరపాలనీ ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థినేతలు, ప్రభుత్వం మధ్య ఇప్పటికి మూడు దఫాలుగా చర్చలు జరిగినా సమస్యకు పరిష్కారం లభించకపోవడం చూస్తే ప్రభుత్వం ఎంత మొండివైఖరితో ఉన్నదో స్పష్టమవుతుంది. 14వ జెపిఎస్‌సి నియామక పరీక్ష రద్దు చేస్తామనీ, నిర్వహించిన టిడిపిఎల్ సంస్థపై ఇడి విచారణకు ఆదేశిస్తామనీ ప్రభుత్వం హామీ ఇచ్చినా సిబిఐ విచారణ జరిపించే వరకు తాము వెనక్కి తగ్గబోమని ఉద్యమ నాయకులు స్పష్టం చేస్తున్నారు. విద్యార్థుల నిరసనల నేపథ్యంలో జెపిఎస్‌సికి చెందిన ముగ్గురు సభ్యులు డా.అజిత్ భట్టాచార్య, డా. అనిమా హన్స్ దా, డా.జమీల్ అహ్మద్ ఇప్పటికే రాజీనామాచేశారు. సిజిఎల్ పరీక్షను సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకే నిర్వహించామనీ, అది న్యాయ పరిధిలో ఉన్నందున రద్దు కుదరదనీ మంత్రి సుదివ్య కుమార్ సోను ప్రకటించిన తర్వాత ఆందోళనలు మరింత ఉధృతమయ్యాయి. సిజిఎల్ పరీక్ష ఫలితాలు కూడా వచ్చేశాయి. రెండు వేల మంది పైగా అభ్యర్థులు ఉద్యోగాల్లో చేరడంకూడా పూర్తయింది. అటువంటప్పుడు పరీక్ష రద్దు కోరడమేమిటని ప్రభుత్వం ప్రశ్నిస్తోంది. పార్లమెంటును నీట్ ఆందోళనలు ఓ కుదుపు కుదిపితేనియామక పరీక్షలు జార్ఖండ్ అసెంబ్లీని తలకిందులు చేస్తున్నాయి. గత సోమవారం విద్యార్థి ఉద్యమం హింసాత్మకంగా మారి రక్తపాతాన్ని సృష్టించడంతో దానిప్రభావం అసెంబ్లీపై ఎక్కువగా పడింది.


విద్యార్థుల ఆందోళన

బుధవారం దాకా కొనసాగవలసిన అసెంబ్లీమంగళవారమే నిరవధికంగా వాయిదా పడింది. విద్యార్థులపై జరిగిన లాఠీ చార్జిని నిరసిస్తూ విపక్ష ఎమ్మెల్యేలు గళమెత్తడంతో అసెంబ్లీ ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. ఉద్యోగాలను డబ్బుకు అమ్ముకుంటున్నారంటూ పలువురు ఎమ్మెల్యేలు అసెంబ్లీలో కరెన్సీని వెదజల్లడం నిరసనలకు పరాకాష్ట అనాలి. పరీక్షల సంస్కరణలకు సంబంధించి 855 సలహాలు వచ్చాయనీ, జవాబుదారీవ్యవస్థను మెరుగుపరుస్తామనీ సిఎం సోరెన్ అసెంబ్లీలో ప్రకటించినా ఎమ్మెల్యేలు వెనక్కితగ్గకపోవడంతో స్పీకర్ విధిలేక సభను నిరవధికంగా వాయిదా వేయవలసి వచ్చింది. పరీక్షల అవకతవకలపైనిరాహారదీక్ష చేస్తున్న ఆరుగురిలోరాహుల్ క్రాంతి ఆసుపత్రి ఐసియు నుంచే దీక్ష కొనసాగించడం ఉద్రిక్తతను మరింత పెంచుతోంది. జంతర్ మంతర్ ఆందోళనల్లో సోనమ్ వాంగ్చుక్ లా రాంచీ ఆందోళనల్లో దీపేంద్ర నాథ్ మహతో నిరవధిక నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. జార్ఖండ్ లోక్ తాంత్రిక్ క్రాంతికార్ మోర్చా (జెఎల్‌కెఎం) నేత అయిన మహతో చేస్తున్న దీక్ష జెఎంఎం ప్రభుత్వ పునాదులను కదుల్చుతున్నట్లే కనిపిస్తోంది. జెపిఎస్ సి మాజీ చైర్మన్ ఎల్.ఖియంగ్తేను సిఐడి పోలీసులు గత సోమవారం అరెస్టు చేసిన తర్వాత ప్రభుత్వం ఆందోళనకారులతో మరో దఫాచర్చలు జరిపినా ప్రయోజనం లేకపోవడంతో పరిస్థితి పూర్తిగా అదుపుతప్పినట్లే కనిపిస్తోంది. నిషేధిత సంస్థ టిఎస్సార్ డేటా ప్రాసెసింగ్‌కు పరీక్ష నిర్వహణ కాంట్రాక్టు అప్పగించడాన్ని కూడా విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఖియంగ్తే 2 కోట్ల రూపాయల లంచంతో పాటు 20శాతం కమిషన్ కూడా తీసుకొన్నట్లు ఆరోపణలున్నాయి. అటువంటి వారు మరికొందరుకూడా ఉన్నారు. దానిపై ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం లభించకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కేవలం కంటితుడుపు చర్యగా కొందరు ముఖ్యులతో రాజీనామాలు చేయించినట్లుకనిపిస్తోంది. గత సోమవారం రాంచిలో ఆందోళనకారులు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి చివరికి హింసాత్మకం అయింది. ఒక దశలో పోలీసులు లాఠీ చార్జిని కూడా జరిపి, బాష్పవాయువును ప్రయోగించారు. కొన్ని డజన్ల మంది తీవ్రంగా గాయపడ్డారు కూడా. ఈఘటన దేశవ్యాప్తంగా తీవ్రసంచలనం కలిగించింది. ఇషాంత్ సింగ్ యుద్ధంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అలాగే శనివారం స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆందోళనకారులు భారీగా నిర్వహించిన 'తిరంగా యాత్ర' నిరసన ర్యాలీ కూడా దేశంలో అందరి దృష్టినీ ఆకర్షించింది. ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్న సిబిఐ దర్యాప్తునకు ప్రభుత్వం ఇంకా అంగీకరించకపోవడంతో పరిస్థితి పూర్తిగా చేయిదాటుతోంది. ప్రభుత్వం, విద్యార్థులు, ఉద్యోగార్థులు ఈ ఆందోళనలకు ఒక సరైన ముగింపుఇవ్వకపోతే ప్రజలు తీవ్రసమస్యలు ఎదుర్కొనవలసి వస్తుంది. ఆందోళనకారులు సమస్యను మరింత సాగదీయకుండా ఒక సామరస్య పరిష్కారానికి ప్రయత్నించాలి. పరీక్షల్లో అవకతవకలకు ఆస్కారం లేకుండా ఒక పటిష్టమైన, పారదర్శకమైన అధికారయంత్రాగాన్ని ప్రభుత్వం రూపొందించవలసి ఉంది. లేకుంటే ప్రభుత్వానికి నిత్యం పరీక్షే ఎదురవుతూంటుంది. •

# ఆత్మహత్యల 'సెగ'లు!

**గన్ని మోహన్**

ఫ్రాన్స్

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సర్కారుకు రాజకీయ సంక్షోభంతోపాటు ప్రధాని కార్యాలయం ఉద్యోగుల ఆత్మహత్య ఘటనలు సతమతం చేస్తున్నాయి. రెండేళ్లలోనే నలుగురు ప్రధానులు మారిన మాక్రాన్ సర్కారులో ఉన్నత ఉద్యోగులు, కొత్త కేబినెట్ రాక వంటివాటితో ఉద్యోగులపై మానసిక ఒత్తిడి పెరిగిందన్న భావన ఎక్కువైంది. మరీ ముఖ్యంగా ప్రధానమంత్రి సెబాస్టియన్ లెకోర్ను కార్యాలయానికి అనుబంధంగా పనిచేసే వివిధ ప్రభుత్వ విభాగాల్లో వరుసగా ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఉద్యోగులపై మానసిక వేధింపుల ఆరోపణలపై ఫ్రెంచ్ ప్రాసిక్యూటర్లు క్రిమినల్ దర్యాప్తు ప్రారంభించారు. ఈవ్యవహారంలో పారిస్ ప్రాసిక్యూటర్ కార్యాలయం ప్రాథమిక దర్యాప్తును చేపట్టింది. ఇప్పటివరకు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మహత్య చేసుకోగా, మరో ఇద్దరు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు అధికారులు గుర్తించారు. మరో ఉద్యోగి మృతి కూడా అనుమానాస్పద పరిస్థితుల్లో జరిగింది. రాజకీయ దుమారాన్ని అరికట్టేందుకు ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలకు సంబంధించిన ఉద్యోగుల్లో ఎవరూ ప్రస్తుత ప్రధానమంత్రి సెబాస్టియన్ లెకోర్ను వ్యక్తిగత కార్యాలయంలో పనిచేయలేదని, వారెవరూ ప్రధానమంత్రితో నేరుగా పనిచేసిన సిబ్బంది కాదని చెపుతున్నా ఆత్మహత్యల పరంపర విస్తృత దర్యాప్తునకు బాటలు వేసింది. దీనికి గత ఏప్రిల్‌లో జరిగిన ఒప్రభుత్వ ఉద్యోగి లారా అనే సీనియర్ ప్రభుత్వ ఉద్యోగిని ఏప్రిల్‌లో రైలు ముందు దూకి ఆత్మహత్యకు యత్నించిన ఘటన మూలం అయింది. ఓవ్యక్తి ఆమెను రక్షించడంతో ప్రాణాలతోబయటపడ్డారు. ఆతర్వాత లారా తన కార్యాలయంలో తనపై మానసిక వేధింపులు, అవమానకర ప్రవర్తన, తన ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితులు సృష్టించారని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. ప్రధాన మంత్రి కార్యాలయ సేవలకు అనుబంధంగా ఉన్న కరస్పాండెన్స్ విభాగంలో పనిచేసిన తనను ఉద్దేశపూర్వకంగా ఒంటరి చేశారని ఆమెఆరోపించారు. ఆమెను సమావేశాలకు పిలవకుండా చేయడం, సంస్థాగత చార్టుల నుంచి ఆమె పేరును తొలగించడం, సహచరుల నుంచి దూరంగా ఉంచడం, అవమానించడం, ఎగతాళి చేయడం వంటి చర్యలకు గురిచేశారని తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి కొన్ని నెలలముందే లారా తన వీలునామా, అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్లు కూడా చేసుకున్నట్లు ఫ్రెంచ్ మీడియాలో విస్తృత వచ్చాయి. లారా ఘటన ఒక్కటే కాదని ప్రధాన మంత్రి కార్యాలయ సేవల పరిధిలోనిప్రభుత్వ విభాగాల్లో గత కొంతకా లంగా ఇలాంటి విషాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అధికారులు చెబుతున్నారు.


సెబాస్టియన్ లెకోర్ను


గత అక్టోబర్‌లో ఒప్రభుత్వఉద్యోగి కార్యాలయంలోనే ఆత్మహత్యకు ప్రయత్నించారు. మార్చిలో ఒప్రాజెక్ట్ మేనేజర్ ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు. మరో ప్రభుత్వ ఉద్యోగి కార్యాలయ తీవ్ర ఒత్తిడితో రైలు ముందు దూకిమరణించినట్లు ఆరోపణలున్నాయి. లారా ఆత్మహత్యాయత్నం అనంతరం పారిస్‌లోని ప్రభుత్వ కార్యాలయంలో ఓ యువ ఉద్యోగి మృతదేహం కూడా లభించింది. ఈవరుస ఘటనల నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల పని వాతావరణం, మానసిక ఆరోగ్యం, ఉన్నతాధికారుల వ్యవహారశైలిపై ప్రశ్నలుతలెత్తాయి. ప్రభుత్వంలోనే వ్యవస్థాగత స్థాయిలో ఉద్యోగులపై వేధింపులు జరు గుతున్నాయంటూ ఓ సిబ్బంది ప్రతినిధి జూన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగానే ప్రాసిక్యూటర్ కార్యాలయం ప్రాథమిక దర్యాప్తును ప్రారంభించింది. ఉద్యోగులపై వ్యక్తిగతంగా వేధింపులు జరిగాయా? ప్రభుత్వ విభాగాల్లోని విధానాలు, తరచూ జరుగుతున్న మార్పులు, అధికారులశైలి కారణంగా వ్యవస్థాగత ఒత్తిడిఏర్ప డిందా అనే అంశాలను దర్యాప్తులోకి చేర్చారు. ఫ్రాన్స్‌లో గత రెండేళ్లుగా కొనసాగుతున్న రాజకీయ అస్థిరత కూడా ప్రభుత్వ ఉద్యోగులపై పనిఒత్తిడిని పెంచిందని ఉద్యోగ సంఘాలు, సిబ్బంది ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ జాతీయ అసెంబ్లీని రద్దు చేసిన తర్వాత దేశరాజకీయాల్లో అనిశ్చితి పెరిగింది. రెండేళ్లలో ఫ్రాన్స్‌కు నలుగురు వేర్వేరు ప్రధానమంత్రులు రావడంప్రభుత్వ యంత్రాంగంలో తరచూ నాయకత్వ మార్పులకు దారితీసింది. ప్రధానమంత్రి మార్పులతోపాటు ఉన్నత స్థాయి అధికారుల బదిలీలు, మేనేజ్‌మెంట్ పునర్వ్యవస్థీకరణలు, విభాగాలపునర్నిర్మాణం తరచూ జరగడంతో ఉద్యోగుల్లో అయోమయం, అస్థిరత, ఒత్తిడి పెరిగిందని ఫ్రెంచ్ మీడియాతో పలువురు సిబ్బంది తెలిపారు. ప్రాసిక్యూటర్ కార్యాలయం చేపట్టిన క్రిమినల్ దర్యాప్తుతోపాటు ఫ్రెంచ్ ప్రభుత్వంకూడా ఈఘటనలపై అంతర్గత విచారణలకు ఆదేశించింది. వ్యక్తిగతంగా జరిగిన విషాద ఘటనలను పరిశీలించడంతో పాటు ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగుల సంక్షేమం, పని పరిస్థితులపై కూడా సమగ్రసమీక్ష చేపట్టింది. ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, కార్యాలయ వాతావరణం, నిర్వహణ విధానాలు, ఉద్యోగులపై ఒత్తిడివంటి అంశాలపై దర్యాప్తు చేసారు. ప్రధాని కార్యాలయంలోని అన్ని విభాగాల్లో పని పరిస్థితులపై ప్రత్యేక నిపుణుల ఆడిట్ నిర్వహణకు ఆదేశించడంతో పీఎంవో సేవల పరిధిలోని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగులపై మానసిక ఒత్తిడి, వేధింపులు ఉన్నాయన్న ఆరోపణలపై ఇప్పుడు క్రిమినల్ దర్యాప్తు ప్రారంభం కావడం ఫ్రాన్స్ ప్రభుత్వ యంత్రాంగంలో ఉద్యోగుల పని పరిస్థితులపై తీవ్రచర్చకు దారితీసింది. వరుస ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాల వెనుక వ్యక్తిగత కారణాలే ఉన్నాయా? లేక కార్యాలయాల్లోని వేధింపులు, పరిపాలనా అస్థిరత, అధికపని ఒత్తిడి కూడా కారణమా?అనే అంశాలపై దర్యాప్తు పూర్తయ్యే వరకు స్పష్టత వచ్చే అవకాశం లేదు. ప్రభుత్వ ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, సురక్షితమైన పనివాతావరణం కల్పించాల్సిన బాధ్యతను ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కు ఈ ఘటనలు మరోసారి గుర్తుచేస్తున్నాయి. •

# కొత్త ఆధ్యాత్మిక చైతన్యమే 'ఇస్కాన్'

**డి.శ్రీనివాస్**

అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్ నెస్...ఈ పేరు నేడు ఒక ఆధ్యాత్మిక విప్లవానికి పర్యాయపదం. కృష్ణ చైతన్యానికి మారు పేరు. హరినామ సంకీర్తన ధ్యేయంగా, శ్రీమద్ భగవద్గీత పునాదిగా, శ్రీమద్ భాగవతం, శ్రీ చైతన్య మహాప్రభు బోధనలు ఆలంబనగా విరాజిల్లుతోంది. హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే.. హరే రామ హరే రామ రామ రామ హరే హరే.. అనే మహామంత్రం భక్తులు నిత్యం వందలు, వేలసార్లు జపిస్తూ ధార్మిక జగత్తులో ఓలలాడుతున్నారు. భౌతిక సుఖాలకు పాకులాడకుండా శాశ్వతమైన గోలోకా బృందావనాన్ని చేరుకోవాలని తపిస్తుంటారు. ఏ.సి. భక్తివేదాంత స్వామి ఈ సంస్థ వ్యవస్థాపక ఆచార్యులు. తదనంతరం వీరే శ్రీల ప్రభుపాదులుగా వ్యవహారింపబడినారు. ఇస్కాన్‌ను భక్తి వేదాంత స్వామి 1966 జులై 13 న న్యూయర్క్‌లో ఏర్పాటు చేశారు. అలా ఈ సంస్థ ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇటీవలనే ఉత్సవాలు జరిగాయి. ఇంకా జరుగుతున్నాయి. ఇస్కాన్ స్థాపించాక వారు ప్రపంచవ్యాప్తంగా 108 కృష్ణ మందిరాలను నెలకొల్పారు. అందులో భాగంగా మనదేశంలో వారు తన స్వహస్తాలతో మాయాపూర్, కొలకత్తా, బృందావనం, హైదరాబాద్‌లో ఇస్కాన్ మందిరాలను ప్రతిష్టించారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఇస్కాన్ శ్రీశ్రీ రాధా మదన మోహన మందిరాన్ని 1976 ఆగస్టు 18న ప్రతిష్టించారు. అంటే ఈనెల 18తో ఈ మందిరం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్నాయి. ఒకవైపు ఇస్కాన్ ఏర్పడి 60 సంవత్సరాలు, ఇస్కాన్ హైదరాబాద్ ఆబిడ్స్ మందిరం 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా వీటి వివరాలు ఒకసారి పరిశీలిద్దాం. భక్తివేదాంత స్వామి కలకత్తాలో 1896 సెప్టెంబర్ 1న సాంప్రదాయ గౌడియ వైష్ణవ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులు పెట్టిన పేరు అభయ్. సంప్రదాయంగా వచ్చిన భక్తితో పాటు వారి తండ్రి మోహన్ డే కున్న అపారమైన భక్తి వీరికి కూడా బాల్యం నుండే అబ్బింది. అదే తదనంతర కాలంలో తన ఆధ్యాత్మిక ప్రయాణానికి బాటలు వేసింది. అందులో భాగంగా వేదాంత స్వామి 1922లో శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి ఠాకూర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఠాకూర్ మాట్లాడుతూ ఆంగ్ల భాష తెలిసిన మీరు పాశ్చాత్య దేశాలలో కృష్ణ చైతన్యం ప్రచారం చేయాలని అభిలషించారు. అలాగే 1932లో సరస్వతి ఠాకూర్ మరోమారు వేదాంత స్వామికి 'నీవద్ద డబ్బులు ఉంటే కృష్ణ చైతన్యం పుస్తకాలు' ప్రచురించాలని, రచనలు చేయాలని సూచించారు.1935లో వారి వద్దనే వేదాంతస్వామి దీక్ష తీసుకున్నారు. 1944లో కలకత్తా నుండి 'బ్యాక్ టు హెడ్' పత్రికను ప్రారంభించారు. అనేక ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ పత్రికను ప్రచురించారు. కృష్ణ చైతన్యం కొరకు కృషిచేశారు. పత్రిక ప్రచురణ, కృష్ణ చైతన్యం లక్ష్యంగా ఢిల్లీ తరచుగా వెళ్లేవారు. ఎందరి నో కలిసి సహకరించాలని అభ్యర్థించేవారు.అయినా చేయూ త లభించలేదు. కృష్ణ ప్రచారం పోరాటంలో బృందావనా నికి తన మకాన్ని మార్చారు. అంతేకాకుండా 1959లో సన్యాసం స్వీకరించారు. గురువు ఆజ్ఞ మేరకు పుస్తకం ప్రచురణ, అనువాదం చేయటం ప్రారంభించారు. ఆశించిన రీతిలో ఆధ్యాత్మిక ప్రయాణం సాగటం లేదని గుర్తించి అమెరికా వెళ్లాలన్న చెక్కుచెదరని సంకల్పంతో ముందుకు సాగారు. ప్రచారం చేయాలని తలిచారు. చేతిలో డబ్బులు లేవు. వెళ్ళాక ఎక్కడ ఉండాలో తెలియదు. అయినా సంక ల్పం చెక్కుచెదరలేదు. ఎట్టకేలకు సింధియా స్టీమ్ షిప్ లైన్ సంస్థ అధినేత్రి సుమతి మురార్జీని వేదాంతస్వామి 1965 ఆగస్టు 13న కలకత్తా షిప్ హార్బర్ నుండి జలదూత అనే షిప్‌లో ప్రయాణమైనారు. 37 రోజుల ప్రయాణం తర్వాత సెప్టెంబర్ 19న న్యూయార్క్ చేరుకున్నారు. పెన్సిల్వేనియా రాష్ట్రంలోని బట్లర్ నగరంలో ఉన్న గోపాల్ ఆగర్వాల్‌ఇంటికి వెళ్లారు. అనంతరం అనేక ప్రదేశాలలో తిరుగుతూ కృష్ణ చైతన్యం బోధనలు ఇవ్వసాగారు. అయితే ఆ రోజులలో అమెరికాలోని చాలా


శ్రీశ్రీ రాధా మదన మోహన



శ్రీల ప్రభుపాదులవారు

ప్రాంతాలలో యువత హిప్పి కల్చర్ కలిగి, మత్తు మందులు, మాదక ద్రవ్యాలు, తాగుడుకు బాని సలై ఉండటాన్ని గమనించిన వేదాంతస్వామి ఆశ్చర్యకరంగా వారి మధ్యనే నివసించాల్సిన పరిస్థితులు నెలకొని ఉండేవి. అమెరికాలో 9 నెలలకు పైగా నిర్విరామంగా కృష్ణబోధనలు చేస్తూ, భారతీయ ఆధ్యాత్మికం, కృష్ణచైతన్యం పట్లవిశ్వాసం ఉన్న వ్యక్తుల తోడ్పాటుతో వేదాంతస్వామి తనకంటూ ఒక ఆశ్రయం ఏర్పాటు చేసుకున్నారు. న్యూయార్క్‌లోని సెకండ్ అవెన్యూ స్టోర్ ఫ్రంట్‌లో కృష్ణ సందేశాలు ఇవ్వడానికిహాల్, తాను నివాసం ఉండేందుకు ఒక గది కల భవనంలోకి తన మకాంని మార్చారు. అక్కడి నుండే కృష్ణ చైతన్య ప్రచారం కార్యక్రమాలు, భజనలు, హరినామ సంకీర్తనలు, శ్రీమద్ భగవద్ గీత, భాగవతం, కృష్ణ సంబంధ గ్రంథాలపై ప్రవచనాలు భక్తివేదాంత స్వామి ఇచ్చారు. ఈ కృష్ణ చైతన్య యాత్రలో చిరస్థాయిగా నిలిచేందుకు వారు 1966 జులై 13న 'ఇస్కాన్' ను స్థాపించారు. పూర్తి స్థాయి సంస్థగా రూపాకల్పన చేశారు. పుస్తక రచనలు, అనువాదాలు, ప్రచురణల కొరకు 'భక్తి వేదాంత బుక్ ట్రస్ట్' ను నెలకొల్పారు. శ్రీ అభయ చరణారవింద భక్తి వేదాంత స్వామి తదనంతరం శ్రీల ప్రభుపాదులుగా ప్రసిద్ధి చెందారు. ఎంతో మందికి దీక్షలు ఇచ్చారు. 70కి పైగా వైదిక గ్రంథాలు, కృష్ణచైతన్య పుస్తకాలకి సంబంధించి సంపుటాలు రచించారు, అనువదించారు, అలాగే వాటికి వ్యాఖ్యనాలు రాసారు. వీరి గ్రంథాలు 95 భాషలలోకి అనువాదం అయ్యాయి. భగవద్గీత యథాతథం, శ్రీమద్ భాగవతం, శ్రీ చైతన్య చరితామృతం, భక్తి రసామృతం, శ్రీ ఈషోపనిషత్తు, ఉపదేశామృతం, దేవాదిదేవుడు శ్రీకృష్ణ భగవానుడు వంటిఅనేక సుప్రసిద్ధమైనగ్రంథాలు ఇవి కొన్ని. ఇక శ్రీల ప్రభుపాదులవారు కేవలం 11సంవత్సరాల వ్యవధిలో 14 సార్లు ప్రపంచాన్ని చుట్టివచ్చారు. తన జీవిత కాలం అంతా కృష్ణసేవలో, ఆచార్యుల మార్గనిర్దేశంలో గడిపిన శ్రీల ప్రభుపాదులవారు 1977 నవంబర్ 14 న తనువు చాలించారు. నేడు అనేక దేశాలలో ఇస్కాన్ కృష్ణ మందిరాలున్నాయి. కోట్లల్లో ఇస్కాన్ భక్తులున్నారు. వివిధ సేవ కార్యక్రమాలు, ఉచిత భోజన వితరణ, విద్యా సంస్థలు, గోశాలలు, గురుకులాలు, వర్ణాశ్రమాలు, సమాజ హితం కోసం పనులు చేస్తూ, మరోవైపు భక్తి యుత సేవ చేస్తూ ఇస్కాన్ నేడు ఆధ్యాత్మిక భూలోక బృదావనంగా తీర్చిదిద్దబడింది. ముఖ్యంగా జగన్నాథ రథయాత్రలు అన్ని చోట్లా నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 150కి పైగా దేశాలలో ఇస్కాన్ కృష్ణ చైతన్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. 900కు పైగా ఇస్కాన్ రాధాకృష్ణ మందిరాలు నెలకొల్పబడినాయి. 75కోట్ల భక్తి గ్రంధాలు ప్రపంచ దేశాలలో అనేక భాషలలో వితరణ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 1.2కోట్ల మంది భక్తులు ఇస్కాన్ ఆలయాలను సందర్శిస్తున్నారు. భారతదేశంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమం ద్వారా ప్రతి రోజూ సుమారు 30లక్షల మంది పిల్లలకు భోజనం అందించబడుతోంది. వైద్యసేవల్లో భాగంగా ఇస్కాన్ ఆసుపత్రులు, వైద్య శిబిరాలు, నేత్ర శిబిరాల ద్వారా ఇప్పటివరకు సుమారు 3.4 లక్షల మంది రోగులు సేవలను పొందారు. 1967నుంచి ఇప్పటివరకు సుమారు ఒక లక్షమంది భక్తులు అధికారిక ఆధ్యాత్మిక దీక్షను స్వీకరించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా సుమారు 6వేల కృష్ణ చైతన్య ఉత్సవాలు నిర్వహించబడుతున్నాయి. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఇస్కాన్ శ్రీశ్రీ రాధా మదన మోహన మందిరం ఈనెల 18వ తేదీతో 50సంవత్సరాలు పూర్తిచేసుకుని, స్వర్ణోత్సవ శోభను సంతరించుకుంది. శ్రీల ప్రభుపాదులు 1976 ఆగస్టు 18న ఈ మందిరంలో శ్రీ శ్రీ రాధా మదన మోహన, శ్రీ శ్రీ గౌరనితాయి, శ్రీశ్రీజగన్నాథ, సుభద్ర, బలదేవ విగ్రహాలను ప్రతిష్టించారు. 50 ఏళ్ళ ప్రస్థానాన్ని అత్యంత వైభవంగా ఆలయకమిటీ నిర్వహిస్తోం ది. ఈ సందర్భంగా ఆగస్టు 15, 16, 17, 18 తేదీలలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 5లక్షల భోజనాలు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ప్రత్యేక గీతాన్ని ఆవిష్కరిస్తారు. 50ఏళ్ల ప్రస్థానంలో సేవలందించిన వారికి సత్కారం చేయాలని నిర్ణయించారు. భక్తితత్వంతో నిస్వార్థ సేవ.. అమెరికాలో అననుకూల పరిస్థితులను సైతం సానుకూలంగా మార్చుకుని యువతను 'కృష్ణ చైతన్యం'లోకి తెచ్చారు.

# ముున్సిపల్ కమీషనర్‌కు పురస్కారం అందచేసిన మంత్రి నారా లోకేష్

## -పలువురు ఉద్యోగులకు ప్రశంసాపత్రాల అందచేత

విజయవాడ కార్పొరేషన్, ఆగస్టు 15,ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ అధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఉదయం అజిత్‌సింగ్‌నగర్ లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో ఐటి,ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్ల శాఖల మంత్రి నారా లోకేష్ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్రకు పురస్కారాన్ని అందచేయడం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు,విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా



జిల్లా స్థాయిలో వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ఉత్తమ పురస్కారాలను ప్రదానం చేశారు. నగరపాలక సంస్థకు చెందిన అధికారులు తమ విధుల్లో ప్రతిభ కనబర్చి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారాలను మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అందుకున్నారు.

**వేస్ట్ టు వెల్త్ థీమ్‌తో వీఎంసి శకటం ప్రత్యేక ఆకర్షణ**

ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ తరపున వేస్ట్ టు వెల్త్-వ్యర్థాల నుంచి సంపద అనే సందేశంతో ప్రత్యేకంగా శకటాన్ని ఏర్పాటు చేశారు. చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంఛార్జి డాక్టర్ గోపాలనాయక్ నాయకత్వంలో పారిశుధ్య కార్మికుల సేవలను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ శకటం ద్వారా వ్యర్థాలను సక్రమంగా నిర్వహిస్తే అవి సంపదగా మారుతాయనే సందేశాన్ని ప్రజలకు అందించారు. పారిశుధ్య కార్మికుల కృషిని ప్రతిబింబిస్తూ,వ్యర్థాల సేకరణ నుంచి శాస్త్రీయ నిర్వహణ వరకు నగరపాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను శకటం ద్వారా ప్రదర్శించారు. వ్యర్థం కాదు-విలువైన వనరు'స్వచ్ఛమైన నగరం-ఆరోగ్యకరమైన సమాజం అనే సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేలా శకటాన్ని తీర్చిదిద్దారు.

**ఆధునిక యంత్రాలతో పారిశుధ్య నిర్వహణకు కొత్త రూపం**

శకటంతో పాటు విజయవాడ నగరపాలక సంస్థ ఆధునిక పారిశుధ్య యంత్రాలను కూడా ప్రదర్శనలో భాగంగా ఏర్పాటు చేసింది. నగరంలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా,వేగవంతంగా చేపట్టేందుకు వినియోగిస్తున్న ఆధునిక యంత్రాల పనితీరును ప్రజలకు ఈ సందర్భంగా వివరించారు.

**మిస్ట్ స్ప్రేయర్ వాహనం**

రోడ్లు,బహిరంగ ప్రదేశాల్లో దుమ్ము నియంత్రణతో పాటు అవసరమైన ప్రాంతాల్లో నీరు లేదా మిస్ట్‌ను స్ప్రే చేసి వాతావరణంలో దుమ్ము కణాలను తగ్గించేందుకు ఈ వాహనాన్ని వినియోగిస్తారు.

**హుక్ లోడర్:**

పెద్ద మొత్తంలో వ్యర్థాలు,నిర్మాణ వ్యర్థాలు,ఇతర భారీ చెత్తను సేకరించి, ప్రత్యేక కంటైనర్లను ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి తరలించేందుకు హుక్ లోడర్‌ను వినియోగిస్తారు. పెద్ద పరిమాణంలో వ్యర్థాల నిర్వహణలో ఇది కీలకంగా పనిచేస్తుంది.

**సూపర్ సక్కర్ :**

భూగర్భ డ్రైనేజి వ్యవస్థలో పేరుకుపోయిన మట్టి,సిల్ట్,మురుగు,ఇతర పదార్థాలను శక్తివంతమైన సక్షన్ విధానంతో తొలగించేందుకు సూపర్ సక్కర్ వాహనాన్ని ఉపయోగిస్తారు.డ్రైనేజి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

**రోడ్ డాక్టర్ :**


రోడ్లపై ఏర్పడిన గుంతలు,దెబ్బతిన్న ప్రాంతాలను వేగంగా గుర్తించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టేందుకు రోడ్,డాక్టర్ యంత్రాన్ని వినియోగిస్తారు. రహదారుల నిర్వహణను వేగవంతంగా చేపట్టి ప్రయాణీకులకు మెరుగైన రహదారి సౌకర్యాన్ని అందించడంలో ఇది ఉపయోగపడుతుంది.

విజయవాడ నగరపాలక సంస్థ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పారిశుధ్య నిర్వహణ,పర్యావరణ పరిరక్షణ,నీటి వనరుల సంరక్షణ,డ్రైనేజి నిర్వహణ,రహదారుల అభివృద్ధి వంటి విభిన్న రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలను ఈ శకటం,ఆధునిక యంత్రాల ప్రదర్శన ద్వారా ప్రజలకు తెలియచేశారు. నగరాన్ని స్వచ్ఛమైన,పచ్చని,సుందరమైన,ఆధునిక నగరంగా తీర్చిదిద్దటంలో పారిశుధ్య కార్మికుల నుండి అధికారులు,సిబ్బంది వరకు ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా తెలియచేశారు. విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు,సిబ్బంది సమిష్టి కృషికి లభించిన ఈ జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారాలు నగరపాలక సంస్థ పనితీరుకు లభించిన గుర్తింపుగా నిలిచాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్రతో పాటు అదనపు కమీషనర్లు ఎ.రవీంద్రరావు,డాక్టర్ డి.చంద్రశేఖర్, ఎ.శకుంతల,జోనల్ కమీషనర్లు ఎన్.శ్రీనివాస్, కె.ప్రభుదాస్,షమ్మి,చీఫ్ ఇంజనీర్ సత్యకుమారి,వర్క్‌షాప్ ఇంజనీర్ కె.దుష్యంత్,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.హరీష్ తదితర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు దేశభక్తి కల్గి ఉండాలి..

## ఎంపిపి కాలసాని నాగలక్ష్మి వెల్లడి

ఎ కొండూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు ఎ కొండూరు విస్సన్నపేట గంపలగూడెం మండలాల్లో ప్రజలు



దేశభక్తులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులతో కలిసి ఉద్యోగులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎ కొండూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపిపి కాలసాని నాగలక్ష్మి చెన్నారావు (రాష్ట్ర) పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో (ఎఫ్ఎసి) ఎ.సుందర్‌లాల్, మాజీ సర్పంచ్ కోట పుల్లారావు, ఎంపీటీసి మెంబర్ కేశయ్య, ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సాయిరామ్ సీనియర్ అసిస్టెంట్ దిలీప్ హుస్సేన్ తదితరులు పాల్గొని జాతీయ వందనాన్ని స్వీకరించారు. అనంతరం స్వీట్లు, మిఠాయిలు స్నాక్స్ పంపిణీ చేశారు.

# స్వర్గీయ జంగా పులయ్య జ్ఞాపకార్థం పేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ

ఎ కొండూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎ కొండూరు మండలం చీమలపాడు మాలపల్లెలో టిడిపి సీనియర్ నాయకుడు స్వర్గీయ జంగా పుల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది స్వర్గీయ జంగా పుల్లయ్య జ్ఞాపకార్థం పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని వారి కుమారులు దావీదు, కిషోర్ కుమార్, లెనిన్, స్టాలిన్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ టిటీడి ప్రెసిడెంట్ కొండెపాటి వెంకట సుబ్బారావు, మాజీ సర్పంచ్ మెట్ల తిరుపతిరావు, పిఎసిఎస్ ఛైర్మన్ బి.శంకర్, పంజా గిరి, పార్టీ శ్రేణులు, నాయకులు, గ్రామ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



విజయవాడ వార్త

# ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు సర్టిఫికెట్ల ప్రదానం

విజయవాడ కార్పొరేషన్, ఆగష్టు 15,ప్రభాతవార్త : 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు శనివారం స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీశా, మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్రలు ప్రతిభాపత్రాలను అందచేశారు.



# స్వచ్ఛమైన,పచ్చని అభివృద్ధి విజయవాడ లక్ష్యం : స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీశ

విజయవాడ కార్పొరేషన్,ఆగష్టు 15,ప్రభాతవార్త : స్వచ్ఛమైన,పచ్చని అభివృద్ధి విజయవాడ లక్ష్యమని స్పెషల్ ఆఫీసర్,ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్,నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీశ,మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్రల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు,ఉద్యోగులు,పారిశుధ్య కార్మికులు,విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా తొలుత జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీశ,మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్రలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ జాతీయ పతకాన్ని ఆవిష్కరించగా,మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర విజయవాడ నగరపాలక సంస్థ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వివిధ ప్రాంతాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థిని విద్యార్థులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా నగర ప్రజలకు,అధికారులు,ఉద్యోగులు,పారిశుధ్య కార్మికులు,సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం సాధించి 100 సంవత్సరాలు పూర్తయ్యే అమృత కాల లక్ష్యానికి మరో రెండు దశాబ్దాలు మాత్రమే ఉన్నాయని, ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా,సామాజికంగా ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. భావ్యతాయుతమైన పౌర సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజలు,విద్యార్థులు,అధికారులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. స్వచ్ఛత,పర్యావరణ పరిరక్షణ,భాధ్యతాయుతమైన పౌర జీవన విధానం వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. నగరపాలక సంస్థ అభివృద్ధిపథంలో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా అత్యున్నత స్థాయిలో గుర్తింపు పొందిన సూపర్ స్వచ్ఛ్ లీగ్ సిటీ హోదా సాధించడం విజయవాడ,నగరపాలక సంస్థకు ఎంతో గర్వకారణమన్నారు. ఈ గౌరవాన్ని భవిష్యత్తులో కూడా నిలబెట్టుకునేలా అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో పాటు నగర ప్రజలు కూడా తమ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణహితమైన వస్తువులను వినియోగిస్తూ,పర్యావరణ పరిరక్షణను రోజువారీ జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన,పచ్చని,సుందరమైన విజయవాడ నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యమే ప్రధాన బలమన్నారు. విజయవాడ నగరాభివృద్ధికి భాగస్వాములవుతున్న కాంట్రాక్టర్లు,అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు,సిబ్బంది,స్వచ్ఛంద సంస్థలు,ప్రజలు మీడియా ప్రతినిధులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



విజయవాడ నగరపాలక సంస్థ సూపర్ స్వచ్ఛ్ లీగ్ సిటీ అవార్డును సాధించడం వెనుక ప్రజల సహకారం,అధికారులు,ఉద్యోగులు,పారిశుధ్య కార్మికులు,సిబ్బంది సమిష్టి కృషి ఉందని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగర ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 80 సంవత్సరాల క్రితం దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు,స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలు,పోరాటాలను స్మరించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేడు దేశ నిర్మాణంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ,స్వచ్ఛత,పరిశుభ్రత వంటి అంశాలను కూడా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. విజయవాడను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణానికి హాని కల్గించే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి, పేర్యావరణహితమైన వస్తువులను వినియోగించడం ద్వారా నగరాన్ని మరింత పరిశుభ్రంగా,ఆరోగ్యవంతంగా పచ్చగా తీర్చిదిద్దవచ్చన్నారు. స్వచ్ఛత అనేది కేవలం నగరపాలక సంస్థ భాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుని భాధ్యత,పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరి కర్తవ్యమని,ప్రజల భాగస్వామ్యంతోనే సింగిల్ యూజ్,ప్లాస్టిక్ రహిత స్వచ్ఛమైన,పచ్చని విజయవాడను నిర్మించగలమని ఆయన పేర్కొన్నారు.


# ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం : సిపి రాజశేఖరబాబు

విజయవాడ కార్పొరేషన్, ఆగష్టు 15,ప్రభాతవార్త : ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్యమని,వారి త్యాగ ఫలాన్ని మన భారతీయులందరూ ఇప్పుడు ఆనందంగా అనుభవిస్తున్నామని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించి,జాతీయ జెండాకు గౌరవ వందనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ లందరూ స్వాతంత్ర్య సముపార్జన కోసం త్యాగం చేసిన త్యాగమూర్తుల త్యాగ ఫలితాలను ఇప్పుడు ఆనందంగా అనుభవిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎల్లవేళలా దేశ సేవకు,ప్రజా సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. అనంతరం అధికారులు,సిబ్బందికి మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిసిపిలు కృష్ణకాంత్‌పటేల్,తిరుమలేశ్వర్‌రెడ్డి,కెజివి సరిత,ఎడిసిపి ఉదయరాణి,కెక్స్‌ప్రసన్న,బి.లక్ష్మీనారాయణ, జి.రామకృష్ణ, బి.సత్యనారాయణ, ఎడిసిపిలు,ఎసిపిలు,పోలీసు అధికారులు,ఇన్‌స్పెక్టర్లు ,ఎస్ఐలు,సిబ్బంది,పోలీసు మినిస్టీరియల్ కార్యాలయ పరిపాలనా విభాగంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

తిరువూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్‌పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన తెలుగుదేశం పార్టీ




రాష్ట్ర టీఎస్ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి కందిమళ్ళ శేషగిరిరావు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తాళ్లూరి రామారావు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కంకిపాడు ఆగష్టు15,ప్రభాతవార్త : తెలిపారు.కానూరులో కెసిపి సిద్దార్థ దేశభవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఆదర్శరెసిడెన్షియల్ పబ్లిక్‌స్కూల్ లో శనివారం విద్యార్థులు దేశాభివృద్ధికి తమవంతు నిర్వహించిన 80వ స్వాతంత్ర్యదినోత్సవ సహకారం అందించాలని వి.ఆర్.సిద్దార్థ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయ విచ్చేసి యూనివర్సిటీ ఉపకులపతి పి.వెంకటేశ్వరం జెండాను ఎగురవేసి విద్యార్థులనుద్దేశించి



రావు పిలుపునిచ్చారు. యూనివర్సిటీలో ఆగష్టు15న 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జాతీయపతాకాన్ని ఆవిష్కరించి జాతీయజెండాకు గౌరవ వందనం సమర్పించారు.భారతదేశం సైనిక,సాంకేతిక,ఆర్థిక శాస్త్రీయ రంగాల్లో ప్రపంచంలో ప్రముఖ దేశంగా ఎదుగుతోందని తెలిపారు.ఎన్‌సీసీ క్యాడెట్లు నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఒకప్పుడు ఎదురైనటు మధ్యలో ఆగిపోకుండా అంతిమ విజయం వరకు పోరాడాలని ఆదాయపుపన్నుశాఖ సహాయక కమిషనర్ కొలనుపాక సహనా మాట్లాడారు.మన స్వాతంత్ర్య సమర యోధులు శ్రమ,సహనంతోనిశ్చయముతో ఎన్నో ఒడుములను కష్టాలను ఎదుర్కొని మనదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టారని ఎన్నో ఒడిమలను చవిచూసినా కృషితో ఉన్నతో ఎదగ్గాని మన లక్ష్యాన్ని సాధించాలని,సాధించుకోవడానికి ఎప్పుడూ కష్టపడుతూ ఉండాలని సూచించారు.పాఠశాల కరస్పాండెంట్ వీరవనేని శశికళ,ప్రిన్సిపల్ సాయికృష్ణ,వైస్‌ప్రిన్సిపల్ శివకుమార్,ఎన్‌సీసీ హరిబాబు, సుకన్య,తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# టెన్త్‌లో ర్యాంక్‌ల విద్యార్థులకు నగదు పురస్కారాలు

ఎ కొండూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలోని గత ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన హైస్కూల్ ఫస్ట్, సెకండ్, థర్డ్ ర్యాంకులు సాధించి మెరిట్‌లో నిల్చిన షేక్ నజీర్, ఆఫీద్, కరీముల్లిస్సా'లకు ప్రవాసాంధ్రుడు ఎన్నారై లండన్ బొప్పన మహినాధ్ చౌదరి (విజయవాడ) ప్రకటించిన ప్రైజ్‌మనీ గ్రామ మాజీ సర్పంచ్ మెట్ల తిరుపతిరావు ద్వారా ప్రైజ్‌మనీ ప్రశంసా పత్రాలను ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో చీమలపాడు జడ్పీ హైస్కూల్లో అందజేశారు. వచ్చే ఏడాది మండలంలో ఫస్ట్ వస్తే రూ.50వేలు అందచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు కొండెపాటి వెంకట సుబ్బారావు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు మరీదు జమలయ్య, హైస్కూలు విద్యా కమిటీ చైర్మన్ ఎస్‌కె నాగుల్ మీరా (అటికలగుంట) హైస్కూల్ హెచ్.ఎం.రాజులపాటి హైమేశ్వరరావు, సిఆర్‌పి ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో న్యాయాధికారుల పనితీరు,పరిస్థితుల గురించి చర్చించిన ఏపి హైకోర్టు చీఫ్ జస్టిస్ లీసా గిల్

విజయవాడ కార్పొరేషన్,ఆగష్టు 15,ప్రభాతవార్త : రాష్ట్ర జ్యుడీషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లీసాగిల్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సమావేశంలో ఛీఫ్



జస్టిస్ లీసాగిల్ రాష్ట్రంలో న్యాయాధికారుల పనితీరు,పరిస్థితుల గురించి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో రాష్ట్ర జ్యుడీషియల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రపాణి,రమేష్‌నాయుడు,బెజవాడ రాధారాణి,వెన్నెల,వెంకట శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు ప్రమాదంలో బిటెక్ విద్యార్థి దుర్మరణం

ఎ కొండూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన మోదుబోయిన జమలయ్య (2) అనే బిటెక్ విద్యార్థి శుక్రవారం రాత్రి ఇబ్రహీంపట్నం మైలవరం తిరువూరు జాతీయ రహదారి-30 మైలవరం మండలం చంద్రగూడెం బైపాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో బిటెక్ విద్యార్థి స్పాట్‌లో ప్రాణాలు విడిచారు. మైలవరం ఎలీవ్ ఆర్కిట్‌లో రెండో సంవత్సరం బిటెక్ చదువుతున్నాడు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఈ విద్యార్థి బిటెక్ రెండో సంవత్సరం చదువుతూ అకాల మృత్యువు కబళించడంతో తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగారు. శవాన్ని శవ పంచనామా అనంతరం శనివారం మైలవరం పోలీసులు మైలవరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కులమతాలకు అతీతంగా దేశాభివృద్ధికి పాటుపడాలి

పెనమలూరు ఆగష్టు15,ప్రభాతవార్త : కులమతాలకు అతీతంగా దేశాభివృద్ధికి ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడేప్రసాద్ తెలిపారు. 80వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా కృష్ణాజిల్లా పెనమలూరు మండలం యనమలకుదురులో మైనార్టీనాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన హాఫిజ్‌ఠాణా రసూల్ రసూల్ ఎమ్మెల్యే బోడేప్రసాద్ వంగవీటి ఆశ తో కలసి భారతీయజెండాతో ర్యాలీ నిర్వహించారు.మసీదుసెంటర్‌లో త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేసారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగమూర్తుల ప్రతిమలకు నివాళులర్పించి స్వీట్లు పంపిణీ చేసారు.మైనార్టీ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.దేశభక్తి చాటుతూ తాడిగడప మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఎమ్మెల్యే పాల్గొని జెండావిష్కరణ చేసి దేశ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేసి దేశ ఐక్యత,సమగ్రతశాంతి,అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.



# టిడిపి పాలనలో మహిళా సంక్షేమం : ఎమ్మెల్యే ఆనందబాబు

**వేమూరు ఆగస్టు 15 (ప్రభాతవార్త) :** మహిళా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేసేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మాత్రమేనని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. శనివారం స్థానిక మెయిన్ రోడ్డులో స్త్రీ శక్తి పథకం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా మహిళలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన



సభలో ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి మూడున్నర వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. దాదాపుగా 87వేల కోట్ల ప్రయాణాలు ఏడాదిలో జరిగాయని, రోజువారి 24లక్షల ప్రయాణాలు శ్రీశక్తి పథకం క్రింద ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు అన్నారు. ఇటువంటి బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వానికి మహిళలంతా అండగా ఉండాలన్నారు. తొలి నుంచి మహిళా సంక్షేమం టిడిపి పాలనలో జరిగిందన్నారు. ఆనాడు అన్న ఎన్టీ రామారావు మహిళలకు ఆస్తి హక్కులు కల్పించారని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో డ్వాక్రా గ్రూపుల రూపకల్పన జరిగిందన్నారు. అదే విధంగా దీపం పథకం ద్వారా 70లక్షల కుటుంబాలకు ఉచిత గ్యాస్ అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. దీపంక పథకం 2ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అందిస్తుందన్నారు. సగభాగంగా ఉన్న మహిళా సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందని గుర్తు చేశారు. స్త్రీ శక్తి పథకం ద్వారా అనేక మంది మహిళలు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగపరచుకుంటున్నారని తెలియజేశారు. మహిళా సంక్షేమం కోసం అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బస్సులో ఆనందబాబు ప్రయాణించారు. అంతకు ముందు వేమూరు పంచాయితీ కార్యాలయం వద్ద స్వతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగ పార్టీ సీనియర్ నాయకులను సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, తహశీల్దార్ పార్వతి, ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవోలు సుభాష్ చంద్రబోస్, కోటేశ్వరరావు, మార్కెట్ వైస్ ఛైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, డైరెక్టర్ గంట రమాదేవి, టిడిపి నాయకులు ఉక్కుర్తి నాగయ్య, దాది లక్ష్మణరావు, షేక్ అనీఫ్, వేల్పుల రవిప్రసాద్, దొప్పలపూడి సుధాకర్, వేమూరి శేషుబాబు, కొంద్రు బుల్లయ్య తదితరుల పాల్గొన్నారు.

# లక్ష మొక్కలు మా లక్ష్యం : అనిల్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ అనిల్

**వేమూరు ఆగస్టు 15 (ప్రభాతవార్త) :** లక్ష మొక్కలే మా లక్ష్యం అనే నినాదంతో చేపట్టిన లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం వేమూరులో అనిల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. తొలిగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పార్వతి, వేమూరు ఎస్సై శ్రీనివాసరావులకు మొక్కలను అందజేసి నాటించారు. ఈ సందర్భంగా సొసైటీ కన్వీనర్ పాముల అనిల్ మాట్లాడుతూ అనిల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా లక్ష మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో తలపెట్టామన్నారు. పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా అనిల్ వెల్ఫేర్ సొసైటీ పని చేస్తుందన్నారు. అందులో భాగంగా శనివారం స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వేమూరు తాహశీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఇతర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలలో కూడా ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న అధికారులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తెనాలి ఆగస్ట్15(ప్రభాతవార్త):** 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం తెనాలి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకం ఎగురవేసి అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సమర పోరాటంలో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1885 నుండి 1947 వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆనాటి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు కొనసాగించిందని ఎందరో నాయకులు తమ ప్రాణాలర్పించారని ఆనాటి స్వాతంత్ర ఫలాలను అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అందించుటలో ముఖ్య భూమిక వహించిందన్నారు.



స్వాతంత్రానంతరం దేశంలో కానీ రాష్ట్రంలో గాని కాంగ్రెస్ పార్టీ సుమారు 56 సంవత్సరాలు అధికారంలో ఉండి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి దేశంలో విద్య వైద్యం తదితర రంగాల్లో భారతదేశం అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కృషి చేసిందన్నారు. ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకునే స్థాయి నుండి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. నిజమైన లౌకిక పార్టీ కాంగ్రెస్ అని కానీ నేడు ప్రాంతీయ జాతీయ పార్టీల్లో ఆ భావం కొరవడిందన్నారు. గరీబీ హఠావో నినాదంతో శ్రీమతి ఇందిరాగాంధీ దేశంలో రెండు గ్లాసుల,రెండు ప్లేట్లు విధానాన్ని అలాగే అంటరానితనాన్ని రూపుమాపిందన్నారు. మళ్లీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వ్యవస్థలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లగలిగే సత్తా ఉందని కావున ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని డాక్టర్ సాంబశివుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శశిధర్ రావు,తెనాలి మండల ప్రెసిడెంట్ పినపాటి స్టీవెన్ బాబు , గుంటూరు జిల్లా జనరల్ సెక్రెటరీ శివరామకృష్ణ ప్రసాద్,పెనుగొండ శివకుమార్,బొంతా సీన్కేశ్వర్ రెడ్డి,శంకర్రావు,భీమా రమేష్,వీరాస్వామి సత్యనారాయణ,కార్తీక్,శ్రీను, మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది హరిదాసు శివప్రసాద్ జయంతి సందర్భంగా అన్నదానం

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 15(ప్రభాతవార్త):** ప్రముఖ దివంగత న్యాయవాది హరిదాసు శివప్రసాద్రి జయంతి సందర్భంగా శనివారం స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర గల శ్రీ శివలింగేశ్వరస్వామి భక్తబృంద సేవాసమితి ప్రాంగణము నందు,అయన సోదరులు ప్రముఖ న్యాయవాది హరిదాసు గౌరీశంకర్ ఆధ్వర్యంలో, పేదలు,నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికిగాను ముఖ్య అతిధులుగా దేవి నర్సింగ్ హోమ్ నుంచి ప్రముఖ వైద్యులు డాక్టర్ కొత్త రవికిరణ్ విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అలాగే, మరొక అతిధి ప్రముఖ న్యాయవాది దంతాల కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఎంతోమంది పేదలకు ఉచితంగా న్యాయ సలహాలు ఇవ్వడమే కాకుండా డబ్బులు ఆశించకుండా ఎంతో కేసులు వాదించిన మంచివ్యక్తి అని, అలాగే రాజకీయాలలో కూడా తెనాలిలో ఎంతో చురుకుగా పాల్గొంటు తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకొని, తెనాలిలో శివన్నగా సుపరిచితమైన వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఆయన మరికొంతకాలం బ్రతికి ఉంటే నిరుపేదలకు అండగా వుండేవారని, ఆయన మనమధ్య లేకపోవడం చాలా దురదృష్టకరమని తెలియజేసారు. మరొక అతిధి తెనాలి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్ మాట్లాడుతూ,గత 30 సంవత్సరాలుగా శివన్నతో నాకు మంచి అనుబంధం ఉందని, ఆయనతో ఉన్నటువంటి అనుభవాలను ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా ఆయన తమ్ముడు గౌరీశంకర్ నాకు మంచి మిత్రుడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మరొక అతిధి ప్రముఖ వ్యాపారవేత్త కన్నెగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ, న్యాయవాదిగా శివన్న ప్రజలకు చేసిన సేవల్ని గుర్తు చేసుకుంటూ, అలాంటి మంచి వ్యక్తి మనమధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని, ఆయన స్ఫూర్తితో మనందరం మంచి సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు బండారు రవికాంత్, జనసేనపార్టీ సీనియర్ నాయకులు దొడ్డక ఆదినారాయణ, జనసేనపార్టీ వీరమహిళ కమ్మెల రజని, తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుపల్లి రాజారాం , అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బచ్చు శ్రీనివాస్,మట్టుపల్లి గోపాలకృష్ణ, జనసేన నాయకులు అడపాల నాగేశ్వరరావు,యేలిశెట్టి శరత్ కుమార్ , మైలా బన్ను, జొన్న యేసుబాబు, బండారు రమాకాంత్, గురుశెట్టి శ్రీనివాస్, తోట వంశీకృష్ణ, బండారు మధు, యార్లగడ్డ రవి, కొండూరి శివయ్య, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తెనాలి ఆగస్టు 15(ప్రభాతవార్త):** దేశ ప్రజలందరూ గర్వంగా జరుపుకునే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తెనాలి మండల తాసిల్దార్ కార్యాలయంలో వైభవంగా నిర్వహించారు. తహసీల్దార్ కేవీ. గోపాలకృష్ణ ఆధ్వర్యంలో, జరిగిన ఈ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించారు. కార్యాలయ ప్రాంగణాన్ని త్రివర్ణ పతాకాల బెలూన్లు, పూలతో అందంగా అలంకరించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఎన్.సి.సి క్యాడెట్లు పాల్గొని దేశభక్తిని చాటారు. విద్యార్థులు క్రమశిక్షణతో నిలబడి జెండా వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

**స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించిన తహసీల్దార్.**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు చిలకపాటి రజిత కుమారి,షేక్ నూర్జహాన్,వేల్పూరు మీనాక్షి ,మువ్వల నాగరత్నమ్మ,గొల్లపూడి మల్లేశ్వరి,మహమ్మద్ రజియా నివాసాలకు స్వయంగా వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.దేశ స్వాతంత్రం కోసం వారు చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ సమరయోధులను మరియు వారి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు.నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ వెనుక వారి పోరాటం, త్యాగం ఉందని గుర్తుచేసుకుంటూ స్వాతంత్ర్య సమరయోధులను గౌరవించడం మన చరిత్రను, మన స్వాతంత్ర్యాన్ని గౌరవించుకోవడమేనని తహసీల్దార్ కేవీ. గోపాలకృష్ణ పేర్కొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 15(ప్రభాతవార్త):** పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జె. రామ అప్పల నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,దేశ అభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంలో మున్సిపల్ సిబ్బంది కీలక పాత్ర పోషించాలని సూచించారు.అనంతరం ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయం సిబ్బందికి మరియు పబ్లిక్ హెల్త్ సిబ్బందిని ప్రశంసా పత్రాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, సచివాలయ మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**పట్టణ సుందరీకరణ పనులు పరిశీలించిన కమీషనర్:**

తెనాలి పట్టణ సుందరికరణంలో భాగంగా ఆటోనగర్ నుండి విఎస్ఆర్ కాలేజీ వరకు జరుగుతున్నటు సెంట్రల్ లైటింగ్ పనులను మరియు రోడ్డు మధ్యలో బ్యూటిఫికేషన్ రోడ్డు మార్జిన్ లో ఉన్నా చెత్త చేదరాలను తొలగించి తెనాలి పట్టణమును సుందరికరణ చేయవలసినదిగా మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశానుసారం తెనాలి పట్టణమును సుదరికరణలో భాగంగా శనివారం,ఆటో నగర్ నుండి విఎస్ఆర్ కాలేజీ వరకు రోడ్డు పనులను మరియు డివైడర్లకు రంగులు వేసే పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు.తెనాలి ముఖాద్వారం నందు మన తెనాలి ఏర్పాటుకు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఈ రాజేంద్ర నాయుడు ఉన్నారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

**తెనాలి ఆగస్ట్15(ప్రభాతవార్త):** రోటరీక్లబ్ అఫ్ ఆంధ్ర ప్యారిస్ తెనాలి వారి ఆధ్వర్యంలో, శనివారం తెనాలి మండలం పెదరావూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లోని విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. మొక్కలు ఎవరు బాగా పెంచితే వచ్చే సంవత్సరం ఆగస్టు 15 కి వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ తెలియజేశారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు సరళ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెనాలి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు సురేంద్ర, మిత్ర వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఈదర వెంకట పూర్ణ చంద్ పాల్గొని మొక్కలు పంపకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూలు పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు వేణుబాబు, క్లబ్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ జాస్తి వినోద్ లక్ష్మి, క్లబ్ సభ్యులు కాసర్నేని మోహన్, స్కూలు పూర్వ విద్యార్థి చంద్రశేఖర్, స్కూలు ఎన్.సి.సి విద్యార్థుల చేత కవాతులు, పిరమిడ్స్ , ఎన్.సి.సి ఉపాధ్యాయిని సామ్రాజ్యం,వ్యాయామ ఉపాధ్యాయులు చంద్ర వినయ్ కుమార్ చేయించడం జరిగింది. డ్రాయింగ్ కాంపిటేషన్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ ఉపాధ్యాయులు కృష్ణ చేతులమీదుగా బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య ఆగస్టు 15 ప్రభాతవార్త :** శారదానికేతన్ ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం దేశభక్తి, సమానత్వం, ఆత్మవిశ్వాసం, ప్రతిభకు వేదికగా నిలిచింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఐఈ కోఆర్డినేటర్ సిహెచ్ .ఎల్.ఎ.ఎన్. సాయి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి బాలబాలికకు సమాన అవకాశాలు కల్పించడం, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి శారదానికేతన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ బేగ్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రం ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అందిస్తున్న విద్యా, శిక్షణ, సహాయక సేవలను వివరించి, విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. వివిధ పోటీల్లో పాల్గొన్న ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు తదితరుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు వివిధ



వినోదాత్మక కార్యక్రమాల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో పాల్గొని తమ పిల్లలను ప్రోత్సహించారు.రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ అమృత , సెక్రెటరీ డాక్టర్ కుముదిని ప్రోత్సాహంతో బహుమతులు అందించబడిందిఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పీలు సువర్ణలత, రాజేంద్రప్రసాద్ , శారదానికేతన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు, ప్రేరణ సంస్థ ప్రతినిధులు, భవిత కేంద్రం ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివా,వివిఐటి విశ్వవిద్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య ఆగస్టు 15, ప్రభాతవార్త :** వివావివిఐటియు విశ్వవిద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివా



వివిఐటియుకి చెందిన ఎన్.ఎస్.ఎస్. , ఎన్.సి.సి. , మరియు క్రీడా విభాగాల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాలతో నిర్వహించిన ప్రదర్శన, ర్యాలీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు 22(ఎ) బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎ. ఉదయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివావివిఐటియు ఎన్.సి.సి. విద్యార్థుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కల్నల్ ఎ. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు, యువత దేశ భవిష్యత్తు అని అన్నారు. అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలు, సాంకేతికత మన సొంతం అని, సుసంపన్నమైన దేశంగా మారడానికి మన స్థానాన్ని మరింత పదిలపరుచుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు ఆరోగ్యకరమైన, పోషకాలతో కూడిన ఆహారాన్ని మితంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివావివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగార్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ కొడాలి రాంబాబు, వివా పాలకమండలి సభ్యురాలు వాసిరెడ్డి ప్రత్యూష, వివా డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ (రిటైర్డ్) కె. శ్రీనివాసరావు, వివావివిఐటియు ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జున రెడ్డి, మరియు వివా ప్రిన్సిపాల్ సిహెచ్. సరళ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# మంగళగిరి శాఖా గ్రంథాలయంలో ఘనంగా ఆగస్టు 15 వేడుకలు

**మంగళగిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని




మంగళగిరి శాఖా గ్రంథాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి, జాతీయ సమైక్యత ప్రాముఖ్యతను వివరించారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొని దేశభక్తి నినాదాలు, ప్రసంగాలు, వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ సమైక్యతను చాటుతూ స్వాతంత్ర్య స్ఫూర్తితో విద్యార్థుల ర్యాలీ

## ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 15, ( ప్రభాతవార్త ) :** ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాలు, అంకితభావంతో సాధించిన స్వాతంత్ర్య విలువలను గుర్తుచేసుకుంటూ, జాతీయ సమైక్యతను చాటుతూ కొత్తపేట ఎన్ ఆర్ ఐ ఇండియన్ స్ప్రింగ్స్ విద్యార్థులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు.దేశభక్తి, జాతీయ ఐక్యత, సోదరభావం, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొత్తపేట ఎన్ ఆర్ ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పాతబస్టాండ్‌లోని చందన బ్రదర్స్ వరకు సాగింది. మార్గమధ్యంలో విద్యార్థులు దేశభక్తి నినాదాలతో, జాతీయ సమైక్యతను ప్రతిబింబించే సందేశాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. స్వాతంత్రం అనేది కేవలం ఒక చారిత్రక ఘట్టం మాత్రమే కాదని, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన నిరంతర స్ఫూర్తి అని విద్యార్థులు చాటిచెప్పారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక, దేశభక్తి కార్యక్రమాలు మిక్కిలి అలరించాయి. విద్యార్థుల ప్రతిభ, ఉత్సాహం, దేశభక్తి భావాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ, మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ



చేశారు. ఈ కార్యక్రమం ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, నేటి తరంలో దేశభక్తి మరియు సామాజిక బాధ్యత పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ బాలకృష్ణ, ఏజీఎం శ్రీ భాను ప్రసాద్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ర్యాలీ విజయవంతంగా నిర్వహించడంలో సిబ్బంది, విద్యార్థులు సమన్వయంతో కృషి చేశారు.

# ఏపీ ఎన్జీజీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు మెడికల్ ఆగస్టు15(ప్రభాత వార్త ) :** ఏపీ ఎన్జీజీవో సంఘం గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఏపీ ఎన్జీజీవో హోమ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిటీ అధ్యక్షుడు సిహెచ్. కళ్యాణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిటీ అధ్యక్షుడు సిహెచ్. కళ్యాణ్ కుమార్ ఏపీ ఎన్జీజీవో సంఘ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య



దినోత్సవం కేవలం పండుగ లేదా సెలవు రోజు కాదని, దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను గుర్తుచేసుకునే పవిత్రమైన రోజని పేర్కొన్నారు. స్వాతంత్రం మనకు వారసత్వంగా లభించిందని, దానిని కాపాడుకోవడం ప్రతి తరానికి బాధ్యత అని అన్నారు.అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాన్ని మరింత బలమైన, సమర్థవంతమైన, సమానత్వంతో కూడిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా కార్యదర్శి ఆరాధ్యుల శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్ షరీఫ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు అందించే సేవల్లో బాధ్యత, నిబద్ధత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజాసేవను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో సిటీ కార్యదర్శి జీవి కోటేశ్వరావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు షేక్ తాజున్నీసా, జిల్లా, సిటీ కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం సభ్యులు, పలువురు ఉద్యోగులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు ఆగస్టు 15, ప్రభాతవార్త :** దేశ స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన త్యాగాలు, వారి స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్,



ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు నాజ్ సెంటర్‌లోని ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డేగల ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా డేగల ప్రభాకర్ మాట్లాడుతూ, స్వాతంత్రం అనేది ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని పేర్కొన్నారు. స్వేచ్ఛా భారతదేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. దేశం సాధించిన ప్రగతిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఆరోగ్య రంగంలో సేవాభావం అత్యంత ముఖ్యమని డేగల ప్రభాకర్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంతో పాటు, అవసరమైన వారికి మానవతా దృక్పథంతో సేవలు అందించేందుకు కట్టుబడి ఉందన్నారు.ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అని, ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు రోగులకు మెరుగైన వైద్యం, నమ్మకమైన సేవలు అందించడమే ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వైద్యులు, నర్సులు, సాంకేతిక సిబ్బంది, ఇతర ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తూ రోగుల పట్ల ఆప్యాయత, బాధ్యతతో వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. దేశ నిర్మాణంలో యువత, విద్యావంతులు, వైద్య రంగానికి చెందిన నిపుణులు కీలక పాత్ర పోషించాల్సి ఉందని డేగల ప్రభాకర్ అన్నారు. ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి వైద్య రంగం చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నేడు అవగాహనలో పెయిన్ మేనేజ్‌మెంట్ చికిత్సపై ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 15,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 18సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ వారం పెయిన్ మేనేజ్‌మెంట్ చికిత్సతో అన్ని నొప్పులకు ఉపశమనం అన్న అంశంపై సభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆగస్టు 16 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు పెయిన్ మేనేజ్‌మెంట్ వైద్యులు డాక్టర్ హిమజ మామిడాల ప్రధానవక్తగా పాల్గొంటున్నారు.ఆరోగ్యసభలో డాక్టర్ హిమజ వెన్నునొప్పి,సయాటికా,మెడనొప్పి,భుజంనొప్పి,తలనొప్పి తదితర నొప్పుల నివారణకు పెయిన్ మేనేజ్‌మెంట్ సర్జరీలు లేకుండా అతి తక్కువ మందులతో ఎలా ఉపయోగపడుతుందో వివరంగా తెలియజేస్తారన్నారు.కావున ఆరోగ్యాభిలాషులందరూ ఈ సభకు హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/2001 10:37 Page 1



## కొల్లూరు ఫోర్ ఫ్రంట్ స్కూల్లో ఘనంగా స్వతంత్ర వేడుకలు

**కొల్లూరు, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :** 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన కొల్లూరులోని ఫోర్ ఫ్రంట్ స్కూల్ ఆవరణలో శనివారం స్కూల్ ప్రిన్సిపాల్ అనూష రూబీ అన్నా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆమె




ఎగురవేశారు. వివిధ స్వతంత్ర సమరయోధుల చిన్నారులు వేసిన వేషధారులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనూష రూబీ అన్నా మాట్లాడుతూ స్వతంత్రం కోసం అనేక మంది మహనీయులు పోరాటం చేసి ప్రాణ త్యాగాలు చేసి మనకు స్వతంత్రం తెప్పిచారని ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఆమె అందజేశారు. విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫార్మసీ అధికారిగా కొల్లూరు పిహెచ్‌సి రాణి రత్నప్రభ

**కొల్లూరు, ఆగస్టు 15 (ప్రభాతవార్త) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాపట్లలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కొల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ ఆఫీసర్‌గా పని చేస్తున్న గాదెలవర్తి రాణిరత్నప్రభ జిల్లా స్థాయిలో ఫార్మసీ ఆఫీసర్ విభాగంలో రోగులకు తను చేసిన సేవలు మరియు విధులలో ప్రతిభ కనబర్చిన సేవలకు ప్రశంసా పత్రం (ఉత్తమ ఫార్మసీ ఆఫీసర్)ను జిల్లా మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, బాపట్ల ఎమ్మెల్యే వేగేసిన నరేంద్రవర్మ, మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు అంబేద్కర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఆళ్ళమూడి ప్రభాకరరావు, కొల్లూరు పిహెచ్‌సి సిబ్బంది, బంధు మిత్రులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.



## లక్ష్యంతో విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరాలి

**కొల్లిపర, ఆగస్టు 15, ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి ఆరిమండ బసవకుటుంబరెడ్డి చెప్పారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా కొల్లిపర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు యర్రు బాలకృష్ణ అందజేసిన రూ.50 వేలను అధికారులు, గ్రామపెద్దలు నగదు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా బసవకుటుంబరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమమైన విద్యాబోధన జరుగుతున్నదని తెలిపారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్ముల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ సౌజన్య, ఉపాధ్యాయులు నందివెలుగు ఫణి, భీమవరపు శ్రీనివాసరెడ్డి, వెంట్రావు, గ్రామ పెద్దలు వేణుగోపాలరెడ్డి, కొల్లి శివనాగిరెడ్డి, బొంతు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**కొల్లిపర, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మండలంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలో ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, మండల రెవెన్యూ కార్యాలయం లో తహశీల్దార్ సిద్ధార్ధ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ అవుతు రామిరెడ్డి జూనియర్ కళాశాలలో కళాశాల కార్యదర్శి అవుతు కృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రసాద్, విద్యుత్ సబ్ స్టేషన్‌లో డిప్యూటీ ఇంజనీర్ కె.రాజశేఖర్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, డిప్యూటీ ఎంపిడివో భార్గవ్, పరిపాలనాధికారి కిషోర్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మార్తా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**తెనాలి ఆగస్ట్15(ప్రభాతవార్త):** తెనాలి పట్టణం సుల్తానాబాద్ లోని మార్త గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్తా గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల ఛైర్మన్ యనమల ఈశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమం లో యనమల ఈశ్వర్ మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన దేశం. మువ్వెన్నల జెండా సగర్వంగా రెప రెప లాడుతుంది అంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమే. దేశ ఐక్యత, శాంతి సౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలి. దేశ సమగ్రతకు, సార్వ బౌమత్వానికి ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగకుండా ఒకే తాటిపై ఉండడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్తా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ పి. ఆదిలక్ష్మి, నళిని, మేనేజర్ గిద్యోను, కృపాదనం, కమలాకర్, ఎస్ రాజేష్ తదితరులు పాల్గున్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న సూపర్‌వైజర్ అమృతవాణి

**వేమూరు ఆగస్టు 15 (ప్రభాతవార్త) :** వేమూరు మండలం అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న అమృతవాణి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా శనివారం బాపట్లలో కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. మండల గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో ప్రతిభ కనపరిచినందుకు గాను అమృతవాణికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. అవార్డు అందుకున్న సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఇతర అధికారులు అమృతవాణిని అభినందించారు.



## స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు15, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను నేటి యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకు ని ముందుకు సాగాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకమ్మరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని నెహ్రు నగర్ కాలనీలో శనివారం



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు, 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న వందేమాతర గీతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి హెచ్ఎం ఆవిష్కరించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ..మన ఆత్మగౌరవానికి, ఐక్యతకు మువ్వన్నెల జెండా ప్రతీక అని పేర్కొన్నారు. రాబోయే 20ఏళ్ల శత వసంతాల భారతావని కోసం ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన వికసిత్ భారత్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నిర్దేశించిన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాలనీలో నిర్వహించిన ర్యాలీలో భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ నినాదాలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం, మానవహారం మొదలైన కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా అంశాలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని జాతీయ జెండా లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, సంఘస్తులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, యువత, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు15, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాదెండ్ల అప్పారావు టేబుల్ ఫ్యాన్ ను స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం అప్పారావు మాస్టారుని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రాంగణంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వందేమాతర గీతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో అప్పారావు మాస్టారు మాట్లాడుతూ..అందరికీ నా హృదయపూర్వక 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు మనందరికీ ఎంతో గర్వకారణమైన రోజు. ఎందుకంటే మన దేశం స్వాతంత్రం పొందిన 80ఏళ్ల ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ ఈ జాతీయ పండుగను జరుపుకుంటున్నామని వివరించారు. 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందినా, స్వాతంత్రం మనకు ఒక్కరోజులో లభించలేదని,



ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాలు, జైలు జీవితాలు, ప్రాణత్యాగాల ఫలితంగా మనం ఈ రోజు స్వేచ్ఛా వాయువులను పీలుస్తున్నామని చెప్పారు. బ్రిటిష్ పాలనలో భారతీయులు అనేక అన్యాయాలను ఎదుర్కొన్నారని, ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా 1857లో జరిగిన తిరుగుబాటు భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక కీలక మలుపుగా నిలిచిందని వెల్లడించారు. మంగళ్ పాండే, రాణి లక్ష్మీ మ్రబాయి, బహదూర్ షా జఫర్ వంటి వీరులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు. ఆ తర్వాత స్వాతంత్ర్య ఉద్యమం మరింత బలపడి మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహ మార్గంలో ప్రజలను ఏకంచేశారని పేర్కొన్నారు. 1920లో సహాయ నిరాకరణ ఉద్యమం, 1930లో ఉప్పు సత్యాగ్రహం, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం బ్రిటిష్ పాలనపై ప్రజల తిరుగుబాటును మరింత తీవ్రతరం చేశాయన్నారు. అదే సమయంలో భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ వంటి వీరులు తమదైన మార్గాల్లో దేశ స్వాతంత్రం కోసం పోరాడారని, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి నాయకులు దేశ ఐక్యత కోసం విశేష కృషి చేశారని చెప్పారు. అదే మన స్వాతంత్ర సమరయోధులకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. దేశం మనకు ఏమిచ్చిందని అడగడం కంటే, దేశానికి మనం ఏమి చేయగలమో ఆలోచిద్దామని వెల్లడించారు. మన పాఠశాలలోని విద్యార్థులు ఎండాకాలంలో గాలి లేక ఇబ్బంది పడటం నేను గమనించానని చెప్పారు. విద్యార్థులు ప్రశాంతంగా చదువుకోవడానికి నా వంతు సహాయంగా ఒక కొత్త సీలింగ్ ఫ్యాన్ ను పాఠశాలకు బహుకరించాలని అనుకున్నానని, దీనిని స్వీకరించి అవసరమైన తరగతి గదిలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ఎస్ఎంసి కమిటీ చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎంలో 80వ స్వాతంత్ర్య వేడుకలు

**మంగళగిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సతీష్ కుమార్‌కు జాతీయ జెండా ను ఎగురవేశారు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ), విశ్వవిద్యాలయ భద్రతా సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన కవాతు దేశభక్తి దేశభక్తి స్ఫూర్తిని చాటి చెప్పింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి. సతీష్ కుమార్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశానికి స్వాతంత్రం సాధించేందుకు త్యాగాలు చేసిన మహనీయులకు ఆయన నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి దశాబ్దాల కాలంలో భారత్ సాధించిన ప్రగతిని వివరించారు. భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో దేశ యువతతో పాటు పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు కీలక పాత్ర పోషించాల్సి ఉందని ఆయన అన్నారు. చాలాకాలంగా వినియోగ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశ ప్రతిభ ఇప్పుడు స్వయం సమృద్ధి భారత్ ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తి వైపు వేగంగా మారుతోందని పేర్కొన్నారు .క్వాంటమ్ టెక్నాలజీస్, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలు దేశ అభివృద్ధికి ప్రధాన చోదక శక్తులుగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. దేశ ప్రగతిలో విద్యకు ఎప్పటికీ కీలక స్థానం




ఉంటుందని పేర్కొన్నారు. ఆర్థిక అభివృద్ధిని దేశ లక్ష్యాల్లో అత్యంత కీలకమైన అంశంగా పునరుద్ఘాటిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ప్రధాన ప్రాంగణంలో జరిగిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంతో పాటు ఆట్రియంలో జరిగిన ప్రసంగ కార్యక్రమానికి రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్ కల్లూరి, అన్ని పాఠశాలల డీన్లు, డైరెక్టర్లు, విశ్వవిద్యాలయ నాయకత్వ బృంద సభ్యులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వాయిద్య సంగీత ప్రదర్శన, గాత్ర సంగీత ప్రదర్శన, సోలో శాస్త్రీయ నృత్య ప్రదర్శన, 1940ల కాలానికి చెందిన ఒక మహిళ మరియు నేటి మహిళ మధ్య జరిగే ఊహాత్మక సంభాషణను ప్రతిబింబించే స్కిట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. యోగానృత్య సమ్మేళన ప్రదర్శన, అనంతరం బృంద నృత్యంతో వేడుకలు ఘనంగా ముగిశాయి.

## సీకే విద్యాసంస్థలలో ఘనంగా 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మంగళగిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** మంగళగిరి లో ప్రసిద్ధిగాంచిన సికె హై స్కూల్ పాఠశాలలో మరియు జూనియర్ కళాశాలలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సికె జూనియర్ కాలేజీలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చిరంజీవి జాతీయ పతాక ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అలాగే సీకే గర్ల్స్ హై స్కూల్ వీ.టి.జే.యం డిగ్రీ కళాశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల కమిటీ వారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంజి చిరంజీవి మాట్లాడుతూ.ముందుగా విద్యార్థిని విద్యార్థులందరికీ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రజలందరికీ 80 స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 90 సంవత్సరాలకు పైగా కృషి, ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగ ఫలితమే నేటి స్వతంత్రమని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులందరూ సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ ఒంటివారిని స్ఫూర్తిగా తీసుకొని సమాజ శ్రేయస్సుకై అడుగులు వేయాలని అన్నారు. దేశ భవిష్యత్తును అందంగా ఆహ్లాదకరంగా తెచ్చింది సత్తా అన్న యువత సమాజ శ్రేయస్సై కృషి చేయాలని తెలిపారు. ప్రాణం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి జీవన విధానాన్ని అనుసరించేలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.కే హై స్కూల్ అధ్యక్షులు చింతకింది కనకయ్య, వీటిజెయం డిగ్రీ కళాశాల అధ్యక్షుడు ఇసునూరి చంద్రమోహన్, సీకే గర్ల్స్ హై స్కూల్ అధ్యక్షులు చింతకింది కళ్యాణ్, వీటిజెయం సెక్రెటరీ, కరస్పాండెంట్ దామర్ల వెంకట నరసింహం, మాజీ సెక్రెటరీ కరస్పాండెంట్ గోలి రామ్మోహన్ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు



## షైన్ ఆనంద ఆశ్రమంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తాడేపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని షైన్ ఆనంద ఆశ్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ పొట్టి గిరిజ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం ఇప్పుడు మనం సంతోషంగా జీవిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం సెక్రటరీ అపర్ణ పార్వతి, కోశాధికారి పొట్టి వెంకట కీర్తి, సంఘం సభ్యురాలు ఆత్మకూరు శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన సమాజమే అభివృద్ధి చెందిన భారతదేశానికి బలం

**గుంటూరు విద్య ఆగస్టు 15 ప్రభాతవార్త :** :సుద్దపల్లిడొంకలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్ సి)లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ నఫియా నిషా సయ్యద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నఫియా నిషా సయ్యద్ మాట్లాడుతూ స్వాతంత్రం సాధించి 80 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. ఆరోగ్యవంతమైన పౌరులతోనే బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా, విద్యావంతులుగా ఎదగడం దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరమన్నారు. పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఏఎన్‌యులో వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్15, ప్రభాతవార్త:** ప్రపంచంలో యువత అధికంగా ఉన్న దేశాల్లో భారత్ మొదటిదని ఆ యువత లక్ష్యాలు దేశాభివృద్ధికి చాలా అవసరం అని ఏఎన్‌యు ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు



పేర్కొన్నారు. ఏఎన్‌యులో వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఇక్కడి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో జరిగాయి. ఈ వేడుకలకు వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసి జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈసందర్భంగా దేశంలో ఈ మధ్యకాలంలో జరిగిన రెండు సంఘటనలను ఉదహరించారు. నీట్ పరీక్ష లీక్‌పై కేంద్ర మంత్రి రాజీనామా కోసం ఢిల్లీలో జెన్–జి నిర్వహించిన ఉద్యమం ఒకటికాగా, ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ రాత పరీక్షలో కూడా అవకతవకలు జరిగాయని యువత ఎదురుతిరగడం దేశంలో చర్చకు దారితీశాయన్నారు. దీనిని పరిశీలిస్తే యువత చాలా శక్తివంతంగా రూపాంతరం చెందుతుందన్నారు. అదృష్టమో దురదృష్టమోగానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్‌లు, ఉచిత రవాణా సౌకర్యాలపై దృష్టిసారించినట్లు పేర్కొన్నారు. ఎక్కువ ఓట్లు ఉన్న యువత భవిష్యత్‌పై దృష్టిసారించా లన్నారు. దేశం అభివృద్ధిలో 3వ స్థానంకు చేరుకుంటుందని అందులో భాగంగా భవిష్యత్ అవసరాలపై పరిశోధనలు చేయాలన్నారు. 2047కు వికసిత్ భారత్, ఏపిలో స్వర్ణాంధ్ర సాధనలక్ష్యాలుగా ఉన్నాయన్నారు. అప్పటికి స్వాతంత్ర్యంవచ్చి 100 ఏళ్ళు అవుతుందన్నారు. యువత కలలు కనాలని, వాటిని కార్యరూపంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. దేశంలో చైనా మాదిరిగా ఈవి వాహనాలు, లిథియం బ్యాటరీ, సోలార్ వినియోగం పెరగాలన్నారు. టెక్నాలజీతో డేటా సెంటర్‌లు ఏర్పాటు, ఏఐ టెక్నాలజీ, ఐటి కూడా ఏఐగా రూపాంతరం చెందుతుందన్నారు. తద్వారా యూఎస్ డాలర్ల రూపంలో దేశంలోకి ఆదాయం పెరిగి జిడిపి వృద్ధికి అవకాశం ఉందన్నారు. యువత చేతుల్లో దేశభవిష్యత్ ఉందని ఈ అవకాశాలను అందిపుచ్చుకుని దానిని ముందుకు తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో వర్సిటీ అధికారులు, ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్‌లు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జైన్ హైస్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త :** జైన్ హైస్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాఠశాల




ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమానికి జైన్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వేచ్ఛ లభించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడంతో పాటు, దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని పేర్కొన్న ఆయన, క్రమశిక్షణ, విద్య, నైతిక విలువలు, దేశభక్తితో ముందుకు సాగి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, సేవాభావాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను చదువుతో పాటు వివిధ రంగాల్లో ప్రదర్శించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకోగా, కార్యక్రమం ముగిసే వరకు పాఠశాల ప్రాంగణం సందడిగా కనిపించింది. ఈ కార్యక్రమంలో జైన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి. కనకదుర్గ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.

## సుమేధలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**గుంటూరు విద్య ఆగస్టు 15 ప్రభాతవార్త :** స్థానిక ఎం జి జి ఓ కాలనీ లోని సుమేధ హై స్కూల్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రోటరీ క్లబ్ అఫ్ గుంటూరు సెంటేనియల్ ప్రెసిడెంట్ తొట్టెంపూడి నవీన్ చక్రవర్తి జెండా ఎగురవేసి విద్యార్థులని ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశం కోసం పోరాడిన గొప్ప గొప్ప వీరుల గురించి తెలియచేసారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు, పిల్లలు అందరూ బాగా చదువుకుని అన్ని రంగాలలో రాణించి గొప్ప పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో పిల్లలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఉపాధ్యాయులను, తల్లితండ్రులను ఆకర్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంబాబు, ఉపాధ్యాయులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.



## ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య ఆగస్టు 15 ప్రభాతవార్త :** ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆంధ్ర క్రైస్తవ కళాశాల పూర్వ విద్యార్థి , ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల జోసెఫ్ ఇమ్మానియేల్ హాజరయ్యారు . జాతీయ జెండాను ఆవిష్కరించి జండా వందనం గావించారు

అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిలో యువత యొక్క పాత్ర , యువత ఏ ఏ రంగాలను ఎంచుకోవాలి అనే అంశాలపై దిశ నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు జాబ్ క్యాలెండర్ ద్వారా సుమారుగా 16 వేల పోస్టులను ప్రకటించడం జరిగినది వాటికి విద్యార్థులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరికీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా గాంధీ యొక్క సేవలు అబ్దుల్ కలాం యొక్క నిబద్ధత గురించి తెలియ చేశారు. ముగ్గురు ముఖ్యమంత్రులను అందించిన ఘన చరిత్ర గలిగిన కళాశాలలో నేను విద్యార్థిగా ఉండి ఇంత అభివృద్ధి చెందటలో కీలక పాత్ర పోషించిన అధ్యాపకులకు మద్దిరాల జోసఫ్ ఇమ్మానియేల్ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొమ్మాలపాటి మోసెస్ మాట్లాడుతూ దేశము యొక్క అభివృద్ధి యువత చేతుల్లోనే ఉన్నదనీ, దానికి అనుగుణంగా యువత ముందుకు వెళ్లాలి అని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి ఏ శాలిని ,డాక్టర్ జిపి ప్రీతం ప్రకాష్, డాక్టర్ కనపాల జోసెఫ్ ,ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ పిఎం వినయతేజ, సెలబ్రేషన్స్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ ఎం రత్నరాజు, పీజీ కోర్సెస్ డీన్ డాక్టర్ ఎంఎస్ శ్రీధర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్సీసీ విద్యార్థుల వందన స్వీకరణ ను ముఖ్యఅతిథి మద్దిరాల జోసెఫ్ ఇమ్మానియేల్ స్వీకరించారు. ప్రోగ్రాం నందు విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

## ప్రముఖులకు కళాశ్రీ జాతీయ పురస్కారాలు

**గుంటూరు కల్చరల్,ఆగస్టు 15,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కళాంజలి క్రియేషన్స్, శ్రీటివి సంయుక్త నిర్వహణలో కళాంజలి నాటకోత్సవం, కళాశ్రీ జాతీయ పురస్కారాల సభ శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సంస్థ నిర్వాహకులు రంగస్థల, సినీనటుడు, రచయిత డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. అతిథులుగా రాష్ట్ర బిజెపి ప్రొటోకాల్ ఇన్‌చార్జి పాతూరి నాగభూషణం, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఉత్తర అమెరికా కోమటి జయరామ్, త్రిపురనేని సాహితీ సమితి అధ్యక్షులు ఆలోకం పెద్దబ్బాయి, టివి నటుడు నిర్మాత డాక్టర్ అప్పారావు, ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య తదితరులు పాల్గొని గుంటుపల్లి సుబ్బారావు (నాటకరంగం), బైరపనేని పోతురాజు (సాహిత్య, అవధాన రంగం), డాక్టర్ వి.కమల (వైద్య రంగం), ముప్పా అంకమ్మరావు (సినీ రంగం) లను కళాశ్రీ జాతీయ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభానంతరం ప్రదర్శించిన సత్య హరిశ్చంద్ర పద్య నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో హరిశ్చంద్రునిగా డాక్టర్ లక్ష్మీనారాయణ చంద్రమతిగా లక్ష్మీశ్రీ నక్షత్రులుగా జి.వేంకటేశ్వర్లు కాలకౌశికుడు, వీరబాహునిగా తక్కెళ్ళపాడు మీరావలి లోహితాస్యునిగా బాబు నటించారు. హార్మోనియం పై ఎన్.సిద్దయ్య, డోలక్ పై ఎం.శ్రీనివాసరావు, క్లారినెట్ పై రంగ లు వాయిద్య సహకారం అందించారు.





# బాపట్ల జిల్లా వార్త





## మిన్నంటిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

-ఘనంగా ప్రగతి శకటాలు, ఆకట్టుకున్న ప్రదర్శనా స్టాల్స్

-కనులవిందు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు

-లబ్ధిదారులకు రూ. 524 కోట్లకు పైగా చెక్కుల అందజేత

- పతాకావిష్కరణ చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల, ఆగస్టు15, ప్రభాతవార్త. ప్రతినిధి:**

పట్టణంలోని స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిని కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించిన శకటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా వ్యవసాయ, విద్యుత్, వైద్యఆరోగ్య, విద్యాశాఖ ,పంచాయతీ రాజ్, మహిళాశిశు సంక్షేమ, విపత్తు స్పందన, అగ్నిమాపక, నీటి యాజమాన్య సంస్థ, మెప్మా, సెర్ప్‌లతో పాటు బాపట్ల, చీరాల, రేపల్లె పురపాలక వర్గాలు సంయుక్తంగా శకటాలను ప్రదర్శించాయి.






**శకటాల పోటీ విజేతలు : ప్రథమ బహుమతి: విద్యాశాఖ,** ద్వితీయ బహుమతి: వ్యవసాయ. ఉద్యానవన శాఖ. తృతీయ బహుమతి: విద్యుత్ శాఖ శకటాలు సాధించాయి.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రభుత్వ స్టాల్స్:**

వివిధ ప్రభుత్వ శాఖలు తమ ఉత్పత్తులు, సేవలను వివరిస్తూ ప్రదర్శించిన స్టాల్స్ సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వ్యవసాయం, మత్స్య, జలవనరులు, పరిశ్రమలు, సర్వేల్యాండ్ రికార్డ్స్, పోలీస్ శాఖలతో




పాటు పలు శాఖలు సంయుక్తంగా స్టాల్స్ ఏర్పాటు చేశాయి.

**స్టాల్స్ ప్రదర్శనలో విజేతలు:**

**మొదటి బహుమతి:** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ. **రెండవ బహుమతి:** మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, **మూడవ బహుమతి:** పోలీస్ శాఖ.

**కనులవిందుగా సాంస్కృతిక కార్యక్రమాలు**

వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు ప్రదర్శించిన నృత్య రూపాకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మైమరిపించాయి. **ప్రథమ స్థానం:** బాపట్ల, బాలికల సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థినులు. **ద్వితీయ స్థానం:** నరసాయపాలెం డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు, **తృతీయ స్థానం:** భట్టిప్రోలు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినులు

**భారీ స్థాయిలో సంక్షేమ ఫలాలు – చెక్కుల పంపిణీ**

ఈ వేడుకల సందర్భంగా డి.ఆర్.డి.ఎ ఆధ్వర్యంలో భారీ ఆర్థిక సాయాన్ని అందించారు. ఓడ్ క్రాస్ సొసైటీకి: రూ. 2 లక్షల విరాళంబ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి ద్వారా: 33,250 మంది మహిళలకు రూ. 478.32 కోట్లు

ఉన్నతి పథకం ద్వారా: 323 మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 46.13 కోట్లుఈ చెక్కులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి, బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు, బుడాచైర్మన్ సెలగల రాజశేఖర్ బాబు, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి లవన్న, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపట్లలో అంగ రంగ వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బాపట్ల, ఆగస్టు15, ప్రభాతవార్త. ప్రతినిధి:

ఎందరో మహానుభావుల అసమాన త్యాగాలు, వీరోచిత పోరాటాల ఫలితమే మనకు లభించిన స్వాతంత్ర్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. జిల్లా కేంద్రమైన బాపట్లలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, పండుగ



వాతావరణంలో ఘనంగా జరిగాయి. సుందరంగా తీర్చిదిద్దిన పోలీస్ కవాతు మైదానంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. జాతీయ పతాకాలను చేతుల్లో పట్టుకుని చిన్నారులు చేసిన కేరింతలు, ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో ప్రాంగణమంతా అంబరాన్ని తాకింది.

**పతాకావిష్కరణ:**

**గౌరవ వందనం**

ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసుల కవాతు ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పుష్పాలతో సుందరంగా అలంకరించిన ప్రత్యేక వాహనంలో మంత్రి గొట్టిపాటితో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. జిల్లా ఎస్పీఉమామహేశ్వర్‌లు ప్రాంగణమంతా పర్యటించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం వేగవంతంగా అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, చేపడుతున్న ప్రాధాన్య అభివృద్ధి కార్యక్రమాలను ఆయన సమగ్రంగా వివరించారు.

**త్యాగధనుల కుటుంబాలకు ఘన సత్కారం:**

స్వాతంత్ర్య ఉద్యమంలో, దేశ రక్షణలో ప్రాణాలర్పించిన యోధుల వారసులను ప్రభుత్వం తరఫున వేదికపైకి ఆహ్వానించి మంత్రి గొట్టిపాటి రవికుమార్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వీరుల కుటుంబాలు:



దేశం కోసం వీరమరణం పొందిన జస్వంత్ రెడ్డి తల్లిదండ్రులు మరుబోలు శ్రీనివాసులురెడ్డి, వెంకటేశ్వరమ్మలను, అమరుడైన యారం అంకయ్య భార్య యారం అన్నమ్మను, అమరవీరుల కుటుంబ సభ్యురాలు పురమ మంగమ్మను మంత్రి ఆత్మీయంగా సత్కరించారు.

**పింగళి వెంకయ్య వారసులకు గౌరవం:**

మన జాతీయ పతాక రూప శిల్పి పింగళి వెంకయ్య వారసురాలు ఎం. రమాదేవిని వేదికపై ప్రత్యేకంగా సన్మానించారు. ప్రత్యేక ఆకర్షణగా శకటాలు.. ప్రదర్శనలు

జిల్లా ప్రగతిని, ప్రభుత్వ శాఖల పనితీరును చాటిచెబుతూ ఆయా శాఖల జిల్లా అధికారులు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

**సాంస్కృతిక వెలుగులు:**

విద్యార్థినీ విద్యార్థులు మదినిండా జాతీయ భావాన్ని నింపుకుని చేసిన దేశభక్తి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సాహస ప్రదర్శనలు: విపత్కర పరిస్థితులలో (అగ్నిప్రమాదాలు, వరదలు) ప్రాణాలను ఎలా రక్షించుకోవాలో అగ్నిమాపక శాఖ నిర్వహించిన అవగాహన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే పోలీస్ జాగిలాలు సంక్లిష్టమైన నేర దర్యాప్తులను ఛేదించే తీరును ప్రదర్శించి ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ వేడుకల్లో ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, అదనపు ఎస్పీ ఎల్. సుధాకర్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రముఖులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంతో మంది ప్రాణత్యాగాలు,పోరాటాల ఫలితమే స్వాతంత్రం

**బాపట్ల, ఆగస్టు15, ప్రభాతవార్త. ప్రతినిధి:** : భారతదేశం స్వాతంత్రం పొందుటలో ఎంతోమంది ప్రాణ త్యాగాలు, పోరాటాలు చేశారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా శనివారం స్థానిక కలెక్టరేట్లో మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి, వందేమాతర గీతంఅనంతరం జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఎగురవేశారు. త్రివర్ణ పతాకానికి ఆయన సెల్యూట్ చేసిన తదుపరి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రంవచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన ఇది ఒక కొత్తదనంతో ఒక పెళ్లి కూతుర్ని ముస్తాబు చేసినట్లుగా, బాపట్ల జిల్లాలోప్రతివీధిలోఇంటిదగ్గరఈ ముస్తాబు కనబడుతుందన్నారు. ఇంత స్వేచ్ఛగల భారతదేశంలో పౌరుడిగా పుట్టడం ఎన్నో జన్మల పుణ్యంగా భావిస్తానని ఆయన అన్నారు. పర్యాటకంగా ఇతర దేశాలకు ఎటు వైపు వెళ్లిన అశాంతి, యుద్ధం, అభద్రత ఉందని ఆయన అన్నారు. భారతదేశంలో పర్యాటకం పెరిగిందని, ఏనాటికైనాఎలాంటి ఇబ్బందులు వచ్చినా భద్రత గల దేశం భారతదేశం అని చెప్పడం ఎంతో గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ దేశంలో పని చేయడం భగవంతుడిచ్చిన వరంగా ఆయన భావిస్తున్నానని చెప్పారు. జిల్లాను ౹౹అభివృద్ధి బాటలో ముందుకు తీసుకువెళ్లటలో తోడ్పాటుగా ఉన్న సిబ్బంది అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళుటలో అందరు ఉద్యోగుల భాగస్వామ్యం ఉందన్నారు. ఉద్యోగులందరూ సంతోషంగా ఉండి జిల్లాను అభివృద్ధిలో ఇంకా ముందుకు తీసుకువెళ్లాలన్నారు. మన కలల నుండి స్వాతంత్రం కావాలన్నారు.



మనం కన్న కలలను సాధించుటలో చిత్తశుద్ధితో, దేశభక్తిని చాటుతూ, దేశ సేవ చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట మాట్లాడుతూ, భారత ప్రధాని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను తీసుకువచ్చినట్లు ఆమె చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యాల చేరువుకు 21 సంవత్సరాలు మాత్రమే ఉందన్నారు. మనమందరం నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లవన్న మాట్లాడుతూ, స్వాతంత్యం ఎంతోమంది బలిదానాలు, త్యాగాల నడుమ స్వాతంత్రం పొందినట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహావీరులకు ఆయన నివాళులు తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడానికి అందరూ కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జునరావు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రేపల్లె, ఆగస్టు 15, ప్రభావార్త:** రేపల్లె ప్రాంతంలో శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో బి. శ్రీదేవి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపివో ఎం. సుచిత్ర, తహశీలా ్దర్ కార్యాలయంలో తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, విద్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. మహాత్ముల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వ్యాపార దురకాణాలు, నివాసాల ఎదుట జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. రేపల్లె పట్టణంలోని అంబేద్కర్ భవన్ ఎదుట డివైడర్ మధ్యలో రేపల్లె మండల పారా లీగల్ వాలంటీర్లు రాచాబత్తుని శ్రీనివాసరావు, వాగోలు బాబూరావు, సామాజిక కార్యకర్త దేవిశెట్టి రమేష్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. రేపల్లె రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో



రామకృష్ణ విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో అధ్యక్షుడు జి. ఎస్. శ్రీనివాసరావు, టిఎస్ రామకృష్ణ, ఎంఎం సక్సేనా, మల్లెల రామచంద్రరావు, సుబ్రహ్మణ్యం ,సాయిబాబు, నాగలీల, రామచంద్రరావు, జి. పాపారావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నగరం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఎందరో మహనీయులు త్యాగ ఫలితమే స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడానికి కారణమని ఎస్ వి ఆర్ ఎం కళాశాల



సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు. శనివారం ఎస్ వి ఆర్ ఎం కళాశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువత దేశ భవిష్యత్తుకు పునాదని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతూ క్రమశిక్షణ, నిజాయితీ ,దేశభక్తి ,సేవాభావం అలవర్చుకోవాలని తెలిపారు. దేశ అభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత కాదని ప్రతి పౌరుడు బాధ్యత అని తెలియజేశారు. దేశ ప్రగతిలో యువత చురుకైన పాత్ర పోషించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ దేశభక్తి పెంపొందించుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు ప్రతి రంగంలోనూ ముందుండి దేశం గర్వించదగ్గ పౌరులుగా తయారవ్వాలి అన్నారు. అనంతరం ఎన్ సీసీ విద్యార్థులు పెరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతంత్రం మన పూర్వీకుల త్యాగం దాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరి కర్తవ్యం అనే సందేశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. శ్రీనివాసరావు, డిజి నాయుడు రెడ్డి, కళాశాల సూపరింటెండెంట్ అమరేష్ రెడ్డి, ఆర్. ప్రసన్న బాబు, లెఫ్టినెంట్ వి .సాంబమూర్తి, సూపర్వైజర్ వెలగపూడి సుబ్రహ్మణ్యం, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ సీసీ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అహింసామార్గంలో యువతను ముందుకు నడిపిన జాతిపితను ఆదర్శంగా తీసుకోవాలి

**నిజాంపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త :** దేశ స్వాతంత్ర్యం సాధించేందుకు ప్రజలను ఆహింసా మార్గంలో ముందుకు నడిపిన జాతిపిత మహాత్మాగాంధీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మోపిదేవి హరనాథ్ అన్నారు. 80స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పరిషత్



ఉన్నతపాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పెడత్రోవ పట్టరాదన్నారు. ఆవేశాలకులోనుకారాదన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో మహానుభావులను స్మరించుకోవాలన్నారు. స్వాతంత్ర్యం ఎంత కష్టపడితే వచ్చిందో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. కుల, మత, వర్గాలకు, ప్రాంతాలకు అతీతంగా ఆనాడు స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాలలో ప్రజలు చురుగ్గా పాల్గొన్నారన్నారు. ఎంతోమంది తమ ఆస్థులను సైత ం స్వాతంత్ర్య పోరాటంలో పోగొట్టుకున్నారన్నారు. మహిళలు స్వాతంత్ర్య పోరాటం కోసం ఎంతో అపురూపంగా ధరించే నగలను సైతం త్యాగం చేశారన్నారు.

**మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ...**

మండలంలోని ప్రజలు స్వాతంత్ర్య దినోత ్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజలు మువ్వన్నెల జెండాలను చేతపట్టుకుని, వాహనాలకు కట్టి, తమ దేశ భక్తిని చాటుకునా ్నరు. తహశీల్దార్, మండల పరిషత్, మండల విద్యాశాఖ కార్యాలయాల్లో, నిజాంపట ్నంపోలీస్‌స్టేషన్‌లో, అడవులదీవి పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రాజశేఖర్, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండలంలోని మాజీ సైనికుల కార్యాలయంలో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో, జూనియర్, ఐటిఐ కళాశాలల్లో, బిసి, ఎస్‌సి గురుకుల పాఠశాలల్లో, కొత్తపాలెం బిసి బాలికల గురుకు పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, పోర్టు కార్యాలయంలో, కోస్ట్‌గార్డ్ కార్యాలయంలో, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

## క్యారమ్స్ విజేతలకు నగదు బహుమతి

**రేపల్లె, ఆగస్టు 15, ప్రభాతవార్త:** రేపల్లె అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సింగిల్స్, డబుల్స్ విభాగంలో క్యారమ్స్ పోటీలు జరిగాయి. సింగిల్స్ విభాగంలో 13



జట్లు, డబుల్స్ విభాగంలో 8 జట్లు పోటీపడ్డాయి. సింగిల్స్‌లో ఆళ్ళ సూరిబాబు విన్నర్‌గా, కొమ్మూరి వీరబ్రహ్మేంద్ర స్వామి రన్నర్‌గా విజయం సాధించారు. డబుల్స్ విభాగంలో ఆళ్ళ సూరిబాబు, గరిగిపాటి వెంకట గిరిధర్ టీం విన్నర్‌గా, యెండూరు చంద్రశేఖర్, కొండపల్లి శివగంగాధర్ రావు టీం రన్నర్స్‌గా గెలుపొందారు. శనివారం జరిగిన కార్యక్రమంలో విన్నర్‌కు రూ.5 వేలు, రన్నర్‌కు రూ.3 వేలు వంతున నగదు బహుమతులను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి. దేవిసాయి శ్రీవాణి అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## మహాత్ముల సేవలు చిరస్మరణీయం : మోపిదేవి


రేపల్లె, ఆగస్టు 15, ప్రభాతవార్త:స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోస్, నెహ్రూ వంటి మహనీయుల సేవలు చిరస్మరణీయమని రేపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రముఖ వ్యాపారవేత్త మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆగస్టు 15 సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



స్వాతంత్ర్యం రాకముందు బ్రిటీష్ కాలంలో ఏవిధంగా బానిసలుగా ఉన్నామో స్వాతంత్ర్యం వచ్చాక కూడా పాలకుల విధి విధానాల వలన బానిసత్వ పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హక్కుల కోసం ప్రజలు పోరాడుతుంటే పాలకులు సంకెళ్ళు వేయిస్తూ బ్రిటీష్ పాలనను గుర్తు చేస్తున్నారని ఆయన విమర్శించారు. భవిష్యత్‌లో హక్కుల సాధనకు పోరాటాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మోపిదేవి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగానికి నేటి పాలకులు విలువలేకుండా చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. రేపల్లె నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం కోసం పాటుపడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని శ్రీ రాఘవ విద్యానిలయంలో జరిగిన సా ్వతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని చెప్పారు. మహాత్ముల ఆశయాలను ఆదర్శవంతంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బేతపూడి కోటేశ్వరరావు, కంచర్ల సజ్జనరావు, వైకాపా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపిడిఓగా నాగలక్ష్మీ

**నిజాంపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త :** మండలంలో ఎంపిడిఓగా పనిచేస్తూ ఉత్తమ సేవలందించినందుకుగాను మండల ఎంపిడిఓ నాగలక్ష్మీ జిల్లాలో ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. శనివారం జిల్లా కేంద్రమైన బాపట్లలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులమీదుగా



ప్రశంసాపత్రం, అవార్డును అందుకున్నారు. మండలంలోని ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎంపిడిఓ నాగలక్ష్మీని అభినందించారు.

## బాపనపల్లికి ఘన సత్కారం

**పొన్నూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:** జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావుకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘన సత్కారం జరిగింది. ఈ సందర్భంగా బాపనపల్లి చేసిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. బాపనపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా, అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి కన్వీనర్‌గా,



శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి చైర్మన్‌గా అందించిన సేవలు అమూల్యమన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేసిన ఘనత బాపనపల్లికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా బాపనపల్లిని దుశ్శాలువాతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవ్వారు వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ, తులసీరాణి, సత్యనారాయణ, రామకృష్ణ, మురళీ తదితరులున్నారు.

# ప్రధాని చెప్పిన 'సప్తధార'లు ఇవీ..

## ఏడు లక్ష్యాలతో దేశ అభివృద్ధికి వడివడిగా అడుగులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** సప్తధార శక్తి సామర్థ్యాలతో దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తామన్న ప్రధానిమోడీ భారతావనికి నూతన వేగం అందిస్తామని, సరికొత్త లక్ష్యాలను సాధించి, వాటిని అధిగమించేలా శక్తివంతం చేస్తామన్నారు. యువతలో ఉన్న అపార సామర్థ్యాలను దేశ నిర్మాణం కోసం పూర్తిగా వినియోగిస్తామన్నారు. యువత ప్రతిభ, ఉత్సాహం, శక్తిని ఏకం చేసి బలమైన, మరింత అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే దిశగా మళ్లిస్తామని మోడీ ప్రకటించారు. తయారీ రంగం, రైతాంగం, సాంకేతికత, గతి శక్తి, రక్ష శక్తి, గ్రీన్ ఎనర్జీ, సాఫ్ట్ పవర్ అనే ఏడు ధారల సాయంతో దేశాన్ని స్వయం సమృద్ధం చేస్తామన్నారు. దేశ ప్రగతికి తయారీ రంగాన్ని భారత భవిష్యత్తుకు గ్రోత్ ఇంజిన్‌గా అభివర్ణించిన ప్రధాని మోడీ తయారీ రంగానికి ఊతమివ్వాలని పిలుపునిచ్చారు. మనకు విడి భాగాలతోపాటు పూర్తి స్థాయి ఉత్పత్తులు కూడా కావాలన్న ప్రధాని ప్రపంచ సప్లయ్ చైన్‌లో భారత్ కేంద్ర బిందువుగా మారాలని పిలుపునిచ్చారు. సప్తధారలో రెండో ధారగా వ్యవసాయం, ఆహార శుద్ధి రంగాన్ని ప్రధాని మోడీ అభివర్ణించారు. ఈ దిశలో మనం ముందుకెళ్లాలన్న ప్రధాని ఇప్పుడు ప్రపంచ మార్కెట్లు మన రైతులకు తెరిచి ఉన్నాయన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల అతిపెద్ద మార్కెట్లు సైతం మనకు అందుబాటులోకి వస్తున్నాయని మనం వాటిని చేరుకోవాలన్నారు. పొలం నుంచి ఎగుమతి మార్కెట్‌కు మన ఉత్పత్తులను మళ్లించాలన్నారు. మన సంప్రదాయ ఆహారం, మిల్లెట్స్, సుంగధ ద్రవ్యాలు, పండ్లు, కూరగాయలు అంతర్జాతీయ బ్రాండ్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. మూడో సప్తధారగా టెక్నాలజీ, ఆవిష్కరణలు అని పేర్కొన్న మోడీ డేటా సెంటర్లు, రోబోటిక్స్, సరికొత్త టెక్నాలజీల యుగం నడుస్తోందన్నారు. ఈ టెక్నాలజీల హబ్‌గా భారత్ మారాలని పిలుపునిచ్చారు. యుపిఐని ప్రవేశపెట్టడం ద్వారా మన సామర్థం ఏంటో మనకు తెలిసిందన్నారు. మేడిన్ ఇండియా 6జీ దేశమంతటా చేరాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. యుపిఐ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాతోపాటు నెక్స్ట్ జనరేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీలో మనం మరో పెద్ద అడుగు వేయాలన్నారు. దేశవ్యాప్తంగా వేగవంతమైన కనెక్టవిటీని పెంపొందించాలన్న ప్రధాని వ్యాపార రంగానికి ఊతం ఇవ్వడం కోసం కొత్త రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. సప్తధారల్లో రక్షణ కూడా భాగమన్న ప్రధాని రక్షణ ఉత్పత్తుల తయారీ, రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించాలన్నారు. డ్రోన్ టెక్నాలజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన ప్రధాని డ్రోన్లు, కౌంటర్ డ్రోన్ టెక్నాలజీ భారత్ మరింత పెట్టుబడులు పెడుతుందన్నారు. గ్రీన్ ఎనర్జీని ఆరో ధారగా పేర్కొన్న ప్రధాని దేశంలో కాలుష్యం తగ్గించడం కోసం గ్రీన్ టెక్నాలజీ రంగంలో పెద్ద ఆవిష్కరణలకు పిలుపు నిచ్చారు. భారత సాఫ్ట్ పవర్‌ను ఏడో ధారగా ప్రకటించిన ప్రధాని యోగా, చేతివృత్తులు, సినిమా, యానిమేషన్, గేమింగ్, డిజిటల్ కంటెంట్, సృజనాత్మక రంగాన్ని సాఫ్ట్ పవర్‌కు ఉదాహరణగా పేర్కొన్నారు. పెద్ద స్థాయిలో అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే సామర్థం భారత్‌కు ఉందన్న ప్రధాని దేశంలో అనేక జాతీయ పార్కులు, మ్యూజిక్ కన్సెర్ట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ, ఇతర ఆకర్షణీయ ప్రదేశాలు ఉన్నాయన్నారు.

## దిమాగీ నక్సల్స్‌తో జాగ్రత్త...

### యువతకు ప్రధాని మోడీ హెచ్చరిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోడీజాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ దిమాగీ నక్సల్స్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో ఆయుధాలు పట్టిన నక్సలిజాన్ని విజయవంతంగా నిర్మూలించామని, సాయుధ నక్సల్స్ కనుమరుగైనా దిమాగీ నక్సల్స్ మిగిలి ఉన్నారని ప్రధాని అన్నారు. దిమాగీ నక్సల్స్ ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని, సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ప్రధాని మోడీ తెలిపారు. మనం వారిని గుర్తించి ఏకాకిని చేయాలని మోడీ సూచించారు.

3,500 మందికి పైగా భద్రతా సిబ్బంది నక్సలిజం పోరాటంలో అమరులయ్యారని, ఇది యుద్ధాల్లో ప్రాణాలు కోల్పోయిన వారికంటే ఎక్కువని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోడీ పిలుపునిచ్చారు. నేను అందరినీ ఒక సాయం చేయాలని అడుగుతున్నాను. జనగణన విషయంలో ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో మీరు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి.

దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోడీ పేర్కొన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోడీ యువతకు తీపి కబురు చెప్పారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సదుపాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. గడిచిన కొన్నేళ్లలో దేశంలో 650కి పైగా కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జాతీయ విద్యా విధానం ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాలు కూడా భారత్‌లోకి వస్తున్నాయని, మన యువత స్వదేశంలోనే విదేశీ డిగ్రీలు పొందే అవకాశం లభించిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## పోటీ పరీక్షార్థులకు ఆన్‌లైన్ ఉచిత కోచింగ్

### జనగణనలో అందరూ భాగస్వాములు కావాలి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వేదికగా ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ యువతకు కీలక ప్రకటన చేశారు. దేశంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రకటించారు. కోచింగ్ సెంటర్లకు వెళ్లేందుకు మధ్యతరగతి, పేద కుటుంబాలు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్న ప్రధాని మోడీ వారిపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు పోటీ పరీక్షల కోచింగ్ కోసం కుటుంబాలు రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆ భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. చదువుల కోసం యువత వారి కుటుంబాలకు దూరంగా వెళ్లాల్సిన పరిస్థితి కూడా తగ్గాలని అభిప్రాయపడ్డారు. దేశంలో ఇప్పటికే ఉన్న డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకుని ఫ్రీ ఆన్‌లైన్ కోచింగ్ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, విద్యావేత్తల సేవలను ఈ ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ కోసం ఉపయోగించుకో నున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు నాణ్యమైన విద్యా వనరులను అందుబాటులోకి తీసుకురావడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశంగా ఆయన ప్రసంగంలో వివరించారు. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో యువత చురుకుగా భాగస్వాములు కావాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు.

## సిజెపి చీఫ్ ఇన్‌స్టాకు అంతరాయం.. ఎగసిన దుమారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** కాక్రోచ్ జనతా పార్టీకి చెందిన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ శనివారం కొద్దిసేపు నిలిచిపోయింది. ఈ విషయాన్ని సిజెపి ఫౌండర్ అభిజీత్ దీప్కే తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా వెల్లడించారు. సిజెపి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నిలిపివేయడాన్ని పిరికిపంద చర్యగా అభిజీత్ దీప్కే వర్ణించారు. అయితే, కొంతసేపటి తర్వాత అకౌంట్ తిరిగి ప్రారంభమైంది. ఈ అంశంపై దీప్కే స్పందించారు. సిజెపి అకౌంట్ నిలిచిపోవడానికి సంబంధించిన స్క్రీన్ షాట్లను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. ఆయనతోపాటు సిజెపి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం 6.16 గంటలకు సిజెపి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నిలిచిపోయింది. దీనిపై ఫిర్యాదు చేయడంతో 6.45 గంటలకు ఖాతా తిరిగి పునరుద్ధరించారు. భారత స్వాతంత్ర్య దినం రోజున తమ గొంతు నొక్కే ప్రయత్నం జరిగిందని, ఇలాంటి చర్యలకు తాము భయపడబోమని దీప్కే ప్రకటించారు. ఇది పిరికపందలు చేసిన చర్యగా అభివర్ణించారు.

## మహిళను హత్యచేసి వన్యమృగాలకు ఆహారం

### ఏడువేల కిలోమీటర్లు ఛేదించి అరెస్టుచేసిన పోలీసులు


**జైపూర్, ఆగస్టు 15:** రాజస్థాన్‌లో షాబాజ్ అనే వ్యక్తి ముస్కాన్ అనే మహిళను హత్య చేసి ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు ఆమె మృతదేహాన్ని అడవి మృగాలకు ఆహారంగా వేశాడు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగాఉన్న షాబాజ్ ఖాన్‌ను రాజస్థాన్ పోలీసులు సుమారు ఏడు వేల కిలోమీటర్లు వెంబడించి బీహార్‌లో అరెస్ట్ చేశారు. జూన్ 22న ముస్కాన్ దారుణహత్యకు గురైంది. షాబాజ్ ఖాన్,అతని సహచరుడుకలిసి ముస్కాన్‌ను రాంపుర కొండప్రాంతంలో హత్య చేశారు. అక్కడ ఆమె తలపై రాళ్లతో కొట్టి చంపారు. అనంతరం మృతదేహాన్ని క్రూర మృగాలు తినివేస్తే ఆనవాళ్లు కూడా మిగలవనే దురాలోచనతో సమీపంలోని ఒక జంతువుల గుహవద్ద పడేశారు. అయితే మృతదేహం పూర్తిగాధ్వంసం కాకముందే పోలీసులుదానిని స్వాధీనంచేసుకున్నారు. అప్పటికే మిస్సింగ్‌కేసు పెట్టిన కుటుంబసభ్యులు అది ముస్కాన్ మృతదేహంగా నిర్ధారించారు.

## ఎర్రకోటవద్ద వందేమాతరం ఆలాపన చరిత్రాత్మకం



**న్యూఢిల్లీ, ఆగస్టు 11:** చరిత్రాత్మక ఘటన చోటుచేసుకున్నది. వందేమాతరం గేయాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారంపూర్తి స్థాయిలో ఆ గీతాన్ని పాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ గేయాన్ని పాడడం ఇదే మొదటిసారి. వందేమాతరం గీతాన్ని రాసి 150 యేళ్లు పూర్తి అవుతోంది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం కీలక పాత్ర పోషించింది. దేశ ప్రజల్లో ఆ పాట జాగృతి నింపింది. ప్రధాని మోడీ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత ఎర్రకోటపై వందేమాతర గీతం ప్రతిధ్వనించింది. తొలుత 21 గన్ సెల్యూట్ చేశారు. 1721 ఫీల్డ్ బ్యాటరీ సెర్మోనియల్ గ్రూపు ఈ సెల్యూట్ నిర్వహించారు. 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్ వాడారు. ఆర్మీ బ్యాండ్ ద్వారా వందేమాతరాన్ని ఆలపించారు. ఎర్రకోట వేదికపై రెండు ఎంఐ17 హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. ఓ హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని మోసుకెళ్లింది. మరో హెలికాప్టర్ వందేమాతరం గీతం రాసిన జెండాను తీసుకెళ్లింది. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటిసారి వందేమాతరం గీతాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు.

## మోడీ హగ్ సెటైర్లకు బిజెపి కౌంటర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని విమర్శించే క్రమంలో, ప్రధాని నరేంద్రమోడీ విదేశాధినేతల్ని ఆలింగనం చేసుకోవడంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విదేశీ నేతల్ని కౌగిలించుకోవడం ఎలాంటి విదేశాంగ విధానం అని ప్రశ్నించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌ను కౌగిలించుకుని, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనిని ప్రస్తావిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల వ్యవహారం తిరిగి కాంగ్రెస్‌కే ఎదురుదెబ్బగా మారింది. బిజెపి నేతలు ఇందిరాగాంధీ గతంలో విదేశీ నేతల్ని ఆలింగనం చేసుకున్న ఫోటోలను షేర్ చేస్తున్నారు. తాజాగా బిజెపి ఎంపీ నిషికాంత్ దూబే తన ఎక్స్ అకౌంట్లో నెహ్రూకు సంబంధించిన పలు పాత ఫోటోలను పోస్ట్‌చేశారు. నా లైబ్రరీలోని నెహ్రూగాంధీ కుటుంబానికి సంబంధించిన ఓ పుస్తకంలోని కొన్ని అయితే, దూబే వీటిని నెహ్రూ కిస్ ఫోటోలని నేరుగా పేర్కొననప్పటికీ, నెహ్రూ మహిళలతో సన్నిహితంగా ఉన్నట్లు చూపించే ఉద్దేశంతోనే వాటిని పోస్ట్ చేసినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దీనిపై కాంగ్రెస్ ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ స్పందిస్తూ నెహ్రూ ఫోటోలు అసలు సందర్భం నుంచి విడదీసి తప్పుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక ఫోటోలో నెహ్రూ సోదరి విజయలక్ష్మి పండిట్ ఆయన చెంపపై ముద్దు పెడుతున్నారని, మరో ఫోటోలో ఆయన మేనకోడలు నయనతార సహగల్ ఉన్నారని ఆమె వివరించారు. 1962 మార్చిలో తీసిన మరో ఫోటోలో హోలీ సందర్భంగా జాక్వెలిన్ కెన్నెడీకి నెహ్రూ రంగులు పూస్తున్నట్లు ఉందని సుప్రియా శ్రీనేత్ తెలిపారు. క్రియేటివ్ కాంగ్రెస్ కార్య క్రమంలో రాహుల్ గాంధీ, సందీప్ దీక్షిత్‌లు ఆలింగనం చేసుకుని ప్రధాని మోడీపై వ్యంగ్యంగా స్పందించారు.

ఈ సమయంలోనే సందీప్ దీక్షిత్, రాహుల్ గాంధీతో నన్ను మెలోనీ అనుకోలేదుగా? అని ప్రశ్నించగా, రాహుల్‌గాంధీ నేను ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదని బదులిచ్చారు. దీని తర్వాత బిజెపి ఇందిరా గాంధీఫిడెల్ కాస్ట్రో, ఇందిరా గాంధీయాసర్ అరాఫత్ ఫోటోలను కూడా షేర్ చేసింది. నెహ్రూ తన సోదరి విజయలక్ష్మి పండిట్, మేనకోడలు నయనతార సహగల్, అమెరికా మాజీ ప్రథమ మహిళ జాక్వెలిన్ కెన్నెడీతో ఉన్న చిత్రాలు ఉన్నాయి.

## ప్రధానిమోడీ ఐర్లాండ్ పతాకం ధరించారంటూ కాంగ్రెస్ సెటైర్లు



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ధరించిన దుస్తులు ఇప్పుడు రాజకీయ దుమారానికి దారితీశాయి. ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే సమయంలో ఆయన ధరించే ప్రత్యేక శైలితో కూడుకున్న దుస్తులు, వైవిధ్యంగా కనిపించే తలపాగాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమౌతుంటాయి. ఈసారి మాత్రం దీనికి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రధాని మోడీ ధరించిన జాకెట్‌పై అలంకరించిన పాకెట్ స్క్వేర్స్‌లో కనిపించిన జాతీయ పతాకం అమరిక ఇప్పుడు తీవ్ర వివాదానికి కేంద్రబిందువు అయింది. ప్రధాని మోడీ జాతీయజెండాను తలకిందులుగా అమర్చుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ఘాటు విమర్శలు గుప్పించింది. ఈ విమర్శలకు మరింత ఆజ్యం పోసింది. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలుపు రంగు కుర్తాపైజామాతో పాటు చాక్లెట్ బ్రౌన్ కలర్ స్లీవ్‌లెస్ జాకెట్, సాంప్రదాయ తలపాగాలను ధరించారు. ఈ జాకెట్‌పై ఆకుపచ్చ, తెలుపు, కాషాయం రంగులలో ఉన్న మూడు జేబు రుమాళ్లను అమర్చారు. సాధారణంగా భారత జాతీయ జెండా పైభాగంలో కాషాయం, మధ్యలో తెలుపు, దిగువన ఆకుపచ్చ రంగులు ఉంటాయి. దీనికి భిన్నంగా మొదట ఆకుపచ్చ రంగు, ఆ తర్వాత తెలుపు, చివర్లో కాషాయ రంగుతో తలకిందులుగా కనిపించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యుడు పవన్‌ఖేరా. ఆయన వేసుకున్న పాకెట్ స్క్వేర్ రంగులు, దాని అమరికను తప్పుపట్టారు. ప్రధాని మోడీ మన దేశ మువ్వన్నెల పతాకాన్నికాకుండా ఐర్లాండ్ జాతీయ పతాకాన్ని ధరించారని ఆరోపించారు. ప్రధాని మోడీధరించిన జాతీయ పతాకం కూడా కుడి నుంచి ఎడమవైపుగా అమర్చినట్లు ఉందని పవన్ ఖేరా సెటైర్లు వేశారు. పైగా అది ఐర్లాండ్ జాతీయ పతాకాన్ని పోలిఉందని, ప్రధాని మోడీ ఆ దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంటున్నట్లుగా అనిపిస్తోందని తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో సెటైర్లు వేశారు.

## భారీ వర్షాలకు ఈశాన్య అరుణాచల్ అతలాకుతలం

**ఇటానగర్, ఆగస్టు 15:** అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. వేర్వేరుగా జరిగిన ఈ ఘటనల్లో నలుగురు చనిపోగా, ఐదుగురు సైనికులు గల్లంతయ్యారు. ఆ రాష్ట్రంలోని అప్పర్‌సుబన్‌సిరి జిల్లాలోని కియోజరింగ్‌బయాచింగ్ రోడ్డు మలుపు ప్రాంతం, దిబంగ్ లోయ జిల్లాలో ఈ ఘటనలు జరిగాయి. పసుపానీ ఆర్మీ క్యాంపులోని రెండు షెల్టర్లు కొట్టుకుపోయాయి. ఐదో గ్రెనేడియర్‌కు చెందిన ఏడుగురు జవాన్లు కొట్టుకుపోయారు. ఇద్దరిని రక్షించగా, ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైనవారిని హవల్దార్ ఉపేందర్, ఆర్మీ సిబ్బంది కుందన్, వినోద్, ఆదిత్య, సముందగా గుర్తించారు. ఐదో గ్రెనేడియర్, ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్ 58వ బెటాలియన్, జనరల్ రిజర్వ్ ఇంజినీర్ ఫోర్స్‌కు చెందిన ఆర్‌సిసి, అరుణాచల్‌ప్రదేశ్ పోలీసులు, వలంటీర్లు సహాయక చర్యలు చేపట్టారు. అప్పర్‌సుబన్‌సిరి ప్రాంతంలో విరిగిపడిన కొండచరియల శిథిలాల కింద పలువురు కూరుకుపోయారు. టాడు బాకి, తాజి రాయ్, మర్కోష్ బసుమతారి, బాబుల్ అలీ మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు.



## యుద్ధ నౌకలతో హార్ముజ్‌ను స్వాధీనం చేసుకోలేరు

### ట్రంప్‌కు ఇరాన్ కౌంటర్

**టెహ్రాన్, ఆగస్టు 15:** హార్ముజ్ జలసంధిపై పూర్తి నియంత్రణ అమెరికాదేనని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. జలసంధి ఎప్పటికీ తమ నియంత్రణలోనే ఉంటుందని.. దానిని ఎవరూ ఆక్రమించుకోలేరని పేర్కొంది. హార్ముజ్‌ను మూసి ఉంచాలా? తెరవాలా? అనేది తమ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ తెలిపారు. యుద్ధ నౌకల మోహరింపు ద్వారా జలసంధిని స్వాధీనం చేసుకోలేరని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. అగ్రరాజ్యం తన భ్రమలను విడిచిపెట్టి.. ఓటమిని అంగీకరించే వరకు హార్ముజ్‌పై ఇరాన్ దిగ్బంధనాన్ని అమలు చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. తాము బెదరింపులకు భయపడబోమని.. సైనిక ప్రదర్శనలకు లొంగబోమని స్పష్టం చేశారు. హార్ముజ్ ద్వారా నౌకలు స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నాయని అమెరికా చెబుతున్న మాటల్లో నిజంలేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే.. జలసంధి పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందన్నారు. తమ సాయుధ దళాల అనుమతి లేకుండా ఏ వాణిజ్య నౌక కూడా ఈ మార్గంలో ప్రయాణించబోదని స్పష్టం చేశారు. హార్ముజ్ విషయంలో అమెరికా తప్పుడు అంచనాలు వేస్తోందన్నారు.

**డొనాల్డ్ ట్రంప్ ఏమన్నారంటే..?**

యుద్ధంలో ఇరాన్‌ను ఓడిస్తామని.. ఆ దేశం ఓటమిని చవిచూసినతర్వాత హార్ముజ్‌ను అమెరికా భూభాగంగా ప్రకటిస్తామని శనివారం జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశంవద్ద అణ్వాయుధ సామర్థ్యం ఉండడం ఎప్పటికైనా ప్రమాదమేనని.. దానిని నాశనం చేయాలనే లక్ష్యంతో యుద్ధానికిదిగినట్లు వెల్లడించారు.

## భారత్-అమెరికా సంబంధాలు మరింత బలోపేతం

### యుఎస్ విదేశాంగమంత్రి మార్కో రూబియో



**వాషింగ్టన్, ఆగస్టు 15:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలిపారు. భారత్-అమెరికా సంబంధాలు మునుపెన్నడూ లేనంత బలంగాఉన్నాయని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని నరేంద్ర మోడీ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యమే ఇందుకు కారణమని చెప్పారు. రక్షణ, ఇంధన భద్రత, కీలక ఖనిజాలు, కృత్రిమ మేధ, అంతరిక్షం, వాణిజ్య రంగాల్లో ఇరు దేశాల సహకారం మరింత విస్తరిస్తోందని తెలిపారు. భారత్, అమెరికా ప్రజల మధ్య ఉన్న స్నేహం ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాదిగా నిలుస్తోందని రూబియో పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం కేవలం రెండు దేశాల ప్రయోజనాలకే పరిమితం కాదని, అంతకు మించి విస్తరించి ఉందని స్పష్టం చేశారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఢిల్లీతో పరస్పర సహకారానికి వాషింగ్టన్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. భవిష్యత్తులోనూ భారత్‌తో కలిసి పనిచేసేందుకు అమెరికా ఎదురుచూస్తోందని తెలిపారు. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్.. భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇరు దేశాల మధ్య స్నేహ బంధం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సింగపూర్ ప్రభుత్వం భారత్‌తో తమకున్న వ్యూహాత్మక, ఆర్థిక బంధాన్ని గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా ప్రత్యేక సందేశాన్ని విడుదల చేస్తూ.. ఇరు దేశాల మధ్య డిజిటల్ కనెక్టివిటీ, గ్రీన్ ఎనర్జీ, రక్షణ రంగాల్లో భాగస్వామ్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించింది.

## సంక్షిప్త వార్తలు

### నేడు ప్రత్యేక పూజలకోసం తెరుచుకోనున్న శబరిమలై



**పతనంతిట్ట, ఆగస్టు 15:** శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారంనుంచి తెరుచుకోనుంది. చింగం మాసం పూజల కోసం ఈ ఆలయాన్ని తెరుస్తున్నట్లు ట్రావన్‌కోర్‌దేవస్వోమ్ బోర్డు వెల్లడించింది. సాయంత్రం ఐదు గంటలకు ఆలయ ప్రధాని పూజారి ఆలయ తలుపులను తెరుస్తారు. తరువాత ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 17వ తేదీ ఉదయం ఐదు గంటల నుంచి భక్తులకు దర్శనం అవకాశం కల్పించనున్నారు. ప్రసిద్ధి చెందిన శబరిమల ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయం ఆదివారం సాయంత్రం సరిగ్గా 5 గంటలకు తెరుచుకోనుంది.

### ఉగ్ర సంస్థలతో లింకులు: బెంగళూరులో ఒకరి అరెస్టు

**బెంగళూరు, ఆగస్టు 15:** ఆఫ్ఘనిస్థాన్ కేంద్రంగా నడుస్తోన్న ఉగ్రమూఠాతో సంబంధం ఉన్న అసఫుల్ మాలిక్ అనే యువకుడిని బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) సభ్యుడితో కలిసి, ఆ సంస్థలో చేరడానికి ప్రయత్నిస్తున్నట్లు గుర్తించారు. అనుమానాస్పద ఆన్‌లైన్ కార్యకలాపాలపై సమాచారం అందడంతో అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన అసఫుల్ మాలిక్ బెంగళూరులో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా ఉగ్రవాద సంస్థలతో లింకులు బయటపడ్డాయి.

### విద్యుత్ తీగ తగిలి కరెంట్‌షాక్, టీచర్ మృతి

**భువనేశ్వర్, ఆగస్టు 15:** ఒక స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల సమయంలో విషాద సంఘటన జరిగింది. జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఐరన్ పోల్‌కు విద్యుత్ వైర్ తగిలింది. దీంతో కరెంట్ షాక్‌తో టీచర్ మరణించగా, ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జెండా ఆవిష్కరణ స్టాండ్‌కు ఐరన్ పైపు అమర్చడానికి వారు ప్రయత్నిస్తున్నప్పుడు అనుకోకుండా పైనుంచి వెళ్తున్న విద్యుత్ లైన్‌కు అది తగిలింది. ఈ నేపథ్యంలో ఆ టీచర్, ముగ్గురు విద్యార్థులు విద్యుతాఘాతానికి గురయ్యారు.

### విద్యావ్యవస్థ లోపాలే నిరసనలకు కారణం: బాబారామ్‌దేవ్

**హరిద్వార్, ఆగస్టు 15:** విద్యార్థుల నిరసనలు, ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియపై యోగా గురువు రామ్‌దేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతోన్న నిరసనలు, గందరగోళం లాంటివి విద్య, ఉపాధి వ్యవస్థల్లో ఉన్న తీవ్రమైన లోపాలను సూచిస్తున్నాయని అన్నారు. పతంజలి యోగపీఠంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా రామ్‌దేవ్ మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలల్లో ఇప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు వీధుల్లోకి వస్తున్నారని బాబా రాందేవ్ అన్నారు.

### మద్యం కొన్నా, అమ్మినా 5 వేలు ఫైన్

**చెన్నై, ఆగస్టు 15:** దేశవ్యాప్తంగా యువతను యుతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్,మద్యం అలవాట్లను కట్టడిచేసేందుకు తమిళనాడులోని ఓ గ్రామం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. విజుంతమావడి గ్రామం తీసుకున్న నిర్ణయం దేశ ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. తమిళనాడులోని విజుంత మావడి గ్రామంలో పెళ్లి కాని యువకులకు మద్యం విక్రయించడాన్ని నిషేధించారు అక్కడి పెద్దలు. ఈ రూల్స్‌ను అతిక్రమిస్తే రూ.ఐదువేల జరిమానా విధించనున్నట్లు తెలిపారు.

### కాశ్మీర్ ప్రజలు తిరుగాబుటు చేసేవారు: సిఎం ఒమర్

**శ్రీనగర్, ఆగస్టు15:** జమ్ముకశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ప్రత్యేక హోదాను రద్దు చేయకపోవడం, రాష్ట్ర హోదాను కేంద్రం తొలగించకపోయి ఉంటే పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె) ప్రజలు జమ్ముకశ్మీర్‌లో విలీనం కావడానికి తిరుగుబాటు చేసేవారని అన్నారు. శనివారం శ్రీనగర్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఒమర్ అబ్దుల్లా మాట్లాడారు. 1947లో పాకిస్థాన్ నుంచి దండెత్తి వచ్చిన గిరిజన దుండగులకు వ్యతిరేకంగా పోరాడి, భారతదేశంలో భాగం కావాలని ఎంచుకున్న కశ్మీర్ ప్రజల నిర్ణయాన్ని పిఒకెలోని ప్రస్తుత పరిస్థితులు సమర్థిస్తున్నాయని తెలిపారు.

MN 10 final:MN 10 final 01/01/2001 10:40 Page 1



# వాడవాడలా పంద్రాగస్టు వేడుకలు

**-ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో జాతీయ పతాకాల రెపరెపలు -ప్రతిభ కనబరచిన పలువురికి ప్రశంసాపత్రాలు అందజేత**

పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల, పట్టణ పరిధిలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ అసోసియేషన్లు, లయన్స్‌క్లబ్‌లు తదితర సంస్థల ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలను








శనివారం పండుగవాతావరణంలో నిర్వహించారు. ఆయా కార్యాలయాలను, విద్యాసంస్థలను రంగు రంగుల తోరణాలతో అలంకరించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన విధానాన్ని, స్వాతంత్ర్యం కోసం అశువులు బాసిన వారి త్యాగాలను స్మరించుకొంటూ వేడుకలను నిర్వహించారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరచిన వారికి మెమొంటోలు, ప్రశంసాపత్రాలను అందించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీ మహాత్ముని గుడిలో జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టులో....**

స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సముపార్జనకు ఆనాడు కృషి చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, మాజీ అధ్యక్షుడు పొందుగల జయరాజు, అసిస్టెంట గవర్నమెంట్ ప్లీడర్ వట్టికూటి లీలాప్రసాద్, న్యాయవాదులు ఎంహెచ్‌ఎస్ సాయి, సదానందరావు, బొనిగల రాజారావు, చిల్లర నాగరాజు తదితరులున్నారు.

**మునిసిపల్ కార్యాలయంలో....**

మునిసిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం సిద్ధించాక జరిగిన అభివృద్ధిని వివరించారు. కార్యాలయంలో ప్రతిభ కనబరచిన పలువురికి ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ పిన్నిబోయిన పోతురాజు, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, మునిసిపల్ డిఇ వెంకయ్య తదితరులున్నారు.

**జర్నలిస్టుల ఆధ్వర్యంలో....**

జర్నలిస్టుల ఆధ్వర్యంలో గాంధీ గుడిలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం గాంధీ మహాత్మునికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు షేక్ షరీఫ్, సత్తార్, గేరా సురేష్, జలాని, సిలార్ బాషా, పెరవలి చలపతిరావు తదితరులున్నారు.

**శ్రీ అవ్వారు బుర్రయ్య సత్రం....**

దేవాదాయశాఖకు సంబంధించిన శ్రీ అవ్వారు బుర్రయ్య సత్రంలో కార్యనిర్వహణాధికారి కావూరి శ్రీనివాసబాబు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మహాత్ముడు స్వాతంత్ర్య సముపార్జనకు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారులు నిడమానూరి శ్రీనివాసరావు, బాపట్ల వెంకటేశ్వర్లరావు, జీఎంఎస్ గుప్తా తదితరులున్నారు.

**జడ్పీ పాఠశాల-వడ్డెలతాడిపర్రులో....**

మండల పరిధిలోని వడ్డెలతాడిపర్రులో జరిగిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు బసవయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులతో నిర్వహించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు సరళ, ఉపాధ్యాయులు ఝాన్సీ, వాసు, శ్రీనివాస్ తదితరులున్నారు.

**లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ ఆధ్వర్యంలో....**

లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అధ్యక్షురాలు పరాశరం శేషుకుమారి పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్మన్లు బేతాళ ఝాన్సీ రాణి, పరాశరం రంగవల్లి, మాజీ అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి తదితరులున్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో.....**

బిజెపి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పతాకవందనం చేశారు. బిజెపి దేశంలో అందిస్తున్న సుపరిపాలన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కలపాల శ్రీనివాసరావు, గోవాడ వెంకటకృష్ణారావు, గోవాడ చలపతిరావు, పాతూరి సోమేశ్వరరావు, గురుబాలు తదితరులు పాల్గొన్నారు.

**నేతాజీనగర్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో....**

నేతాజీనగర్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధానోపాధ్యాయురాలు కాకుమాను లాజరుబాబు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటి ఛైర్‌పర్సన్ బి.నాగమణి, వేజండ్ల హనుమంతరావు, జంపనాతి శ్రీధర్, పిన్నమనేని కోటేశ్వరరావు, షేక్‌యాసిన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

**ఏఐటియుసి ఆధ్వర్యంలో....**

ఏఐటియుసి అనుంబంధ ఆటోడ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రూరల్ ఎస్సై వాగాల శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం సిద్ధించడం వల్ల కలిగిన ఫలితాన్ని విపులీకరించారు. ఈ కార్య క్రమంలో ఆరేటి రామారావు,మిక్కిలి బాబూరావు, నాంచారయ్య, గోవిందరాజు, శివనాగరాజు, తిరుపతి వెంకయ్య, పుప్పాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మన జెండా మనదేశ గౌరవానికి,ఐక్యత,త్యాగాలకు ప్రతీక



ప్రత్తిపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త: మన జాతీయ జెండా మన దేశ గౌరవానికి, ఐక్యతకు, త్యాగాలకు ప్రతీక అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వందేమాతరం గీతం వేడుకలు శనివారం పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ప్రారంభంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన అహింసా పోరాటం, సత్యం-ధర్మం మార్గాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం శాసనసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ..ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ జాతీయ జెండా మనదేశ గౌరవానికి, ఐక్యతకు, త్యాగాలకు ప్రతీక అని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో శాంతి, సామరస్యం, సేవాభావాన్ని పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ మరియు రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో పాటుపడిన స్వాతంత్ర సమరయోధుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. రాబోయే 20ఏళ్లలో శత వసంతాల భారతావని కోసం ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన వికసిత్ భారత్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నిర్దేశించిన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుత పౌరులే దేశ ప్రగతికి బాటలు : బలసాని

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు15, ప్రభాతవార్త: బాధ్యతాయుతమైన పౌరులే దేశ ప్రగతికి బాటలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ అన్నారు.



గుంటూరు రూరల్ మండలం ఏటుకూరు బైపాస్ వద్ద ఉన్న వైసీపీ క్యాంపు కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైసిపి ఇన్చార్జ్ బలసాని ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా బలసాని మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రపంచ వేదికపై అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ఒకప్పుడు పేదరికం, ఆకలి, ఆశ్రయం వంటి ప్రాథమిక అవసరాల కోసం పోరాడిన దేశం నేడు స్వదేశీ సాంకేతికతతో విమానాలు తయారు చేసే స్థాయికి ఎదిగిందని వివరించారు. చంద్రయాన్, కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతల వరకు భారతదేశం సాధించిన ప్రగతి ప్రతి భారతీయుడి గర్వకారణమని తెలిపారు. దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తున్న సైనికుడి నుంచి సాధారణ పౌరుడి వరకు ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధిలో భాగస్వాములేనని పేర్కొన్నారు. ఆర్థిక, వైజ్ఞానిక, క్రీడా రంగాల్లో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ప్రతిభను చాటుకుంటోందని చెప్పారు. కామన్వెల్త్ క్రీడల్లో దేశ జెండాను సగర్వంగా ఎగురవేసిన క్రీడాకారులకు, సమాజ సేవలో విశిష్ట కృషి చేసి పద్మ పురస్కారాలు అందుకున్న భారతీయులకు ఈ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా సమస్యలు ఉంటాయని, అయితే ప్రజల భాగస్వామ్యం, అవగాహన, బాధ్యత కారణంగానే అవి అగ్రగామిగా నిలుస్తున్నాయని చెప్పారు. భారతదేశాన్ని మరింత గొప్ప దేశంగా తీర్చిదిద్దే శక్తి భారతీయులలో ఉందని, ప్రతి ఒక్కరూ తమ ప్రాంత అభివృద్ధికి బాధ్యత వహిస్తే దేశం స్వర్గధామంగా మారుతుందని వెల్లడించారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాలు, జైలు జీవితాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా ఈరోజు మనం స్వేచ్ఛ వాయువులను పెంచుకుంటున్నామని చెప్పారు బ్రిటిష్ పాలనలో భారతీయులు అనేక అన్యాయాలను ఎదుర్కొన్నారని, వాటికి వ్యతిరేకంగా 1857లో జరిగిన తిరుగుబాటు భారత స్వాతంత్ర పోరాటంలో కీలక మలుపుగా నిలిచిందని వెల్లడించారు. మంగళ్ పాండే, రాణీ లక్ష్మీ మ్మబాయి, బహుదూర్ష జఫర్ వంటి వీరులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. 193 ఉప్పు సత్యాగ్రహం, 1942 క్విట్ ఇండియా ఉద్యమం బ్రిటిష్ పాలనపై తిరుగుబాటును మరింత తీవ్రతరం చేశాయన్నారు. అదే సమయంలో భగత్ సింగ్,చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ వంటి వీరులు తమదైన మార్గంలో దేశ స్వాతంత్రం కోసం పోరాడారని, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి నాయకులు దేశ ఐక్యత కోసం విశేష కృషి చేశారని గుర్తు చేశారు. స్వాతంత్రం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందడం మాత్రమే కాదని, స్వేచ్ఛను బాధ్యతతో ఉపయోగించడం కూడా నిజమైన స్వాతంత్ర్యానికి అర్థం అని చెప్పారు. మన దేశ రాజ్యాంగాన్ని గౌరవించడం, ఇతరుల హక్కులను కాపాడడం, మతం, భాష, ప్రాంతం వంటి విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా జీవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని తెలియజేశారు. దేశం మనకు ఏమిచ్చిందని అడగడం కంటే, దేశానికి మనం ఏమి చేయగలమో ఆలోచిద్దామని వెల్లడించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల వైసిపి మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర బాధ్యత,ఆవిష్కరణలతోనే దేశాభివృద్ధి సాధ్యం

**-విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసి ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ -విజ్ఞాన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**


చేబ్రోలు(పొన్నూరు), ఆగస్టు 15,ప్రభాతవార్త: చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల స్మారక చిహ్నం అమర్ జవాన్ స్థూపం వద్ద విశ్వవిద్యాలయ అధికారులు పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు జాతీయ పతాకాలతో నిర్వహించిన భారీ ర్యాలీ, ఎన్‌సీసీ క్యాడెట్ల పరేడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా




ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. స్వేచ్ఛ అనేది ఒకసారి సాధించి ముగిసిపోయే విషయం కాదన్నారు. అది ప్రతి పౌరుడి జీవితంలో నిరంతర ఆత్మపరిశీలన, బాధ్యత, కర్తవ్యబోధతో కొనసాగాల్సిన ప్రక్రియ అని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులు తమ త్యాగాలతో మనకు అందించిన స్వేచ్ఛను సార్థకం చేయాలంటే యువత దేశాభివృద్ధిలో చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారత్ వ్యవసాయ ప్రధాన దేశం నుంచి సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించే దేశంగా ఎదిగిందని, డిజిటల్ ఎకానమీ, ఆవిష్కరణలు, సూపర్ కంప్యూటింగ్ కేంద్రాలు, గ్రీన్ హైడ్రోజన్, సౌరశక్తి,ఆధునిక సరఫరా వ్యవస్థలు వంటి రంగాల్లో ప్రపంచ దృష్టిని ఆకర్షిసో _ందని తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యసాధనలో యువత కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథంను పెంపొందించుకుని సమాజాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్ళే ఆవిష్కర్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం హక్కులతో పాటు బాధ్యతలను కూడా కలిగి ఉంటుందన్నారు. నేటి యువత జెన్‌జీ, మిలీనియల్ వంటి విభిన్న తరాలుగా ఎదుగుతున్నప్పటికీ సమాచార మితిమీరిన ప్రవాహం, సామాజిక విభేదాలు, వినియోగవాద ఆర్థిక వ్యవస్థ, ఇంటి వరకూ విస్తరించిన కార్యాలయ సంస్కృతి వంటి సవాళ్ళను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. దేశాభివృద్ధి అనేది ఒక్క నాయకుడి వల్ల సాధ్యమయ్యేది కాదన్నారు. ప్రతి పౌరుడి బాధ్యతాయుతమైన కృషి సమిష్టిగా దేశాన్ని నిర్మిస్తుందన్నారు. నిరంతర అధ్యయనం, వేగవంతమైన స్పందన, స్థిరమైన అభివృద్ధి పట్ల నిబద్ధత కలిగిన యువతే భారత భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని వివరించారు.స్వాతంత్ర్య దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రీల్ మేకింగ్, పెయింటింగ్, మాక్‌పార్లమెంట్, క్విజ్, ఎలక్యూషన్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్‌సీసీ అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృషి,పట్టుదల,ఇష్టంతో చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చు : డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు

పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త: విద్యార్థులు కృషి-పట్టుదల-ఇష్టంతో చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి



శివనాగేశ్వరరావు సూచించారు. పట్టణ పరిధి సాయినగర్‌లోని ఎన్ఎన్‌టి పబ్లిక్ స్కూల్‌లో శనివారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా పిల్లలు నడుచుకోవాలన్నారు. గురువులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వినడం ద్వారా చాలా వరకు పాఠ్యాంశాలను నేర్చుకోవచ్చున్నారు. అన్నిటి కంటే ముఖ్యం వినడమన్నారు. విన్నప్పుడు మాత్రమే ఆ అంశాలకు సంబంధించిన విషయాలపై ఆలోచించడం జరుగుతుందన్నారు. సమాజంలో గౌరవ, మర్యాదలు దక్కాలంటే తప్పకుండా చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విశ్రాంత తెలుగుపండితురాలు కాట్రగడ్డ శివకుమారి పదో తరగతి పరీక్షల్లో పాఠశాల స్థాయిలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన ఉప్పల మేఘన, షేక్ ఫసీహా అనే విద్యార్థులకు నగదు పారితోషికాలను అందజేశారు. ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ తాను ప్రైవేట్ సెక్టార్‌లో పనిచేసి ప్రస్తుతం విశ్రాంతి తసుకొంటున్నప్పటికీ విద్యార్థులను చైతన్య పరచాలనే ఉద్దేశంతోనే తాను పనిచేసిన ఎన్ఎన్‌టి పబ్లిక్ స్కూల్‌లో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికాలను అందిస్తున్నానన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివితే లక్ష్యాన్ని చేరుకోవడం సులభమవుతుందన్నారు. విద్యద్వారానే సమాజంలోని అసమానతలు తొలిగిపోతాయన్నారు. విద్వాన్ సర్వత్ర పూజ్యతే అన్నట్లుగా విద్వాంసుడు అన్ని చోట్ల పూజింపబడడంతోపాటు గౌరవింపబడు తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి వెలనాటి రామదాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి**



పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి సూచించారు. స్థానిక కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి రుక్మిణి మాట్లాడుతూ ప్రస్తుతం పర్యావరణంలో వస్తున్న మార్పుల వల్ల సకాలంలో వర్షాలు కురవడం లేదన్నారు. ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి మానవుడిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలోని ఖాళీ స్థలంలో మొక్కలు నాటి పెంచాలన్నారు. ఎన్ని మొక్కలు నాటామన్నది ముఖ్య కాదని, ఎన్ని మొక్కలను సక్రమంగా పెంచగలిగామన్నది ముఖ్యమన్నారు. న్యాయవాదులు కూడా ప్రజల్లో చైతన్యం తెచ్చే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సమాజాభ్యుదయానికి పాటుపడాల్సిన అవసరం న్యాయవాదులపై కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, మాజీ అధ్యక్షుడు పొందుగుల జయరాజు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ వట్టికూటి లీలాప్రసాద్, న్యాయవాదులు మల్లెల ఈరేషు, మునిపల్లె సాయి, బొనిగల రాజారావు, చిల్లర నాగరాజు, సదానందరావు, న్యాయవాది గుమాస్తాల నాయకులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# సమరయోధుల త్యాగాలను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి

**-జీడీసి ఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు**

పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త: భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జీడీసి ఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అన్నారు. జడీసి ఎమ్మెస్ కార్యాలయంలో



శనివారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతోపాటు, వారు సమాజాభివృద్ధికి చేసిన కృషిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర్య ఫలాలను ప్రతి ఒక్కరికీ అందేవిధంగా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పతాక వందనం చేశారు. ఈ కార్యక్రమంలో జీడీసిఎమ్మెస్ బిజినెస్ మేనేజర్ జేవి సుబ్బారావు, అధికారులు, కూటమి నాయకులు గోరంట్ల పిఏసిఎస్ ఛైర్మన్ గంటసాల సోమశేఖర్, బొబ్బిలి రామారావు, యక్కిటీల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశాలను ఖండిస్తున్నాం

**-బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్**

పొన్నూరు, ఆగస్టు 15,ప్రభాతవార్త: నల్సార్ యూనివర్సిటీ లా విద్యార్థులను ఎన్రోల్(అడ్వకేట్)లుగా నమోదు చేసుకోవద్దని అన్నీ రాష్ట్ర బార్ కౌన్సిళ్ళను ఆదేశిస్తూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ జారీ చేసిన ఉత్తర్వులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ తెలిపారు. నల్సార్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించడంపై విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారనే కారణంతో వారి భవిష్యత్తును దెబ్బతీసేలా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చర్యలు తీసుకోవడం అన్యాయం, పూర్తి అప్రజాస్వామికమన్నారు. నల్సార్ లా విశ్వవిద్యాలయం హైదరాబాద్‌కు చెందిన 2026బ్యాచ్ న్యాయ విద్యార్థుల పట్ల బీసీఐ కక్షపూరిత చర్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. జారీ చేసిన ఆదేశాలు సవరించినప్పటికీ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్‌కి ఘటనపై నివేదిక ఇవ్వాలని, తదనంతరం చర్యలు తీసుకొంటామని తెలపడం దుర్మార్గమన్నారు. విద్యార్థులను న్యాయవాదులుగా నమోదు చేయకుండా నిలిపివేయడం అత్యంత తీవ్రమైన కక్షసాధింపు చర్య అని చెప్పారు.



విద్యార్థులకు ప్రశ్నించే హక్కు, భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు, ప్రజా స్వామ్య పద్ధతుల్లో నిరసన తెలిపే హక్కు ఉంటాయన్నారు. విద్యార్థుల హక్కులను కాపాడాల్సిన సంస్థలే వారి గొంతును అణచివేసే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. విద్యార్థులకు వ్యతిరేకంగా ఇచ్చిన ఆదేశాలను పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని బాజిసాహెబ్ డిమాండ్ చేశారు.

# జాతీయ జెండా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారీ త్రివర్ణ పతాకం ఆవిష్కరణ



తెనాలి ఆగస్ట్15(ప్రభాతవార్త): పట్టణం లోని వహాబ్ చౌక్ నందు జాతీయ జెండా పరిరక్షణ సమితి నిర్వాహకులు కుర్రా శ్రీను, సయ్యద్ భాషా ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా,శనివారం భారీ త్రివర్ణ పతాకాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మీ హవల్దార్,యుద్ధ ట్యాంకుల సైనిక దళం సాయుధ దళాల కేంద్రం మరియు శిక్షణ పాఠశాల ట్రేడ్ డ్రైవర్‌కట్టెబోయిన రఘు పాల్గొని భారీ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు,తదుపరి కట్టెబోయిన రఘు ని సత్కరించారు.ఈ కార్యక్రమములో ది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సబ్ బ్రాంచ్ తెనాలి ఛైర్ పర్సన్ ముమ్మనేని భానుమతి చేతులు మీదగా వివిధ కార్యక్రమాలు ద్వారా రక్తదానం చేసినా రక్త దాతలకు ఏఐఎస్ఎఫ్ విధ్యార్థి నాయకులకు ప్రశంసాపత్రాలు అందచేసారు.ఈ కార్యక్రమాలో,అంబేద్కర్ ఆశయవాది యంగ్రపాటి అశోక్ కుమార్,19వ వార్డు మాజీ కౌన్సలర్ పసుపులేటి త్రిమూర్తి,13వ వార్డు మాజీ కౌన్సలర్ కుర్రా సుజాత,షేక్ రహిమ (గోల్డ్),షేక్ జాని (మైక్),గీతా ఆర్ట్స్ సుబ్బారావు బ్రదర్స్,షేక్ కాలేషా,షేక్ కరీమ్,యన్.అర్.కె. శర్మ,పాశం వెంకటేష్,దానబోయిన బాస్కర్,పిన్నెల రాఘవ,శ్రీమన్నారయణ,కుర్రా యశ్వంత్ కుమార్,కుర్రా తేజ రూపిణి,కుర్రా శర్వాణ్,పోతురాజు, శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పాత ప్రభుత్వ వైద్యశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 15(ప్రభాతవార్త): స్తానిక పాత ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలోని మలేరియా సబ్ యూనిట్ కార్యాలయం లో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ అందెబాలచంద్రమోళి జాతీయ జెండా ను ఆవిష్కరించగ , ఆయుష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జాస్తి మహిత గౌరవ అతిధి గా విచ్చేశారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ అందె బాలచంద్రమోళి మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం అసువులు బాసిన మహనీయుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తమ ప్రాణాలను ఘనంగా పెట్టి పోరాడిన యోధుల త్యాగం వల్లనే నేడు మనం స్వేచ్ఛ స్వాతంత్రాలను అనుభవించగలుగుతున్నామని అన్నారు. ఆయుష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జాస్తి మహిత మాట్లాడుతూ, యువత జాతీయ భావాలు కలిగి జాతీయ సమైక్యతకు కృషి చేయాలని కోరారు.దేశ పురోగతిలో యువత పాత్ర ఎంతైనా ఉందని అన్నారు. మహాత్మా గాంధీ పిలుపుమేరకు దేశంలో ఎంతోమంది నలుమూలల నుండి స్వాతంత్ర సంఘటనలో పాల్గొన్నారనీ వారినందరిని స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గుర్తు చేసుకోవటం సర్వ కారణమన్నారు. కార్యక్రమంలో ఎస్ హెచ్ ఐ జి.రవికుమార్, మలేరియా , ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐ శివనాగరాజుకు ఉత్తమ అధికారి అవార్డు

**పిడుగురాళ్ల, ఆగస్టు 15 ప్రభాతవార్త :** పిడుగురాళ్ల పట్టణ ఎస్ఐ శివనాగరాజు ఉత్తమ అధికారి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు నరసరావుపేటలో శనివారం నిర్వహించిన స్వాతంత్ర్య వ వేడుకల్లో మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.




## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, ఆగస్టు15, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జండా ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన అన్నం శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించిన పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఏలూరి శశి కుమార్, పల్నాడు జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు మహేష్,పల్నాడు జిల్లాలో వివిధ హోదాలో ఉన్న నాయకులు, చిలకలూరిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, పట్టణ ఉపాధ్యక్షుడు కోట చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన శ్రీ అన్నం శ్రీనివాసరావు గారికి పలువురు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలియజేశారు

## ఆర్డీవో మురళీకృష్ణకు ఉత్తమ అధికారి అవార్డు

**గురజాల, ఆగస్టు 15 ప్రభాతవార్త :** గురజాల ఆర్డీవో మురళీకృష్ణ ఉత్తమ అధికారి అవార్డుకు ఎంపికయ్యారు. శనివారం నరసరావుపేటలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ కృత్తికాశుక్లా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేత





**వినుకొండ, ఆగస్ట్15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రం నర్సరావుపేటలో జరిగిన వేడకల్లో వినుకొండ నియోజ కవర్గం లోని పలువురు ఉత్తమ అధికారులుగా పౌర సరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహన్,జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

**వినుకొండ..**

వినుకొండ మండల తాసిల్దార్ సురేష్‌నాయక్ ఉత్తమ తాసిల్ధారుగా మంత్రి,కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

**నూజెండ్ల..**

నూజండ్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి సింగంశెట్టి సత్యనారాయణ మంత్రి,కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

**నూజెండ్ల..**

.గుంటూరు డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆధ్వర్యంలో నూజెండ్ల పీఏసిఎస్‌లో విధులు నిర్వహిస్తున్న సీఈవో గంగినేని శ్రీనివాసరావు జిల్లా ఉత్తమ సీఈఓగా మంత్రి,కలెక్టర్ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

**నూజెండ్ల..**

మండల సర్వేయర్ చండీరాణి పౌర సరఫరాల శాఖ మంత్రి,కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

## గీతాంజలి స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వినుకొండ, ఆగస్ట్ 15, ప్రభాత వార్త:** పట్టణంలోని స్థానిక గీతాంజలి స్కూల్స్ నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గీతాంజలి విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఎండ్లూరి శేషగిరిరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చిన్నారులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల పోరాట ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. విద్యార్థులు సరైన విద్యా ప్రణాళికతో ముందుకు సాగి జాతికి ఉపయోగపడే భావి భారత పౌరులుగా ఎదిగి భరతమాత రుణం తీర్చుకోవాలన్నారు. అనంతరం చిన్నారులు ఇండియా మ్యాప్ రూపంలో చేసిన మానవహారం చూపరులను విశేషంగా అలరించింది. కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ ప్రిన్సిపల్,టి కృష్ణవేణి,కరెస్పాండెంట్ వై.లక్ష్మణ కిషోర్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అమరవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

**ఎమ్మెల్యే యరపతినేని**

**పిడుగురాళ్ల, ఆగస్టు 15 ప్రభాతవార్త :** ఎందరో అమరవీరులు తమ రక్తాన్ని చిందించి అందించిన త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం అందించిన సమరయోధులను మరువకూడదన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనాలన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా జీవించాలన్నారు. సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. దేశాభివృద్ధికి యువత నడుం బిగించాలన్నారు. తల్లిదండ్రులను తమ పిల్లలను బాగా చదివించుకొని ఉన్నత స్థానాలకు చేర్చాలన్నారు. అనంతరం శాంతికి చిహ్నంగా శాంతి కపోతాన్ని ఎగురవేశారు. అనంతరం భారీ జాతీయ జెండాను చేతబూని హార్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. నేతలు, అధికారులు, విద్యార్థులు కలిసికట్టుగా జాతీయ జెండాలను చేతబూని భారతమాతాకు జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ జరిపారు. పట్టణ, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్‌లో మేనేజర్ దేవేంద్రనాథ్, రిటైర్డ్ ఆర్మీ గన్‌మెన్ ఆలీ ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు





**గురజాల, ఆగస్టు 15 ప్రభాతవార్త :** గురజాల పట్టణ, మండల పరిధిలో శనివారం వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యోమంలో పాల్గొన్న మహనీయులను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మురళీకృష్ణ, పోలీస్‌స్టేషన్లో డీఎస్పీ మహేశ్వరరావు, కోర్టు ప్రాంగణంలో జిల్లా 10వ అదనపు జడ్జి జయలక్ష్మి, నగర పంచాయతీ కార్యాలయంలో ఇన్‌చార్జి చైర్మన్ బడేజాని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయంట్ రిజిస్ట్రార్ బత్తుల ప్రశాంతి, సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఏడుకొండలు, జంగమహేశ్వరపురం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సైదానాయక్, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్‌లో ప్రెసిడెంట్ ఉన్నం హనుమంతురావు, కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జక్కా చెన్నకేశవరావు, విక్టోరియా మెమోరియల్ ఆనంద సమాజంలో డాక్టర్ పులుకూరి శివన్నారాయణ, వాగ్దేవి విద్యా సంస్థల్లో డైరెక్టర్ పోలు వీరారెడ్డి, గాంధీ బొమ్మ సెంటర్లో ఆర్యవైశ్య సంఘ నేతలు, ప్రభుత్వోన్నత పాఠశాలలో కమిటి చైర్మన్ నారాయణమ్మ, ఇంటర్మీడియట్ కళాశాలలో పేరం వెంకటేశ్వరరెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో న్యాయాధికారులు శ్రీనివాసరావు, కెవివి సత్యనారాయణ, అలేఖ్య, సీఐ మురళి, ఎస్ఐ వినోద్‌కుమార్, కమిషనర్ శివన్నారాయణ, ఎంఈవో డాక్టర్ ఆకుల సత్యనారాయణ, అల్లం శ్రీనివాసరావు, కందిమళ్ల నాగరాజు, గూడూరు లక్ష్మీనారాయణ, రాజమ్మ, చంద్రశేఖరరెడ్డి, సీహెచ్ లక్ష్మి శ్రీనివాసరావు, ఆకుల పిచ్చయ్య గుప్తా, అక్కేశ్వరరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# రెపరెప లాడిన మువ్వన్నెల పతాకం

యడ్లపాడు, అగస్టు 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల వద్ద మరియు పాఠశాలల వద్ద 80వ స్వాతంత్ర్య వేడుకలలో భాగంగా శనివారం మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. స్థానిక పెద్దలు ముఖ్య అతిథులు, అధికారులు హాజరై మువ్వన్నెల జండాను సగర్వంగా ఎగురవేశారు. విద్యార్థులు జాతీయ గీతాన్ని అలపించారు. అందరూ గౌరవ వందనాన్ని చేసి భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం నాడు జాతి సమైక్యత కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన వారి జీవిత విషయాలను తెలియజేసారు. అనంతరం మిఠాయిలతోపాటు ఆనందోత్సవాలను పంచుకున్నారు.

**..తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జె విజయశ్రీ పతాకావిష్కరణ గావించారు.**

తదుపరి వారు ప్రసంగిస్తూ నాడు ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమేనని అన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్ ముఖ్యఅతిథిగా పల్గొని పతాకావిష్కరణగావించారు. అనంతరం ప్రసంగిస్తూ నాడు ఎందరో మహాత్ముల త్యాగఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి త్యాగాలనుమరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో వి హేమలతాదేవి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**.స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై టి శివరామకృష్ణ సిబ్బంది పతాకావిష్కరణ గావించారు.**

అనంతరం అయన ప్రసంగిస్తూ 80సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా అజాది అమృతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని, ఎందరో మహానుభావుల త్యాగాన్ని ఎన్నటికి మరువరాదని అన్నారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

**..మిట్టపల్లి ఇంజనీరింగ్ కాళాశాలలో స్వాతం త్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.**



కళాశాల డైరెక్టర్ ఎమ్‌బివి సత్యనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని పతాకావిష్కణ గావించారు. అనంతరం ప్రసంగిస్తూ క్రమశిక్షణ, త్యాగం, జ్ఞానం, పట్టుదల, స్వాతంత్రసమరయోధుల నుండి మనమంతా నేర్చుకోవాలని అకాంక్షించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పెరెడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపికృష్ణ, ఎవో సిహెచ్ శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాట ఫలితమే నేటి స్వేచ్ఛ స్వాతంత్రం

**గుంటూరు విద్య ఆగస్టు 15 ప్రభాతవార్త:** ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగం మనకు స్వాతంత్ర్యాన్ని అందించిందని, భారతీయులకు స్వాతంత్రం ఒక్కరోజులో వచ్చింది కాదని, ఏళ్ల తరబడి బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో పోరాట ఫలితమే ఈనాటి స్వేచ్ఛ స్వాతంత్రం అని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కార్యకర్తలు డివిజనుల, నియోజకవర్గాల నాయకుల సమక్షంలో అత్యంత ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం గావించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ఏసుబాబు మాదిగ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, భగత్ సింగ్ సర్దార్ వల్లభాయ్ పటేల్ అల్లూరి సీతారామరాజు తదితరుల పోరాట పటిమతో జాతీయ సమైక్యవాదం తో మనము స్వాతంత్ర్య భారతాన్ని పొందామన్నారు.

విద్యార్థులు యువత దేశభక్తితో భారత దేశ ఆర్థిక సామాజిక సాంఘిక అభివృద్ధిలో పాలి భాగస్తులు కావలసిన అవసరం ఉందన్నారు. దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో ముందుకు కథలాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రపంచ అగ్రదేశాల సరసన నిలవడం మన భారత ప్రధాని నరేంద్ర మోడీ విదేశాంగ విధానం, రాజకీయ చితురతే కారణమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించటం అపర రాజకీయ మేధావి నారా చంద్రబాబు నాయుడు కీలకమని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రం రానున్న మరిన్ని సంవత్సరాలలో మరింతగా సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మాచవరపు దేవిడ్, వంటరి దుర్గాప్రసాద్, బత్తుల .భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# సమరయోధులుస్మరించుకోవడం మన కర్తవ్యం

**గుంటూరు విద్య ఆగస్టు 15 ప్రభాతవార్త** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన ఎందరో సమరయోధులు, త్యాగధనులను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్మరించుకొని వారికీ నివాళులు అర్పించడం మన కర్తవ్యమని శ్రీమేధ డైరెక్టర్ అన్నా నంద కిషోర్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపేట యాడవల్లివారి సత్రం (బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్) గ్రౌండ్స్ నందు శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జెండా ఎగురవేసి వందన సమర్పణ చేసారు. ముందుగా స్థానిక కొత్తపేట లక్షి ్మ భవన్ క్యాంపస్ నుండి నాజ్ సెంటర్ మీదుగా యాడవల్లివారి సత్రం గ్రౌండ్స్ వరకు 100 మీటర్లు పొడవైన జెండా తో విద్యార్థులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలంగా మనకి సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని సాఫల్యం చేసుకుంటూ పేదరికం, అజ్ఞానం, అవినీతి, అసమానతల నుండి ప్రజలకి విముక్తి కల్పించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం మనందరి కర్తవ్యమన్నారు. దీనికోసం నేటి యువత చదువుపట్ల ఆసక్తి, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని దేశవున్నతికి కృషి చేయాలన్నారు. భావి భారత పౌరులైన విద్యార్థులు 2047 కల్లా భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచంలో మొదటి స్థానంలో నిలపడానికి కంకణ బద్దులు కావా లన్నారు. ప్రతి విద్యార్థి విద్యలో రాణించి . ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తే తద్వారా కుటుంబం, సమాజం, దేశం ఎదుగుదల సాదిస్తాయ న్నారు.విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, పిరమిడ్ ప్రదర్శనలు వక్తల ప్రసంగాలతో సాగిన ఈ కార్యక్రమంలో శ్రీమేధ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## 16న అవగాహనలో జన విజ్ఞానవేదిక జాతీయ అధ్యక్షుడు బ్రహ్మారెడ్డితో ఇష్టాగోష్టి

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 15, ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రముఖ విశ్లేషకులు, జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి తో ఇష్టాగోష్టిని ఆదివారం సాయంత్రం 6.30గంటలకు నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఇటీవల ఢిల్లీలోలో మహోద్యమంగా సాగిన జంతర్ మంతర్ ఉద్యమం,సర్ పేరుతో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో జరుగుతున్న ఓటుహక్కు తొలగింపు తతంగం గురించి మాట్లాడతారు.సోషల్ మీడియాలో వందలాది సామాజిక,ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ బ్రహ్మారెడ్డి తో కలసి మాట్లాడే అవకాశం అవగాహన సంస్థ కల్పిస్తుంది.ఈ అవకాశాన్ని ఆ ం ో గ ా ్య బి. ల ా ష ి ల ం ద ్ ం ్ వా వినియోగించుకోవాలని సంస్థ కార్యదర్శి ఆకాంక్షిస్తున్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 15 ప్రభాత వార్త :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నియోజకవర్గంలో శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. పార్టీ కార్యాలయంతో పాటు ఆర్డీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, మండల కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మహాత్మా గాంధీ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఎస్ ఎస్ ఎన్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లోనూ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పలుచోట్ల విద్యార్థులు, సిబ్బంది ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. విద్య, వైద్యం, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్డీవో బాలకృష్ణ, మున్సిపాలిటీ కమిషనర్ రమ్య కీర్తన, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ప్రముఖ డాక్టర్ రాంప్రసాద్, కపలవాయి విజయ్ కుమార్, నాగసరపుసుబ్బరాయ గుప్తా, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, వైద్యులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సహాకార సంఘం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గుంటూరు కల్చరల్, ఆగష్టు 15, ప్రభాతవార్త :** స్థానిక శ్యామలానగర్ సహకార శాఖ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.తొలుత కమీషనర్ ఏ.బాబు,ఐఏఎస్ వందేమాతరం గీతాన్ని ఆలాపించి జాతీయ జెండా ఎగురవేశార ి.కమీషనర్ కార్యాలయ సిబ్బందిని ఉద్దేశించి సందేశాన్ని అందించారు.జన గణ మన గీతం ఆలాపించిన తర్వాత జెండా వందనం ఆనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.తొలుత కమీషనర్ ను అదనపు రిజిస్ట్రార్లు ఆనంద్‌బాబు,లక్ష్మీ, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో ఆహ్వానించారు.

## భరతమాతకు నివాళులర్పించిన పేరేచర్ల గోపి

**అమరావతిఆగస్టు 15 ప్రభాతవార్త** అమరావతి గుంటూరు జిల్లా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పేరేచర్ల గోపి భరతమాతకు నివాళులర్పించారు. 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహాత్ములను స్మరించుకున్నారు. ఎందరో ప్రాణ త్యాగ ఫలితమే నేడు మనము అనుభవిస్తున్న స్వాతంత్రం అని గోపి అన్నారు. పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప అని ఆనాడు ఎందరో మహానుభావులు స్వాతంత్రం కోసం పోరాడి అసువులు బాశారు అన్నారు. ఆర్మీ దుస్తులలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14